Published from Vijayawada
PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ
Vijayawada
సంపుటి:14 | సంచిక:140 | ఆదివారం | అక్టోబరు 12, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ
Vol.No.14 | Issue No.140 | Sunday | 12, October 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages:12 | Rs 3\-
published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

## అన్నపర్రు బీసీ హస్టల్ విద్యార్థుల ఆరోగ్య స్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి

**మంత్రి, అధికారులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు**


**ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాని సీఎం ఆదేశం**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అన్నపర్రు బీసీ బాలుర హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి సవిత, అధికారులతో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. విద్యార్థుల అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గుంటూరు జనరల్ ఆస్పత్రిలో 24 మంది విద్యార్థులు ఉన్నారని.. వీరిలో ఒక విద్యార్థికి ఇతర అనారోగ్య సమస్యలు కూడా ఉండడంతో ఐసీయూలో ఉంచి ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. పెదనందిపాడు వైద్య శిబిరంలో చికిత్స పొందిన వారిలో ఇద్దరు మినహా అందరిని డిశ్చార్జ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని సీఎం అడిగారు.

విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని మంత్రి తెలిపారు. ఐసీయూలో ఉన్న ఓ విద్యార్థికి మెరుగైన చికిత్స అందిస్తున్నా మని... అయితే నిపుణుల సూచనలతో ఆ విద్యార్థిని మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించినట్టు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా మెరుగైన తర్వాతే ఆస్పత్రి నుంచి డిశ్చార్చ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్నపర్రు హాస్టల్లోని సౌకర్యాలు, ఆహారంలో నాణ్యత, మంచి నీటి సరఫరా వంటి అంశాలపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం అన్నపర్రు గ్రామంతో సహా హస్టల్లో శానిటేషన్ కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు.

మిగతా 2లో



## క్వాల్కమ్ సీఈఓతో ప్రధాని మోదీ భేటీ- ఏఐ, ఇన్నోవేషన్‌పై చర్చ!

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ శనివారం అమెరికన్ చిప్ తయారీ సంస్థ క్వాల్కమ్ అధ్యక్షుడు, సీఈఓ క్రిస్టియానో ఆర్ అమోన్‌తో భేటీ అయ్యారు. కృత్రిమ మేధస్సు, ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి మొదలైన అంశాల్లో భారత్ సాధించిన పురోగతి గురించి ఆయనతో చర్చించారు.

భారతదేశ సెమీకండక్టర్, ఏఐ మిషన్‌ల పట్ల క్వాల్కమ్ చూపిస్తున్న నిబద్ధతను ప్రధాని మోదీ ప్రశంసించారు. సమిష్టి భవిష్యత్ కోసం రూపొందించే టెక్నాల జీని బిల్డ్ చేయడానికి, భారతదేశం సాటిలేని ప్రతిభానైపుణ్యాలను, స్థాయిలను అందిస్తుందని ఆయన పేర్కొ న్నారు.

మిగతా 2లో



**రెండు పథకాలు ప్రారంభించిన మోడీ**

రైతులకు కీలక సూచనలు!

2లో



## మనదేశంలో స్త్రీకి అత్యున్నత విలువలు ఉన్నాయి

**విజయవాడలో 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉపముఖ్యమంత్రి పవన్ - మానసిక పరిపక్వత రావాలంటే పుస్తకాలు చదవాలని వెల్లడి**

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
మన సంస్కృతిలో మహిళలకు ప్రత్యేక స్థానముందని, అలాగే మనదేశంలో స్త్రీలకు అత్యున్నత విలువలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. మన దేశంలో మాతృస్వామ్య వ్యవస్థ వర్ధిల్లుతుందని, మహిళలకు ఆది నుంచి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు.



తను ప్రతి మహిళను దుర్గాదేవిగా భావిస్తానని చెప్పారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఐక్యరాజ్య సమితి పూర్వ సహాయ సెక్రటరీ జనరల్ లక్ష్మీ ముర్డేశ్వర్ పురి రచించిన 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు.

మిగతా 2లో

## దళితులను రెచ్చగొట్టేందుకు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు: అనిత

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



చిత్తూరు జిల్లా దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు దహనం చేసిన ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ చర్య వెనుక రాజకీయ కుట్ర ఉందని, దళితులను రెచ్చగొట్టేందుకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. శనివారం దేవళంపేటలో పర్యటించిన మంత్రి, అగ్నికి ఆహుతైన అంబేద్కర్ విగ్రహం ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్ :



42శాతం బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కీలక భేటీ నిర్వహించారు. రాష్ట్ర హైకోర్టు నిర్ణయంపై సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. జీవో నెంబర్ 9 అమలు సాధ్యసాధ్యాలపై దేశ ఉన్నత న్యాయస్థానంలో సమగ్రమైన పిటిషన్ వేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జూమ్ మీటింగ్ లో భాగంగా పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పలువురు మంత్రులు పాల్గొన్నట్లు సమాచారం.

## దక్షిణ కోస్తాంధ్రపై ఉపరితల ఆవర్తనం... ఐదు జిల్లాలకు అలర్ట్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవనున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దక్షిణ కోస్తాంధ్ర, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆదివారం (అక్టోబర్ 12) రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని స్పష్టం చేసింది.

మిగతా 2లో



## అవన్నీ వట్టి పుకార్లే: డీకే శివకుమార్

బెంగళూరు: కర్ణాటకలో మంత్రివర్గ విస్తరణ లేదా మార్పులపై గత కొద్ది రోజులుగా సాగుతున్న ప్రచారానికి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. అవన్నీ నిరాధారమైన వదంతులేనని, ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనేదీ లేదని ఆయన శనివారం స్పష్టం చేశారు. బెంగళూరులోని లాల్‌బాగ్ బొటానికల్ గార్డెన్‌లో జరిగిన 'బెంగళూరు వాక్' కార్యక్రమంలో ప్రజలతో ముచ్చటించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం కేబినెట్ విస్తరణ జరగడం లేదు. దీనిపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. కొన్ని మీడియా సంస్థలు వాస్తవాలు తెలుసుకోకుండా వార్తలు ప్రచురిస్తున్నాయి. ఇలాంటి ప్రతిపాదన ఏదైనా ఉంటే ముఖ్యమంత్రి గానీ, నేను గానీ సూచించాలి.

మిగతా 2లో

## రాహుల్‌కు పట్టిన గతే తేజస్వికి కూడా పడుతుంది: ప్రశాంత్ కిశోర్

బీహార్ :2019లో కాంగ్రెస్ కంచుకోట అమేథీలో రాహుల్ గాంధీకి ఎదురైన పరాభవం లాంటిదే, రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌కు కూడా తప్పదని జన్ సూరజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) సంచలన వ్యాఖ్యలు చేశారు. తేజస్వీ ప్రాతినిధ్యం వహిస్తున్న రఘోపూర్ నియోజకవర్గంలోనే ఈ ఎన్నికల్లో ఆయన అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. పాట్నాలోని రఘోపూర్‌లో తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కాంగ్రెస్‌కు 15 ఏళ్లుగా కంచుకోటగా ఉన్న అమేథీలో రాహుల్ గాంధీ, బీజేపీ నేత స్మృతి



ఇరానీ చేతిలో అవమానకర రీతిలో ఓడిపోయారు. ఇప్పుడు ఆర్జేడీకి, తేజస్వీ యాదవ్‌కు కూడా అదే గతి పడుతుంది" అని స్పష్టం చేశారు.రఘోపూర్ నియోజకవర్గం దశాబ్దాలుగా లాలూ కుటుంబం ఆధిపత్యంలో ఉందని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. 1995, 2000లలో లాలూ ప్రసాద్ యాదవ్, 2005లో రబ్రీ దేవి, ఆ తర్వాత 2015, 2020లలో తేజస్వీ యాదవ్ ఇక్కడి నుంచే గెలిచారని గుర్తు చేశారు. ఇన్నేళ్లుగా ఒకే కుటుంబం పాలిస్తున్నా, ఈ ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆయన విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కచ్చితంగా వంశపారంపర్య పాలనకు ముగింపు పలకాలని నిర్ణయించుకున్నారని ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యానించారు.



**హీరో రామ్ చరణ్, ఆయన అర్ధాంగి ఉపాసన కొణిదెల శనివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇటీవల తాను ప్రారంభించిన ఆర్చరీ (విలువిద్య) లీగ్ విజయవంతమైన నేపథ్యంలో ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు రామ్ చరణ్ తన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.**



## రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది



**భారతదేశం బలమైన భవిష్యత్తు రైతు చేతుల్లోనే ఉంది**

**ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ప్రోటీన్ అవసరాలను తీర్చడంలో భారతదేశం కీలక పాత్ర పోషించనుంది**

**పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి, దేశాన్ని ఆహార భద్రతలో స్వావలంబన దిశగా తీసుకెళ్లడం ప్రధాని మోదీ లక్ష్యం**

**ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పీఎం ధన్ ధాన్య యోజన –పప్పుధాన్య ఆత్మనిర్భరత మిషన్ ప్రారంభంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు/అమరావతి:
రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అని , కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని డబల్ ఇంజన్ సర్కార్ రైతులకు మేలు చేసే కార్యక్రమాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం గుంటూరు లాంలోని ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం కృష్ణా అడిటోరియంలో న్యూడిల్లీ నుంచి ప్రధాని నరేంద్రమోదీ పీఎం ధన్ – ధాన్య కృషి యోజన మరియు పప్పు ధాన్య ఆత్మ నిర్భరత మిషన్ ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లా డుతూ పీఎం ధన్ ధాన్య యోజన

మిగతా 2లో



## చొరబాట్ల వల్లే ముస్లిం జనాభా అసాధారణంగా పెరుగుతోంది: అమిత్ షా

కోల్‌కతా :దేశంలోని కొన్ని ప్రాంతాలలో ముస్లిం జనాభా అసాధారణంగా పెరగడానికి అక్రమ చొరబాట్లే ప్రధాన కారణమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం రాజకీయ సమస్య కాదని, దేశ భద్రతకు, ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదంగా పరిణమించిందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'దైనిక్ జాగరణ్' మాజీ సంపాదకుడు నరేంద్ర మోహన్ స్మారకోపన్యాసంలో అమిత్ షా ఈ మేరకు మాట్లాడారు.కొన్ని రాష్ట్రాల్లోని జనాభా లెక్కలను ఉటంకిస్తూ అమిత్ షా తన వాదనను వినిపించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం అసోంలో ముస్లిం జనాభా పదేళ్లలో 29.6 శాతం పెరిగిందని, చొరబాట్లు లేకుండా ఈ స్థాయిలో వృద్ధి అసాధ్యమని స్పష్టం చేశారు. అదేవిధంగా పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాల్లో ముస్లిం జనాభా వృద్ధి రేటు 40 శాతం వరకు, సరిహద్దు ప్రాంతాల్లో ఏకంగా 70 శాతం వరకు ఉందని తెలిపారు. ఇవన్నీ గతంలో జరిగిన చొరబాట్లకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.కొన్ని రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటు దారులకు ఆశ్రయం కల్పిస్తున్నాయని అమిత్ షా తీవ్రంగా ఆరోపించారు. "గుజరాత్, రాజస్థాన్‌లకు కూడా సరిహద్దులు ఉన్నాయి. మరి అక్కడ నుంచి చొరబాట్లు ఎందుకు జరగడం లేదు?" అని ఆయన ప్రతిపక్షాలను ప్రశ్నించారు. చొరబాట్లను అడ్డుకోవడం కేవలం కేంద్ర ప్రభుత్వం లేదా సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) బాధ్యత మాత్రమే కాదని ఆయన స్పష్టం చేశారు.భౌగోళిక పరిస్థితుల కారణంగా అన్ని సరిహద్దు ప్రాంతాల్లో కంచె వేయడం సాధ్యం కాదని, అలాంటి చోట్ల రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అత్యంత కీలకమని అమిత్ షా వివరించారు. అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారిని స్థానిక జిల్లా యంత్రాంగం గుర్తించడంలో విఫలమైతే చొరబాట్లను ఎలా ఆపగలమని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ నుంచి వస్తున్న చొరబాట్ల కారణంగానే ఝార్ఖండ్‌లో ఆదివాసీ జనాభా గణనీయంగా తగ్గిపోతోందని కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రజాభూమి

ఆదివారం ,అక్టోబరు 12, 2025 | 2


# సంపాదకీయం

## హెచ్-1బీ కల కూలింది.. జీతం లేని పని మిగిలింది..

ఒకప్పుడు అవకాశాల దేశంగా




భావించిన అమెరికా.. ప్రస్తుతం అంతర్జాతీయ విద్యార్థుల ముఖ్యంగా భారతీయ విద్యార్థుల పాలిట అనిశ్చితి దేశంగా మారుతోంది. ఉన్నత చదువుల కోసం వేలాది డాలర్లు ఖర్చు చేసి, అమెరికన్ డ్రీమ్‌ను సాకారం చేసుకోవాలని ఆశించిన ఎంతోమంది ఇప్పుడు అన్‌పెయిడ్ వర్క్ (జీతం లేని పని) ఊబిలో కూరుకుపోతున్నారు.అమెరికాలో చదువు పూర్తి చేసిన అంతర్జాతీయ విద్యార్థులకు లభించే తాత్కాలిక వర్క్ పర్మిట్ అయిన ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ లో ఉన్న విద్యార్థుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఇటీవల ఒక ఎఫ్-1 వీసా విద్యార్థి సోషల్ మీడియాలో పంచుకున్న తన బాధాకరమైన అనుభవం వేలాది మంది విద్యార్థుల పరిస్థితిని ప్రతిబింబిస్తోంది.ఆ విద్యార్థికి హెచ్-1బీ స్పాన్సర్‌షిప్ ఇస్తానని చెప్పిన యజమాని, ఆకస్మికంగా దానిని రద్దు చేశాడు. దీంతో విద్యార్థికి కేవలం 60 రోజుల నిరుద్యోగ గడువు మిగిలింది. ఈ గడువులోగా చెల్లింపు ఉద్యోగం దొరకకపోతే, అతని వీసా స్టేటస్ ప్రమాదంలో పడుతుంది. చివరికి దేశం విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. $100,000 ఫీజు షాక్: యజమానుల వెనుకంజ ఈ సంక్షోభానికి ప్రధాన కారణాల్లో ఒకటి, ఇటీవల అమెరికా ప్రభుత్వం హెచ్-1బీ వీసా ఫీజును $100,000 కు పెంచుతామనే ప్రకటన చేయడమే. ఈ భారీ ఫీజు భారం కారణంగా కంపెనీలు విదేశీ విద్యార్థులను నియమించుకోవడానికి సంకోచిస్తున్నాయి. ఫీజు పెరిగే భయంతోనే చాలా మంది యజమానులు ఆన్‌బోర్డిం గ్‌లను వాయిదా వేయడం లేదా పూర్తిగా రద్దు చేయడం చేస్తున్నారు. $100,000 ఫీజు షాక్‌తో కంపెనీలు వెనక్కి తగ్గడంతో విద్యార్థికి మొదట వాలంటీర్‌గా చేసిన పని కాస్తా, చివరకు రద్దు అయ్యింది. హెచ్-1బీ స్పాన్సర్‌షిప్‌ను రద్దు చేసుకోవడం అనేది అంతర్జాతీయ విద్యార్థులకు పెద్ద ఎదురుదెబ్బ. * బలవంతపు అన్‌పెయిడ్ వర్క్: కొత్త బానిసత్వం వీసా చెల్లుబాటు కొనసాగించుకోవడానికి విద్యార్థులు నిస్సహాయంగా అన్‌పెయిడ్ వర్క్ వైపు మళ్లుతున్నారు. ఉద్యోగం లేని రోజులు పెరిగితే వీసా రద్దవుతుందనే భయంతో.. పూర్తిస్థాయి ఉద్యోగం మాదిరిగానే రోజువారీ అప్‌డేట్లు, డెడ్‌లైన్‌లు, పూర్తి సమయ పనిభారం ఉన్నప్పటికీ.. జీతం లేని స్టార్టప్‌లలో లేదా కంపెనీలలో పనిచేస్తున్నారు. అన్‌పెయిడ్ వర్క్ అంటే భద్రత లేదు, ప్రేరణ లేదు. కనీస జీతం కోసం బ్రతకడం కూడా కష్టంగా మారింది.వీసా స్టేటస్‌ను కాపాడుకోవడానికి విద్యార్థులు బలవంతంగా ఉచిత సేవలు అందించాల్సిన దుస్థితి ఏర్పడింది. భారతీయ విద్యార్థుల్లో ఇది ఇప్పుడు ఒక సాధారణ ధోరణిగా మారింది. *భారత విద్యార్థుల దుస్థితి: అడుగడుగునా సవాళ్లు OPTలో ఉన్నవారికి నిరుద్యోగ దినాల పరిమితి ఉండటంతో హెచ్-1బీ నియమాల కఠినతరం.. కొత్త ఫీజుల భయం కారణంగా భారతీయ విద్యార్థులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. హెచ్-1బీ నిబంధనలు కఠినతరం కావడంతో యజమానులు వీదేశీ విద్యార్థులను నియమించుకోవడానికి సంకోచించడంతో.. ఉద్యోగాలు దొరకడం మరింత కష్టమవుతోంది. ఒకప్పుడు అవకాశాల స్వర్గంగా భావించిన అమెరికా, ఇప్పుడు అనిశ్చితికి చిరునామాగా మారింది. చదువు పూర్తి చేసిన తర్వాత స్థిరమైన ఉద్యోగం దొరకకపోతే.. అన్‌పెయిడ్ వర్క్ చేస్తూ బ్రతకడం తప్ప మరో మార్గం లేకుండా పోవడం దురదృష్టకరం.

## క్వాల్కమ్ సీఈఓతో ప్రధాని మోదీ భేటీ- ఏఐ, ఇన్నోవేషన్‌పై చర్చ!

మొదటిపేజీ తరువాయి

అనంతరం క్వాల్కమ్ సీఈఓతో సమావేశం అద్భుతంగా జరిగిందని పేర్కొంటూ ఎక్స్‌లో మోదీ ఓ పోస్టు పెట్టారు.

**మోదీకి కృతజ్ఞతలు**

భారత ఏఐ, సెమీకండక్టర్ మిషన్‌లతో పాటు, 6జీకి మద్దతుగా భారత్-క్వాల్కమ్ మధ్య విస్తృత భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై ప్రధాని మోదీతో చర్చించినట్లు క్వాల్కమ్ సీఈఓ పేర్కొన్నారు. "మోదీకి కృతజ్ఞతలు. ఆయనతో అద్భుతమైన సమావేశం జరిగింది. ఏఐ స్మార్ట్‌ఫోన్స్, కంప్యూటర్లు, స్మార్ట్‌గ్లాసెస్, ఆటో, ఇండస్ట్రియల్ ఇలా పలు రంగాల్లో భారత్ ఎకో సిస్టమ్ మమ్మల్ని మరింత ప్రోత్సహించాయి" అని క్వాల్కమ్ సీఈఓ ఆర్.అమోన్ అన్నారు.ఈ వారం ప్రారంభంలో ప్రధాని మోదీ, అమెరికన్ థింక్ ట్యాంక్ హడ్సన్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన వాల్టర్ రస్సెల్ మీడ్ నేతృత్వంలోని పలువురు థింకర్స్‌తో, వ్యాపారవేత్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా "భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో, ప్రపంచ శాంతి, పురోగతి, శ్రేయస్సు కోసం మా భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో వారి సహకరం చాలా విలువైనదిగా భావిస్తున్నానని" మోదీ అన్నారు.

## అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య స్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి

మొదటిపేజీ తరువాయి

ఫుడ్ పాయిజన్ వల్ల ఈ ఘటన జరిగిందని వైద్యులు ప్రాథమికంగా చెప్పారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నీటి, ఆహార నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబుకు పంపామని మంత్రి సవిత సీఎం దృష్టికి తెచ్చారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని మంత్రి, అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేలా తాము చర్యలు తీసుకుంటున్నామని సీఎం భరోసా ఇచ్చారు.

## దళితులను రెచ్చగొట్టేందుకు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ, "అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన నిందితులను త్వరలోనే పట్టుకుని కఠినంగా శిక్షిస్తాం. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేక కొందరు కుల, మతాల మధ్య చిచ్చుపెట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల ద్వారా ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆమె మండిపడ్డారు.గతంలో జరిగిన డాక్టర్ సుధాకర్, డాక్టర్ అనితా రాణి ఘటనలపై జగన్ ఎందుకు నోరు మెదపడం లేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. సమాజంలో నేరాలకు పాల్పడే వ్యక్తులు రాజకీయ ముసుగు వేసుకుని తిరుగుతున్నారని, అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. ఈ ఘటన వెనుక ఉన్న కుట్రదారులను చట్టం ముందు నిలబెడతామని ఆమె హామీ ఇచ్చారు.

## అవన్నీ వట్టి పుకార్లే

మొదటిపేజీ తరువాయి

మేమిద్దరం అలాంటిదేమీ చెప్పనప్పుడు, అదంతా తప్పుడు ప్రచారమే అవుతుంది. ఏదైనా ఉంటే అధిష్ఠానమే తుది నిర్ణయం తీసుకుంటుంది" అని శివకుమార్ స్పష్టం చేశారు.డీకే శివకుమార్ మంత్రివర్గ విస్తరణ వార్తలను ఖండిస్తున్నప్పటికీ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అక్టోబర్ 13న కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోసం ప్రత్యేకంగా విందు సమావేశం ఏర్పాటు చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

బీహార్ ఎన్నికల తర్వాత కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ఉంటుందని సీఎం సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దీనికి తోడు, వాల్మీకి జయంతి వేడుకల్లో మాట్లాడిన సిద్ధరామయ్య, తదుపరి పునర్వ్యవస్థీకరణలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన నేతకు తప్పకుండా మంత్రి పదవి ఇస్తామని హామీ ఇవ్వడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తోంది.

## రెండు పథకాలు ప్రారంభించిన మోడీ

న్యూఢిల్లీ:శనివారం న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ వ్యవసాయ రంగంలో రెండు ప్రధాన కార్యక్రమాలను ఆవిష్కరించారు.దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయ డంలో రైతులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోడీ అన్నారు. తాజాగా న్యూఢి ల్లీలో జరిగిన ప్రత్యేక కృషి కార్యక్ర మంలో పాల్గొన్న ఆయన... వ్యవసాయం, దాని అనుబంధ రంగాలలో రూ.42 వేల కోట్లకు పైగా విలు వైన బహుళ ప్రాజెక్టులు, పథకాలను ప్రారంభించారు! ఈ సందర్భంగా రైతులకు కీలక సూచనలు చేశారు మోడీ.శనివారం న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ వ్యవసాయ రంగంలో రెండు ప్రధాన కార్యక్రమాలను ఆవిష్కరించారు. అవి 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన', 'పప్పుధాన్యాలలో ఆత్మ నిర్భరత మిషన్' కాగా... ఈ రెండింటికీ 35 వేల కోట్ల రూపా య లకు పైగా వ్యయం అవుతుంది.ఇందులో భాగంగా... దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 100 జిల్లాల్లో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం.. పంట వైవిధ్యీకరణ.. స్థిరమైన వ్యవసాయ పద్ధతులను పెంచడం.. నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం.. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణ లభ్యతను సులభతరం చేయడం వంటివి లక్ష్యంగా రూ.24 వేల కోట్లతో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన ప్రారంభించబడింది. ఇదే సమయంలో... పప్పుధాన్యాలలో ఆత్మనిర్భరత మిషన్ ను 11 వేల 440 కోట్ల వ్యయంతో ప్రారంభించారు. ఈ సమ యంలో. .. దేశంలో పప్పుధాన్యాల ఉత్పా దకత స్థాయిలను మెరుగుపరచడం.. పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని విస్తరిం చడం.. సేకరణ, నిల్వ, ప్రాసెసింగ్ వంటి పనులను బలోపేతం చేయడంతో పాటు నష్టాలను తగ్గించడం దీని లక్ష్యం.అదేవిధంగా... ఇదే కార్యక్రమంలో భాగంగా వ్యవసాయం, పశుసంవర్ధకం, మత్స్య, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో రూ.5,450 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. మరోవైపు సుమారు 815 కోట్ల రూపాయల విలువైన అదనపు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రసంగించిన ప్రధాని.. రైతులకు కీలక సూచనలు చేశారు. ఇందులో భాగంగా... భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి, రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు మాత్రమే ఇచ్చిందని మోడీ అన్నారు. ఇదే సమయంలో.. దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి, ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని మండిపడ్డారు.

## మనదేశంలో స్త్రీకి అత్యున్నత విలువలు ఉన్నాయి

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, రచయిత కుప్పిలి పద్మ, ఎమెస్కో విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, మానసిక పరిపక్వత రావాలంటే పుస్తకాలు చదవాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. తను భారతీయ ఆలోచనా విధానం నుంచి వచ్చినవాడినని లెఫ్టిస్ట్, రైటిస్ట్ అనేది కాకుండా సమతుల్యత ముఖ్యమని చెప్పారు. చిన్నప్పటి నుంచి పుస్తకాలు చదవడం అలవాటుగా చేసుకున్నానని చెప్పారు.

మాలతి క్యారెక్టర్‌లో ధైర్య సాహసాలు : ఆమె సూర్యుడిని కబళించింది పుస్తకంలో మాలతి అనే క్యారెక్టర్‌లో ధైర్య సాహసాలు, మేధస్సు కనిపిస్తాయన్నారు. అలాగే ఈ పుస్తకంలో స్వాతంత్ర్య కాలం నాటి పరిస్థితులు, సంస్కృతి, సంప్రదాయాలు కనిపిస్తాయని గుర్తు చేశారు. జనసేన మహిళా విభాగానికి ఝాన్సీ వీరమహిళగా పేరు పెట్టామని చెప్పారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని, అవి త్వరలో అమలు కాబోతున్నాయని పవన్ కల్యాణ్ చెప్పారు. పవన్ కల్యాణ్ సాహితీ ప్రియుడు, స్థితప్రజ్ఞుడు, పోరాట యోధుడని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ పుస్తకం సామాజిక, అధ్యాత్మిక కావ్యంగా అభివర్ణించారు. మహిళా సాధికారత ఈనాటిది కాదని పురాణకాలం నుంచి ఉందని అన్నారు.

## రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది

మొదటిపేజీ తరువాయి

రైతుల ఆర్థిక శక్తివంతతకు దారితీస్తుందని, పప్పుధాన్య ఆత్మనిర్భరత మిషన్ ప్రోటీన్ భద్రతలో స్వయం సమృద్ధి దిశగా పెద్ద అడుగు అని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా రూ. 42,000 కోట్లు విలువైన వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక తదితర అనుబంధ రంగాలకు చెందిన ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పీఎం ధన్ – ధాన్య కృషి యోజన ద్వారా దేశంలో 100 జిల్లాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి రైతులకు కేంద్ర ప్రభుత్వం 30 పథకాల ద్వారా ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, పంటల వైవిధ్యంతో రైతుల ఆదాయం రెట్టింపు లక్ష్యం అని, ప్రధాని మోదీ దృష్టిలో ప్రతి రైతు సమృద్ధి భవిష్యత్తు చిహ్నం అని చెప్పారు. పీఎం ధన్ – ధాన్య కృషి యోజనలో రాష్ట్రంలో ఎంపికైన అల్లూరి సీతారామరాజు, అనంతపురం, శ్రీ సత్య సాయి, అన్నమయ్య జిల్లాలలో రానున్న ఆరు సంవత్స రాలు అవస్థాపన సౌకర్యాలపై దృష్టిపెట్టి వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉత్పత్తుల పెంపు, నాణ్యతపై దృష్టి, పంట అనంతరం నష్టాలు తగ్గించడం ప్రధాన లక్ష్యంగా వివిధ పథకాల ద్వారా ప్రోత్సాహం అందిస్తారు అన్నారు. పప్పు ధాన్యాల ఉత్పత్తి-ఉత్పాదక పెంచటంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటారు అని తెలిపారు. దేశంలో ఆహార ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆహార అలవాట్లు మారిన నేపథ్యంలో ప్రోటీన్ తో కూడిన పప్పు ధాన్యాలను ప్రజలకు అందచేయటానికి పప్పుధాన్యాల మిషన్ ద్వారా పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించనున్నారన్నారు.

చివర గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

రైతులు సాగుచేసిన పప్పు ధాన్యాలను చివర గింజ వరకు మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు అధిక దిగుబడి విత్తనాలు, ఆధునిక సాంకేతిక సాయం, మార్కెట్ అనుసంధానం లభించనుందని అన్నారు. ప్రతి ఎకరా రైతు ధనవంతుడవ్వాలనే సంకల్పంతో ఈ పథకాలు ప్రారంభించారని తెలిపారు. పంట నష్టాలకు భరోసా – మార్కెట్ సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులు పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతులను ఆనందంగా ఉంచడానికి అన్ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి ముందుకు వెళుతున్నాం అన్నారు. రైతులు ఇబ్బంది పడకూడదని బర్లీ పొగాకును రూ.270 కోట్ల తో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయటం జరిగిందని, మామిడి ,కోకో , ఉల్లి ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు మేలు చేసిందన్నారు. రైతుల నుంచి సీసీఐ ద్వారా సక్రమంగా పత్తి కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

పంటల మార్పుకు రైతులు ముందుకు రావాలి

రైతులు ఒకే విధమైన పంటలను సాగు చేయకుండా ప్రకృతి సాగు పద్ధతులను అవలంబించాలన్నారు. విదేశాలకు ఎగుమతులకు వీలుగా పంట ఉత్పత్తుల్లో నాణ్యతను పెంపొందించే సాగు విధానాలను పాటించాలన్నారు. రైతుల ఆదాయాన్ని రెండింతలు చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ అవసరమైన పూర్తి సహాయ సహకారాలను నిరంతరం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రతి ఎకరా రైతు ధనవంతుడవ్వాలని, ధాన్య పంటలతో పాటు పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి, దేశాన్ని ఆహార భద్రతలో స్వావలంబన దిశగా తీసుకెళ్లడం ప్రధాని లక్ష్యం అని మంత్రి అన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, పంటల వైవిధ్యాన్ని పెంచి, ఆదాయాలను రెట్టింపు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు కష్టానికి గౌరవం ఇవ్వడం, మార్కెట్ సదుపాయాలు కల్పించడం, పంట నష్టాలకు భరోసా ఇవ్వడం ఇవన్నీ మా ప్రభుత్వ ప్రాధాన్యతలు అని తెలిపారు. ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రైతును రాజుగా చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నారు అన్నారు. రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు అందించడంతో పాటు సకాలంలో ఎరువులు విత్తనాలను పంపిణీ చేస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సమర్థవంతంగా పనిచేస్తున్నారన్నారు. రైతు కుటుంబ ఆదాయాన్ని రెండింతలు చేసేలా 2047 విజన్ విజన్ లో భాగంగా 360 డిగ్రీలో రైతులకు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రధానమంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎక్స్అఫిషియో సెక్రటరీ బి రాజశేఖర్, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామంజనేయులు, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి డా.ఆర్.శారద జయలక్ష్మి దేవి , పౌర సరఫరాల సంస్థ వీసీ అండ్ యండీ ఎస్.ఢిల్లీ రావు , వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా.మనజీర్ జిలానీ సామూన్ , సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఏ.పీ సీడ్స్ డైరెక్టర్ సతీష్ , పీషరీస్ కమిషనర్ రవి శంకర్ నాయక్ , ఆర్ వై ఎస్ ఎస్ సీఈఓ వై.రామారావు , ఉద్యాన శాఖ ఎడిహెచ్ సి.వి. హరినాథ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర రావు, ఉద్యాన శాఖ అధికారి రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ జేడీపీ సత్యనారాయణ , ఏ.పి.సి ఎన్ ఎఫ్ పీడీ రాజకుమారి, వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారులు , ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## దక్షిణ కోస్తాంధ్రపై ఉపరితల ఆవర్తనం... ఐదు జిల్లాలకు అలర్ట్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవనున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దక్షిణ కోస్తాంధ్ర, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆదివారం (అక్టోబర్ 12) రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని స్పష్టం చేసింది.విపత్తుల నిర్వహణ సంస్థ అంచనాల ప్రకారం, రేపు అల్లూరి సీతారామరాజు, ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడవచ్చని అధికారులు అంచనా వేశారు.వర్షాల సమయంలో ఉరుములు, మెరుపులు ఆకస్మికంగా సంభవించే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశువుల కాపరులు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని హెచ్చరించారు. ఇప్పటికే ఈ ఆవర్తన ప్రభావంతో రాష్ట్రంలోని పలుచోట్ల వర్షపాతం నమోదైందని సంస్థ వివరించింది. గడిచిన 24 గంటల్లో చిత్తూరులో 34.2 మిల్లీమీటర్లు, తూర్పు గోదావరి జిల్లా లక్ష్మీపురంలో 31 మిల్లీమీటర్లు, శ్రీకాకుళం జిల్లా కోర్లాంలో 26.7 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డయినట్లు తెలిపింది.

## అమలాపురం రెవిన్యూ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షులుగా పి అశోక్ ప్రసాద్ ఎన్నిక




ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి

ఏ పి ఆర్ ఎస్ ఏ అమలాపురం డివిజన్ కు నూతన కార్యవర్గం కొరకు శనివారం ఎన్నికలు నిర్వహించడమైనది. ఈ ఎన్నికల్లో కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ప్రెసిడెంట్– గా పి.అశోక్ ప్రసాద్ , అసోసియేట్ ప్రెసిడెంట్–గా పి.సునీల్ కుమార్, తహసీల్దార్, మామిడికుదురువైస్ ప్రెసిడెంట్ 1గా – ప.వేణుగోపాలరావు, ఎం ఆర్ ఐ మామిడికుదురు 4. వైస్ ప్రెసిడెంట్ 2గా – వి.వెంకట రామరాజు,ఎం ఆర్ ఐ సఖినేటిపల్లి.వైస్ ప్రెసిడెంట్–3–గా జి.లలిత,ఆర్ ఎస్ డి టి ఉప్పలగుప్తంజనరల్ సెక్రెటరీ– గా వి.రవి కిరణ్, డీటీ ,కాట్రేనికొనజాయింట్ సెక్రటరీ 1గా ఎం.ఏ.అలీ,ఆర్ ఎస్ డి టి , అంబాజీపేట,జాయింట్ సెక్రటరీ2గా జిసత్యవేణి, సీనియర్ అసిస్టెంట్, డి ఓ ఆఫీస్జాయింట్ సెక్రటరీ3 గా కే.వెంకటేష్, ఓ ఎస్ అర్ డి ఓ ఆఫీస్ట్రెజరర్ గా ఎం.వెంకట రమణ.అర్ ఎస్ డి టి, అల్లవరంఈసీ మెంబర్ గా అర్ .నగూర్ మీరా సాహెబ్, ఎం అర్ ఐ ఉప్పలగుప్తం ఈసీ మెంబర్–గా జే వి వి ఎస్ ఎస్ విశ్వనాథాం,ఎం అర్ ఐ కాట్రేనికొన లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎలక్షన్ అధికారిగా ఎండి. ఇబ్రహీం, ఎం అర్ ఐ గా ఉన్నారుసదరు ఎన్నికల్లో వాసా సామ్యూల్ దివాకర్ తాసిల్దార్ మరియు డి శ్రీనివాస్ డిప్యూటీ తాసిల్దార్ అయినవిల్లి మరియు జిల్లా చైర్మన్ మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన అమలాపురం డివిజన్ యూనిట్ ఏపిఆర్ఎస్ సభ్యులను అభినందించడం జరిగింది

## పెదశంకర్లపూడిలో ఆర్ఎస్ఎస్ నూరు వసంతాల వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి గ్రామంలో శనివారం సాయంత్రం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నూరు వసంతాల ఉత్సవాలలో భాగంగా లంపకలోవ సంఘ మండలానికి సంబంధించి పలు కార్యక్రమాలు శనివారం నిర్వహించారు.ముందుగా ఆయుధ పూజ చేసి,భరత మాత,డాక్టర్జీ,గురూజీ చిత్రపటాలకు పూజలు చేసి,సంఘ్ ధ్వజానికి ప్రణామాలు,సంఘ ప్రార్థన చేశారు.తర్వాత వ్యాయామాలు చేసి,అనంతరం ముఖ్య వక్త,అతిథులుగా విచ్చేసిన లీలా శంకర్,యల్లపు సూర్యనారాయణ సంఘ్ ను ఉద్దేశించి ప్రసంగించారు.అనంతరం గ్రామ ప్రధాన వీధుల్లో పదసంచలనం(కవాతు)నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘ మండల ప్రముఖ్ జువ్విన వెంకటేశ్వరరావు,కర్రి ధర్మరాజు,రాసంశెట్టి రాజా,కందా వీరాస్వామి,రాసంశెట్టి సుబ్బారావు,రెడ్డి శేఖర్ సంఘ మండలానికి సంబంధించిన స్వయం సేవక్ లు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి బేక్రులు

### కూటమి ప్రభుత్వ నిర్వాకం వల్లే దుస్థితి

### వైద్యం చేయలేమని ఆస్పత్రుల ఎదుట బోర్డులు.

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జమ్మలమడక నాగమణి..



కాకినాడ ప్రజాభూమి :

వైద్యం చేయలేమని ఆస్పత్రుల ఎదుట బోర్డులు పెట్టే దుస్థితి కూటమి ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రంలో ఏర్పడిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి ఆవేదన వ్యక్తం చేసారు.. పేదల ఆరోగ్యం పట్ల శాపంలా మారిన కూటమి ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ శనివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేసారు.. ఆరోగ్యశ్రీ నిధులను ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేద మధ్య తరగతి ప్రజలు కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స చేయించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు..గతంలో ఎన్నడూ లేని విధంగా ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న నెట్వర్క్ ఆస్పత్రుల ఎదుట వైద్యం చేయలేమని బోర్డులు ఏర్పాటు చేయడం చూస్తే చంద్రబాబు ప్రభుత్వం దివాళాకోరుతనం స్పష్టం అవుతుందని నాగమణి అన్నారు.. ఆరోగ్యశ్రీ సేవలను బీమా విధానంలో అమలు చేస్తామని కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నేడు పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా చర్యలకు ఉపక్రమించడం దారుణమన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు మూడు వందలకు పైగా ఆస్పత్రుల్లో ఇప్పటికే ఉచిత వైద్య సేవలకు అంతరాయం ఏర్పడిందని అందుకు కారణం మూడు వేల కోట్ల రూపాయిలకు పైగా ప్రభుత్వం బకాయిలు పెట్టడేమన్నారు.. 2014 – 19 మధ్య ఆరోగ్యశ్రీని నిర్లక్ష్యం చేసిన చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయేనాటికి రూ. 700 కోట్లు బకాయి పెట్టిన విషయం గుర్తు చేసారు నాగమణి.. 2024 ఆధికారం చేపట్టిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు అమలు చేసి పేదల ఆరోగ్యం పట్ల తనుకున్న చిత్తశుద్ధిని రుజువు చేసుకున్నారని తెలిపారు.. రూ. 5 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న ప్రతీ కుటుంబానికి 25 లక్షల రూపాయిల ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకుని వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారన్నారు.. అటువంటి పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేయడం దురదృష్టకరం అన్నారు రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి.

## రైతు సాధికారత లక్ష్యంగా సరికొత్త పథకాలు

### – సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలి– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



రైతుల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు సరికొత్త పథకాలు ప్రవేశపెడుతున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాధికారత సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శనివారం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో రూ. 24 వేల కోట్లతో ధన్ ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) పథకంతో పాటు రూ. 11,440 కోట్లతో పప్పు ధాన్యాల్లో ఆత్మనిర్భరతా మిషన్‌ను ప్రారంభించారు. అదేవిధంగా వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను జాతికి అంకితం చేయడంతో పాటు మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వర్చువల్‌గా వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాల్లో స్వయంసమృద్ధి, సుస్థిర ప్రగతి లక్ష్యంగా ప్రభుత్వాలు వివిధ పథకాలు, కార్యక్రమాలు ప్రారంభిస్తున్నాయని.. వీటిపై అవగాహన పెంపొందించుకొని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాగును లాభసాటిగా మార్చుకొని, ఆర్థికంగా ఎదగొచ్చని పేర్కొన్నారు. జిల్లాలో రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పాడి రంగంలో మంచి వృద్ధికి అవకాశమున్న నేపథ్యంలో జిల్లా, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికల్లో అందుకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధనకు గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.విజయవాడ నగరంలోని రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘ భవనం (రైతు నిలయం) నుంచి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి ఏర్పాట్లు చేయగా.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏడీఏ జ్యోత్స్న, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాన అవకాశాలతోనే సమాజ పురోగతి

### – బాలికా విద్య, సాధికారతకు సమష్టిగా కృషిచేద్దాం– డీఆర్వో ఎం. లక్ష్మీ నరసింహం

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



వివక్ష అనే దానికి తావులేకుండా బాలికలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం పురోగతి సాధిస్తుందని, బాలికా విద్య, హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ (సీఆర్ఏఎఫ్) ఆధ్వర్యంలో భాగస్వామ్య పక్షాలకు ప్రత్యేక వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్వో లక్ష్మీనరసింహం మాట్లాడుతూ బాలికా విద్య, ఆరోగ్యం, హక్కుల పరిరక్షణబీ సామాజిక వివక్షను రూపుమాపడం, బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం తదితరాల్లో సమన్వయ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కోరారు. గ్రామ స్థాయిలో బాలల సంక్షేమం, భద్రతా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. బాలికల హక్కులతో పాటు ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు వివిధ రకాల పోటీలు కూడా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అతిథులు అంతర్జాతీయ బాలికా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో సీడీపీవో పి.భానుమతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు రాధ కుమారి, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, సీఆర్ఏఎఫ్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి, సమగ్రశిక్ష అధికారి శిరీష రాణి, ఎంఈవో పుష్పలత, చిన్నారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

## వలసదారుల సంక్షేమం - సురక్షిత మరియు చట్టబద్ధ వలసలపై రాష్ట్ర స్థాయి అవగాహన సమావేశం

ప్రజా భూమి, అమలాపురం ప్రతినిధి




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ మరియు ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏ పి ఎన్ ఆర్ టి ఎస్ ) సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో "సేఫ్ అండ్ లీగల్ మైగ్రేషన్, వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ అఫ్ ఓవర్సయాస్ ఇండియన్స్ " అనే అంశంపై ఒక ప్రత్యేక సమావేశం విజయవాడ నందు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డా మహేష్ కుమార్ రావిరాల సూచనల మేరకు

కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ బృందం హాజరయ్యింది ఈ సమావేశం ద్వారా విదేశీ ఉద్యోగాల కోసం వెళ్లే ఆంధ్రప్రదేశ్ వలసదారులలో సురక్షిత మరియు చట్టబద్ధ వలసలపై అవగాహన కల్పించడం, పాస్‌పోర్ట్ సేవల సదుపాయాలు, అలాగే విదేశాల్లో ఉన్న ప్రవాస భారతీయుల సంక్షేమం, రక్షణ వంటి అంశాలపై చర్చించబడింది.సురక్షిత మరియు చట్టబద్ధ వలసలు, పాస్‌పోర్ట్ సేవలు, ప్రవాస భారతీయుల సంక్షేమంవిదేశాంగ మంత్రిత్వ శాఖ, ఈ మైగ్రేట్ ప్లాట్‌ఫారమ్, ఈమైగ్రేషన్ యాక్ట్ అండ్ రూల్స్, రిక్రూటింగ్ ఏజెన్సీస్ రిజిస్ట్రేషన్, అలాగే వలసదారుల ఫిర్యాదుల పరిష్కారానికి ఎస్ ఓ పి విధానం పై వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం చట్టవిరుద్ధ వలసలను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు., విదేశీ వివాహాల్లో మోసపోయిన మహిళలు, ఏజెంట్ల మోసాలకు సంబంధించిన కేసుల పరిష్కారం పై వివరించారు.

ఆర్ పి ఓ ద్వారా పాస్‌పోర్ట్ సేవలను వేగంగా, సమర్థవంతంగా అందించే విధానాలను వివరించారు. పోలీస్ వెరిఫికేషన్ సులభతరం చేసే చర్యలను వివరించారు. ఎం ఏ డి ఏ డి గ్రీవన్స్ పోర్టల్, ఈ –సనాద్/అటెస్టేషన్ మరియు కాన్సులర్ సేవల మెరుగుదలపై వివరించారు.

నైపుణ్యాభివృద్ధి, వలస కార్మికుల సంక్షేమం, వాణిజ్య అవకాశాలు, ప్రవాస భారతీయులతో అనుసంధానం ఇండియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్ మరియు ప్రవాసి భారతీయ బీమా యోజన గురించి వివరించారు.

,విదేశాంగ మంత్రిత్వ శాఖ ద్వారా వాణిజ్య మరియు పెట్టుబడుల అవకాశాలపై వివరించారురాష్ట్ర స్థాయిలో వృత్తిపరమైన శిక్షణా ప్రమాణాలను మెరుగుపరచడం, విదేశీ ఉపాధి అవకాశాలతో అనుసంధానం చేయడం పై వంటి వాటిపై వివరించారు.

కార్యక్రమం ముగింపు సందర్భంగా కొండపల్లి శ్రీనివాస్, మంత్రివర్యులు మాట్లాడుతూ, విదేశాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం కోసం కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలసి తీసుకుంటున్న చర్యలను అభినందించారు. సురక్షిత వలస, నైపుణ్యాభివృద్ధి మరియు ప్రవాస భారతీయుల సంక్షేమం గురించి వివరించారు కార్యక్రమానికి డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి జిల్లా రెవెన్యూ అధికారి నోడల్ ఆఫీసర్ కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కే మాధవి , వికాసా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె లచ్చా రావు , మేనేజర్ గోళ్ళ రమేష్, కడియాల సత్తిబాబు, ఎస్. కె, సఫియా, దుర్గ తదితరులు హాజరుయ్యారు..

## జగ్గంపేటలో ఇషా చిల్డ్రన్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట.



జగ్గంపేట రాజమండ్రి రోడ్ లోని ఆంధ్ర బ్యాంకు పక్కన లక్ష్మీ గణపతి షాపింగ్ కాంప్లెక్స్ లో ఇషా చిల్డ్రన్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ ఎం ఆదిలక్ష్మి ఎంబిబిఎస్ ఎండి చిన్నపిల్లల విభాగం కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, డాక్టర్ ఎం ఉదయ్ కాంత్ ఎంబిబిఎస్ ఎండి చిన్నపిల్లల విభాగం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కాకినాడ వారి పర్యవేక్షణలో చిన్న పిల్లలకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వారు తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి వరకు ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, కొత్త కొండబాబు, దాసరి తమన్నా దొర, వీరం రెడ్డి కాశీ బాబు, చదరం చంటిబాబు, పాండ్రంగి రాంబాబు, సుంక విల్లి రాజు, య ర్ర బత్తుల గోవింద నాయుడు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రాయి సాయి, యల్లమిల్లి సీఎం, తదితరులు పాల్గొన్నారు.



## బాణసంచా తయారీ, నిర్వహణ, నిల్వల ప్రక్రియలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

### – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

బాణసంచా తయారీ, నిర్వహణ, నిల్వ ప్రక్రియలలో భద్రతా ప్రమాణాలను పాటించి అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు నిర్దేశించిన ప్రామాణిక నిర్వహణ విధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేలుడు పదార్థాల నియమాలు, 2008 కి అనుగుణంగా, లైసెన్స్ పొందిన తయారీదారులు విధిగా భద్రతా చర్యలను పాటించాలని వీటిలో ముఖ్యంగా తయారీ భవనాలు బేస్మెంట్లు లేకుండా ఒకే అంతస్తు నిర్మాణాలుగా ఉండాలన్నారు. బాణసంచా తయారీ షెడ్లు ఒకదానికొకటి మరియు జనావాస ప్రాంతాల నుండి కనీసం 45 మీటర్ల సురక్షిత దూరంలో ఉండాలన్నారు. కర్మాగారాల్లో దూళి, దుమ్ము లేకుండా తగిన జాగ్రత్తలతో గృహ నిర్వాహక పద్ధతులను పాటించాలన్నారు. ఫ్యాక్టరీ లోపల ఎటువంటి ఫైర్ సంబంధిత మంటలు, ధూమపానం, అగ్గిపెట్టెలు, లైటర్లు మరియు మొబైల్ ఫోన్లు ఖచ్చితంగా నిషేధించబడ్డాయన్నారు. తయారీ కార్యకలాపాలు ఉదయం 7:30 నుండి సాయంత్రం 5:30 వరకు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు. రసాయన మిక్సింగ్ వంటి ప్రమాదకర ప్రక్రియలను మానవ తప్పిదాలను తగ్గించడానికి ఆటోమేటిగా చేయాలన్నారు. పేలుడు పదార్థాలను నిర్వహించడానికి స్పార్కింగ్ కాని సాధనాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్రతి కార్మికుడు వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని, మద్యం సేవించిన వారిని ఫ్యాక్టరీలోకి అనుమతించకూడదన్నారు. ఉద్యోగులకు భద్రతా విధానాలు, అత్యవసర ప్రతిస్పందనలపై సమగ్ర శిక్షణ ఇవ్వాలన్నారు. కార్మికులకు జీవిత బీమా మరియు వైద్య బీమా పాలసిని చేయాలన్నారు. ఫ్యాక్టరీలలో ఆటోమేటిక్ అగ్ని గుర్తింపు వ్యవస్థలు మరియు తగిన అగ్నిమాపక యంత్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లైసెన్స్ పొందిన తయారీదారులు అందరూ మార్గదర్శకాలను పాటించాలని, తద్వారా సురక్షితమైన పని వాతావరణాన్ని ఏర్పరచి, ప్రజా భద్రతకు భరోసా ఇవ్వాలన్నారు. భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని డైరెక్టర్ జనరల్ పీవీ రమణ తెలియజేశారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి చైర్మన్ సభ్యులు కృషి చేయాలి

### – పాలక మండలి చైర్మన్, సభ్యులను అభినందించిన మంత్రి

### – రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి

ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం పాలక మండలి చైర్మెన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బొర్రా రాధాకృష్ణ (గాంధీ), సభ్యులను రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య లు శనివారం ఉదయం దుర్గగుడిలో కలిసి వారిని అభినందించారు. దుర్గ గుడి పాలక మండలి చైర్మెన్ గా బొర్రా రాధాకృష్ణ (గాంధీ) ని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుర్గమ్మ కు సేవ చేసే అవకాశం చైర్మన్ కు, సభ్యులకు కల్పించారని దానిని సద్వినియోగం చేసుకుని ముఖ్యమంత్రి ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం పాలక మండలి పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా భక్తులకు సేవలు అందించాలన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు పెద్ద పీట వేయాలని మంత్రి కొలుసు పార్థసారథి చైర్మన్, సభ్యులకు తెలియజేశారు.

## మంత్రి డాక్టర్ నిమ్మల రామనాయుడు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పర్యటన

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి డాక్టర్ నిమ్మల రామనాయుడు 12 అక్టోబర్ 2025 (ఆదివారం) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నుండి పెద్దాపురం వైపు రోడ్డు మార్గంలో బయలుదేరి, మధ్యాహ్నం 2.30 గంటలకు పెద్దాపురం చేరతారు. అక్కడ ఒక ప్రైవేట్ వివాహ వేడుకలలో పాల్గొంటారు. తదుపరి మధ్యాహ్నం 3 గంటలకు పెద్దాపురం నుండి జగ్గంపేట వైపు రోడ్డు మార్గంలో బయలుదేరి, మధ్యాహ్నం 3.30 గంటలకు కాకినాడ జిల్లా జగ్గంపేట చేరతారు. మామిడాడ వద్ద జ్యోతుల పాపారావు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.తర్వాత సాయంత్రం 4 గంటలకు జగ్గంపేట నుండి రాజమహేంద్రవరం వైపు రోడ్డు మార్గంలో బయలుదేరి, సాయంత్రం 5.00 గంటలకు రాజమహేంద్రవరం చేరతారు. అక్కడ సెట్టిబలిజా కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం నగరంలోని ఒక ప్రైవేట్ వివాహ వేడుకలో హాజరుతారు. తరువాత సాయంత్రం 6.30 గంటలకు విజయవాడ వైపు రోడ్డు మార్గంలో బయలుదేరి, రాత్రి 9.30 గంటలకు విజయవాడ క్యాంపు కార్యాలయం చేరుకుంటారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం , 12 అక్టోబర్, 2025


## గాలాయగూడెంలో శ్రీ గంగానమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని

దెందులూరు(ప్రజా భూమి ప్రతినిధి



దెందులూరు మండలం గాలాయ గూడెం లోనీ శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో వేదమంత్రోచ్ఛారణలు నడుమ ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేగుంట వెంకట, కిషోర్, గాలాయగూడెం సొసైటీ చైర్మన్ పూజారి వెంకటరత్నం నాయుడు , వెన్నమనేని రాజా , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మద్దాల దయానంద్ రాజు , వీరంకి రామక్రిష్ణ, కొప్పాక వెంకటేశ్వర రావు , శికాకొల్లు నాగేశ్వరరావు సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిత్య సహాయ మాత 18 వ వార్షికోత్సవం

ప్రజా భూమి (పెదవేగి) పెదపాడు ప్రతినిధి



మతాలు ఎన్ని ఉన్నా సమాజంలో శాంతిని, సేవా గుణాన్ని పెంపొందించడమే వాటన్నింటి ఏకైక సారాంశం అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.పెదవేగి మండలం రాయన్నపాలెం - చింతలపాటివారిగూడెం లో జరిగిన నిత్య సహాయ మాత 18 వ వార్షికోత్స వేడుకల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నిత్య సహాయ మాత వారి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి ఏలూరు రోమన్ కథోలిక పీఠాధిపతి అయిన మహా ఘనత వహించిన బిషప్ జయరావు పొలిమేర ప్రత్యేకంగా దీవిస్తూ ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసిన చిన్నారులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా ఐస్ క్రీములు అందజేస్తూ కాసేపు చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం గ్రామంలోని వృద్ధులతో ఆప్యాయంగా పలకరించారు.

## అయ్యప్ప స్వాములకు నున్న లక్ష్మణ్ , పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో భిక్ష కార్యక్రమం

దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:



పోతునూరు గ్రామపంచాయతీ పరిధిలోని 45 రోజులు మరియు 119 రోజులు ఎంతో కఠోర దీక్షతో అయ్యప్ప మాలను ధరించి దీక్ష చేస్తున్న స్వాములకు తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ శ్రీమతి పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు బిక్ష కార్యక్రమంలో భాగంగా దాత గ్రామంలోని శ్రీ గౌరీ శంకర కమిటీ హాల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ,శ్రీమతి రాధమ్మ దంపతుల ఆశీస్సులతో పోతునూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు మోహన్ బాబు ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులకు భిక్షా కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములు బిక్ష విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గంగరాజు, కొండా గురుస్వామి, ప్రసాద్ గురు స్వామి, బిల్లా వీర్రాజు, బుద్ధా సాంబశివరావు, నున్న రాంబాబు, నున్న వెంకటేశ్వరరావు. ఉన్నారు.

## గిరిజనులు సాగు చేస్తున్నపోడు భూములకు పట్టాలు ఇవ్వాలి : సిపిఐ

ప్రజాభూమి, వేలేరుపాడు

గిరిజనులు అనేక ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలనిసీపీఐ సీనియర్ నాయకులు ఎండి మునీర్ , ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కౌన్సిల్ సమావేశం బంధం రమాదేవి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తరతరాలుగా ఆదివాసీలు అడవిని నమ్ముకుని పోడు సాగు చేస్తున్నారని అన్నారు. అయినప్పటికీ పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోవడం వలన వారు ప్రభుత్వం నుండి అందాల్సిన అవకాశాలు అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేపదే తమ సమస్యను తెలియజేసిన పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. అనేకమార్లు దరఖాస్తులు చేసుకోగా అరకొర పట్టాలు ఇచ్చి సరి పెట్టేసారని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22 తేదీన ఐటీడీఏ కె ఆర్ పురం వద్ద ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చేవరకు గిరిజనులకు సిపిఐ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి వారి సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, నాయకులు పిట్టా వీరయ్య, మడివి కామయ్య ఎర్ర మధు, కురిమెళ్ళ వెంకటేశ్వరరావు, కారం కుమారి, సోడే సత్తిబాబు, కట్టి రాంబాబు, మచ్చ చంద్రరావు, ఊకె వెంకమ్మ, కరకం పాపారావు, జానుబాబు, సోడే మారయ్య తదితరులు పాల్గొన్నారు




## కొప్పాకలో నూతన విద్యుత్ సబ్స్టేషన్ శంకుస్థాపన

ప్రజాభూమి (పెదవేగి) పెదపాడు ప్రతినిధి



ప్రజలకు నాణ్యతతో కూడిన మెరుగైన విద్యుత్ సరఫరా సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని - కొప్పాకలో నిర్మిస్తున్న నూతన సబ్స్టేషన్ ద్వారా ఇటు గ్రామాలతో పాటు అటు ఏలూరు నగరానికి సైతం మెరుగైన విద్యుత్ సేవలు అందుతాయని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో రూ.50 కోట్లు రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 220/132/33 కెవి. సబ్ స్టేషన్ కు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శనివారం ఉదయం భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరాను అందించటంతో పాటు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రోజురోజుకీ పారిశ్రామిక అభివృద్ధి సైతం ముందడుగు వేస్తున్న నేపథ్యంలో, వ్యవసాయం అనుబంధ రంగాల్లో సైతం ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్న సందర్భంగా సదరు డిమాండ్ కు తగ్గట్టు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు దోహదపడేల కొప్పాక గ్రామంలో ఈ నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఏలూరులోని వంగాయిగూడెం వద్ద ఉన్న 132 కెవి సబ్స్టేషన్ మాత్రమే ప్రధానంగా విద్యుత్ సరఫరా లో కీలక పాత్ర పోషిస్తుందని, దీని ద్వారా వేసవికాలంలో వచ్చే అదనపు విద్యుత్ అవసరాల డిమాండ్ వల్ల సమస్యలు ఏర్పడి అనేకసార్లు దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతాలతో పాటు ఏలూరు నగరంలో సైతం విద్యుత్ శాఖ అధికారులు లోడ్ రిలీఫ్ పాటించడం వల్ల విద్యుత్ సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, కొప్పాకలో నిర్మిస్తున్న ఈ నూతన సబ్స్టేషన్ నిర్మాణం పూర్తయితే పెదవేగి, పెదపాడు మండలాలోని పలు గ్రామాలకే కాకుండా ఏలూరు నగరానికి సైతం మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడానికి ఈ సబ్ స్టేషన్ ఎంతగానో దోహదపడుతుందని, సుమారు ఏడాది కాలంలో ఈ సబ్స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు, గుత్తేదారు సంస్థలకు కూడా సూచించడం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో విజయరాయి సొసైటీ చైర్మన్ బొప్పన సుధా, విద్యుత్ శాఖ డి ఈ అంబేద్కర్, రాట్నాలకుంట దేవస్థానం చైర్మన్ మన్నే శ్రీనివాస్ సహా పలువురు కూటమి నాయకులు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఛాంబర్స్ కళాశాల లో ఘనంగా స్వర్ణోత్సవ, పెరల్ జూబ్లీ ఉత్సవాలు ప్రారంభం.

### కార్పొరేటు కళాశాలకు దీటుగా ఛాంబర్స్ కళాశాల విద్య అందిస్తోంది మంత్రి డాక్టర్ నిమ్మల

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు :



స్థానిక చాంబర్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కె వి ఎం చాంబర్స్ (1974 - 2024) గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు మరియు బి. ఆర్. ఆర్. అండ్ జి. కే. ఆర్ చాంబర్స్ డిగ్రీ %డ% పీజీ కళాశాల (1994 - 2024) పెరల్ జూబ్లీ ఉత్సవాలు శనివారం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర జలవనురుల శాఖామంత్రి . డాక్టర్ నిమ్మల రామానాయుడు విచ్చేసినారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళాశాలల అభివృద్ధిలో ప్రధాన దాతలు మరియు పూర్వపు చైర్మన్లు, సెక్రటరీలు విగ్రహాల ఆవిష్కరణ, డాక్టర్ నిమ్మల రామానాయుడు గారి చేతుల మీదుగా ఆవిష్కరణలు నిర్వహించబడినవి. తదుపరి గోల్డెన్ జూబ్లీ బ్లాకును ప్రారంభోత్సవం మరియు కళాశాలలో ఏర్పాటుచేసిన అధునాతన ఏ. సి సెమినార్ హాల్ కూడా ప్రారంభోత్సవం చేయబడినది. తదుపరి సభను ఉద్దేశించి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, కార్పొరేటు కళాశాలకు దీటుగా గ్రామీణ మధ్యతరగతి దిగువ మధ్యతరగతికి చెందిన కుటుంబ విధ్యార్థులకు అత్యుత్తమ విద్యను చాంబర్స్ కళాశాలలో అందిస్తున్నాదని, అతి తక్కువ సంఖ్యతో ప్రారంభమై దినదిన ప్రవర్ధమానం చెందుతూ నేడు ఈ కళాశాల వేల మంది విద్యార్థులతో విలాశిల్లుతున్నదని, ఈ కళాశాల అభివృద్ధిలో అనేకమంది విద్యా దాతలు కృషి ఉన్నదని వారి కృషి ఎంతో గొప్పదని, ఎంతోమంది విద్యార్థులను తమ భవిష్యత్తును తీర్చిదిద్ది అత్యుత్తమ స్థాయిలలో నిలబెట్టిన ఘనత ఈ 50 సంవత్సరంలలో ఈ ఛాంబర్స్ ఎడ్యుకేషన్ సొసైటీకి ఉందని, ఈ విద్యాసంస్థలను నడుపుతున్న 36 వ్యాపార సంఘాల ఘనత అత్యంత స్లాగనీయమని అన్నారు. తదుపరి రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ విద్యాసంస్థ సాంప్రదాయ బద్ధంగా కాకుండా నేడు టెక్నికల్ మరియు ఆధునిక కోర్సులతో ఛాంబర్స్ విద్యాసంస్థలు విలాసిల్లుతున్నదని, ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. తదుపరి ఆచంట ఎమ్మెల్యే పీతాని సత్యనారాయణ మాట్లాడుతూ పాలకొల్లు మండలంలో చాంబర్స్ ఎడ్యుకేషన్ సొసైటీలో కళాశాలలో సాంస్కృతికంగా, క్రీడా, విద్య, సేవాపరంగా ముందు వరుసలలో ఉన్నదని, అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానాలకు అనుగుణంగా విద్యార్థులు కాలానుగుణంగా మార్పు చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ కె. వి. ఆర్. నరసింహారావు అధ్యక్షత వహించగా కళాశాల సెక్రటరీ కె.వి. సీతారామరాజు , వై. ఎన్. కళాశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చిన్నమిల్లి సత్యనారాయణ , డాక్టర్ సి. ఎస్. ఎన్. కళాశాల, భీమవరం కరస్పాండెంట్ డాక్టర్ చి. డి. సత్యనారాయణ, గోదావరి గోబల్ యూనివర్సిటీ ఫౌండర్ మాజీ ఎమ్మెల్సీ శ్రీ చైతన్య రాజు , కళాశాల డోనర్స్ కంచర్ల రాజేష్ విశ్వనాథ్ రాజు, వేగేశ్న గంగరాజు , కళాశాల అడిషనల్ చైర్మన్ తటవర్తి కృష్ణమూర్తి , కళాశాల ట్రెజరర్ ప్రవీణ్ భాను , అకడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఏ. బి. ఎస్. మూర్తి , నందుల సీతారాములు , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే. ఎన్. వి. నరసింహారావు చేతుల మీదుగా కళాశాల చీఫ్ డోనర్స్ మరియు అభివృద్ధిలో కృషి చేసిన వారిని మెమొంటోళ్ళతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలపై రచించి ఆలపించిన కళాశాల గీతం మాజీ ప్రిన్సిపల్ సి. వి. వి. సత్యనారాయణమూర్తి ని సత్కరించినారు, మరియు ఈ గీతాన్ని ఆవిష్కరించుట జరిగినది. ఈ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు సభా ప్రాంగణాన్ని ముగ్ధులను చేసినవి.

## వివో ఏ కారపరిమితి సర్క్యులర్ రద్దు

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన యూనియన్

ప్రజాభూమి కుకునూరు




వివో ఏ ల మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ అభయాన్స్ లో పెడుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం పట్ల సిఐటియు హర్షం వ్యక్తం చేసిందని గత ఆరేళ్లగా సిఐటియు అనుబంధ సంఘమైన ఏపీ వెలుగు వివోఏ ఉద్యోగుల సంఘం చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని వివో ఏ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాషిని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్నాం సాయికిరణ్ హర్షం వ్యక్తం చేశారు బుధవారం నాడు స్థానిక సుందరయ్య భవన్ ప్రజా సంఘాల కార్యాలయంలో సన్నం వెంకటలక్ష్మి అధ్యక్షతన యూనియన్ అభినందనలు సభ నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా సుభాషిని సాయికిరణ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 2019లో ఈ సర్క్యులర్ తీసుకొచ్చిందని దీని రద్దు కోసం రాష్ట్రంలో మిలిటెంట్ పోరాటాల నిర్వహించామని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు మెడ మీద కత్తిలా వేలాడుతున్న కాల పరిమితి సర్క్యులర్ రద్దు కోసం మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ముట్టడితో సహా దశల వారి పోరాటాలు నిర్వహించామని తెలియజేశారు 2024 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సర్క్యులర్ను రద్దు చేస్తామని బహిరంగ ప్రకటన చేశారు పోరాటాలకు మద్దతునిచ్చి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సర్క్యులర్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన ఆమెని నిలబెట్టుకున్నారని తెలియజేశారు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వయంగా యూనియన్ రాష్ట్ర నాయకత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొండపల్లి శ్రీనివాసుని స్వయంగా కలిసి వినతి పత్రాలు అందించామని మా వినతిని నేడు నెరవేర్చారని అన్నారు సర్క్యులర్ రద్దు చేసినందుకు ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సభలో యూనియన్ కార్యదర్శి గ్రేసి మేడవపురమాదేవి మాధవి నాగలక్ష్మి రాజకు మారి కీర్తన దీప్తి యేసు కుమారి వెంకటలక్ష్మి గంగ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు

## అధికారుల తీరుతో ప్రభుత్వ ఆదాయానికి గండి

**-అక్రమంగా జామాయిలు నరికి తరలింపుతో లక్షల నష్టపోతున్న ప్రభుత్వం**

**- జామాయిల్ బాదులు తరలింపులో అటవీ శాఖ అధికారుల చేతివాటం అంటున్న స్థానికులు**

**-ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేయాలి**

ప్రజాభూమి, జీలుగుమిల్లి




జీలుగుమిల్లి పరిధిలోని అటవీ శాఖ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యంతో అడవిలోని జామాయిల్ బాదులు అక్రమంగా నరికి తరలించడం నిత్య కృత్యం అయిపోయింది. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి





పడుతుంది. అయినా అటవీ శాఖ అధికారులలో చలనం రావడం లేదు. అటవీ అధికారుల నిర్లక్ష్యంతోనే జామాయిల్ బాదులు అక్రమంగా తరలి పోతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అడవి చుట్టూరా కందకలు తీసి కొన్ని ప్రాంతాలలో మాత్రమే అడవులకు వెళ్లేందుకు దారి ఏర్పాటు చేశారు. అక్రమార్కులు జామాయిల్ బాదులను నరికి తరలించాలంటే ఆ మార్గాల నుంచి మాత్రమే రావలసి ఉంటుంది. అయినా ఎటువంటి బెరుకు భయమో లేకుండా జామాయిల్ బాదులను అక్రమంగా నరికి తరలిస్తున్నారు. అంటే అది ఇంటి దొంగల ప్రమేయమేనని పలువురు పేర్కొంటున్నారు. కాసులకు కక్కుర్తి పడి కాపలాగా ఉండాల్సిన సిబ్బంది చేతివాటంతో ఈ అక్రమ దందాకు తెరలేపారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీ ప్రాంతంలో పశువులు మేకలు మేపేందుకు వెళితే ఆంక్షలు విధించే అధికారులు సిబ్బంది అక్రమార్కులు గొడ్డలితో చెట్లు నరికి ట్రాక్టర్ పై వేసుకుని తరలిస్తుంటే చోద్యం చూస్తున్నారా అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడవి తమ పరిధిలోది కాబట్టి తామేం చేసిన చెల్లుబాటు అవుతుందనే ధరణిలో అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని అంటున్నారు. ఇంటిలో కట్టెల పొయ్యి వెలిగించుకునేందుకు ఎండిపోయిన పుల్లలు తెచ్చుకోవాలంటే పర్మిషన్ ఇవ్వని సిబ్బంది పెద్దపెద్ద జామాయిల్ బాదులను నరికి తరలిస్తుంటే పర్మిషన్ ఎలా ఇస్తున్నారు అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారు. అంటే ఒక ట్రాక్టర్ కు కనీసం 40 బాదులు తరలిస్తారని ఒక ట్రాక్టర్ను అడవి దాటిస్తే సుమారు 50 వేల వరకు జేబులోకి వచ్చి పడతాయి కాబట్టే కొందరు అధికారులు అక్రమ వ్యాపారానికి తెర లేపారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చుట్టూరా అడవి ఉండి పొయ్యిలోకి కట్టెలు తెచ్చుకోవాలన్న, పశువులు, గొర్రెలు, మేకలను మేపుకోవాలంటే ఎన్నో సివాట్లు పడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవికి రాజులం మేమే తామేం చేసినా అడిగే వారెవరు అనే అహంకారం ధరణిలో సిబ్బంది ఉంటారని వాపోతున్నారు. గ్రామంలోని రహదారి నుంచి సుమారు మూడు కిలోమీటర్ల లోపల ఉన్న అడవిలో బాదులను నరికి ట్రాక్టర్ పై తరలిస్తున్నారు అంటే అది ఆ సిబ్బంది ఇచ్చిన ధైర్యమే అంటున్నారు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని కొందరు అక్రమార్కులు తమ జేబులో వేసుకుంటున్నారని పేర్కొంటున్నారు. ఉన్నత అధికారులు జీలుగుమిల్లి కార్పొరేషన్ పరిధిలో ఉన్న జామాయిల్ అడవిని పరిశీలించి అక్రమంగా తరలింపుకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్ సిపిఐ మండల నాయకులు కొప్పుల నాగరాజు మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. అంతేకాకుండా ఆ ప్రాంతాల్లో ఉన్న రైతులు పశువులు మేపేందుకు అనుమతించని అధికారులు అక్రమార్కులకు ఎలా చేయూతనిస్తున్నారని ప్రశ్నించారు. సిబ్బంది నిర్లక్ష్యంతోనే జామాయిల్ ప్లాంటేషన్లో బాదులు తరలిస్తున్నారా అనే అనుమానం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతాల్లో ఉండే రైతులను ఎన్నో ఇబ్బందులు గురిచేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న అటవీ శాఖ అధికారులపై విచారణ చేసి బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానిపక్షంలో ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ అలాగే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని న్యాయం చేసేందుకు కృషి చేయనున్నట్లు వారి పేర్కొన్నారు. అడవి శాఖ సిబ్బంది తీరు వలన ఆ ప్రాంతంలో జీవించే వ్యక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి జామాయిల్ బాదులను అక్రమంగా తరలించిన వారిపై విచారణ చేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు తోట బాలు, రాగం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

**జరిగిన సంఘటనపై కార్పొరేషన్ రేంజ్ అధికారి వసంత కుమారి, డిపిఎం రెహమాన్ నీ వివరణ**

కోరగా జీలుగుమిల్లి పరిధిలోని బీట్ లో జామాయిల్ బాదులను అక్రమంగా నరికి తరలించడం వాస్తవమేనని సిబ్బంది తక్కువగా ఉండటంతో గమనించలేకపోయినట్లు తెలిపారు. అక్రమంగా తరలింపు చేపట్టిన వారిపై విచారణ చేసి సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్న కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## చికిత్స పొందుతున్న మృతి చెందిన వంశీ

ప్రజాభూమి, కామవరపుకోట

ఆడమిల్లి గ్రామంలో స్తంభం పై వైర్లు బాగు చేసే క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ పాస్ అవడంతో బోనాల వంశీ అనే యువకుడకు (21 )తీవ్ర గాయాలు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తడికెల్లిపూడి ఎస్సై చెన్నారావు చెప్పారు. ఇప్పటికే దీని పైన కేసు నమోదు చేశామని, విజయవాడ ప్రభుత్వాసుపత్రులు పంచినామని నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పచెప్పనట్లు చెప్పారు.

# ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

ఆదివారం , 12 అక్టోబర్, 2025


## సిఆర్పిఎఫ్ జవాన్ గంగాస్వామి విగ్రహావిష్కరణ

ప్రజా భూమి, గండేపల్లి



గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో మేడిబోయిన నూకరాజు అనంతలక్ష్మి కుమారుడు మేడిబోయిన గంగాస్వామి విగ్రహాష్కరణ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 42 బెటాలియన్ కమాండెంట్ ధర్మ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఆర్పిఎఫ్ 219 బెటాలియన్ కి చెందిన మేడిబోయిన గంగాస్వామి 2016 జనవరి 14 వ తేదీన స్వర్గస్తులయ్యారన్నారు.



గంగాస్వామి తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు, గ్రామ మిత్ర బృందం సహకారంతో ఉప్పలపాడు గ్రామపంచాయతీ వద్ద స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ విగ్రహావిష్కరణకు సహాయ సహకారాలు అందించిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి మరియు జనసేన నాయకులు సత్తి సోమరాజు,గంగ స్వామి సిఆర్పిఎఫ్ సహచరులతో వారు బెటాలియన్ కి చెందిన కమాండెంట్ చేతుల మీదగా విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. గంగాస్వామి జయంతి సందర్భంగా తల్లిదండ్రులు అతను విద్యనభ్యసించిన పాఠశాలకు మెరిట్ విద్యార్థుల ప్రోత్సాహం నిమిత్తం 10 వేల రూపాయల నగదు ను సొసైటీ బ్యాంకులో డిపాజిట్ చేసి,చెక్కును ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ దీపక్ కుమార్,డాక్టర్ నితిన్ ఝూల్డి,సబ్ ఇన్స్పెక్టర్ సి.వెంకన్న,224 బెటాలియన్ నరం శివ గణేష్,రైల్వే, సివిల్ పోలీసులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ పారా మిలటరీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి ప్రభాకర్, బొమ్మన రాజేశ్వరరావు బృందం,సిఆర్పిఎఫ్ బృందం,బిజెపి గండేపల్లి మండల పార్టీ అధ్యక్షులు తోరాటి వెంకన్న, రిటైర్డ్ ఎస్సై తమటం నాగేశ్వరరావు, సిరిదెళ్ల వీరన్న,సత్తి కృష్ణమూర్తి,కంటిపూడి సత్యనారాయణ,చావ సూరిబాబు,చావ నరసింహమూర్తి, సాదే నరేంద్ర,నూక తట్టు వెంకటరమణ,గ్రామ పెద్దలు,పోలీస్ సిబ్బంది,చైల్డ్హుడ్ ఫ్రెండ్స్, బంధువులు,తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రిపురం నుండి శబరిమలకు 1200 కిలోమీటర్లు( కాలినడక) పాదయాత్ర చేస్తున్న 50 మంది అయ్యప్పలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడులో పాదాలమ్మ తల్లిగుడి వద్ద నుండి అయ్యప్ప సన్నిధి కేరళ లోని శబరి మలై కి పాదయాత్ర గా బయలు దేరిన అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములు. సింహాద్రిపురం నుండి శబరిమాలకే బయలుదేరిన నందీశ్వరుడు స్వామిని సింహాద్రిపురం 50 మంది స్వాములు పాదాలమ్మ తల్లి గుడి వద్దకు స్వామియే శరణమయ్యప్ప అంటూ కాలినడకన చేరుకున్నారుగురు స్వామి కంద నానాజీ మీడియాతో మాట్లాడారు. సుమారు 1200 కిలోమీటర్లు స్వామియే శరణమయ్యప్ప నామ స్మరణ చేస్తూ కాలినడక తో స్వాములు పయనమయ్యారని స్వాములకు అవసరమైన సామాగ్రి ఫ్రూట్స్ అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. శబరి మలై కి ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం నుండి ఐదుగురు స్వాములు, పెద్దపాలెం గ్రామం కిర్లంపూడి మండలం సింహాద్రిపురం నుంచి ఇరువురు స్వాములు బయలు దేరారు అని కంద నానాజీ తెలిపారు. అందరి బంధువులం అయ్యప్ప సేవకులం ట్రస్ట్ ప్రెసిడెంట్ సోము శివప్రసాద్ సింహాద్రిపురం 50 మంది స్వాములు వమ్మింగ్ ప్రకాష్ గురు స్వామి పేకేటి శివ స్వామి జువ్వల వరాల స్వామి మరియు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు

## శ్రీ సత్య, సౌపర్నిక లను ఆశీర్వదించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

విశాఖపట్నం వాల్తేరు క్లబ్ లో ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మెట్ల రమణ బాబు తనయుడు శ్రీ సత్య వధువు సౌపర్నిక నిశ్చితార్థ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, స్నేహితులు, బంధువులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఈ వేడుకకి హాజరై, కాబోయే దంపతులను ఆశీర్వదించారు. కొత్త జంట శ్రీసత్య,సౌపర్నికల జీవితం ఆనందమయం, విజయవంత మయం గా ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాన నిఎమ్మెల్యేసత్య ప్రభ ఆకాంక్షించారు.

## 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయండి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలనీ, నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు తక్షణమే తొలగించాలని, అలాగే ఇప్పటివరకు మండల పరిధిలో ఎన్ని అక్రమ కట్టడాలు గుర్తించి ఉన్నారు, ఎన్నింటికి తొలగించి ఉన్నారు వాటికి సంబంధించిన వివరాలు సమాచార హక్కు చట్టం ప్రకారం తెలియజేయాలని, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను శనివారం మండల తహసీల్దార్ కార్యాలయం రేఖపల్లి నందు తహసీల్దార్ సరస్వతి ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ఏజెన్సీలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేసే అధికారులు కరువయ్యారని, రాజ్యాంగం ప్రత్యేక చట్టాలు ఏజెన్సీకి కల్పించినప్పటికీ ఏజెన్సీలో పనిచేసే రెవెన్యూ పంచాయతీ అధికారులు మాత్రం ఆదివాసీ ఏజెన్సీ చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేసారు. వి ర్ పురం ఏజెన్సీ లో ప్రభుత్వ, ఆర్ అండ్ బి స్థలాలు, రెవిన్యూ, పంచాయితీ స్థలాలు ఆక్రమాలకు గురౌతున్నా సంబందించిన అధికారులు మాత్రం చట్ట ప్రకారం చర్యలు తీసుకోకుండా నిమ్మకు నిరీత్తినట్లు వ్యవహారిస్తున్నారు అని మండి పడ్డారు. తక్షణమే నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలన్నీ తొలగించాలని, 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఏజెన్సీ చట్టాలు అమలు చేయనటువంటి అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ వి ఎస్ పి చింతూరు డివిజన్ అధ్యక్షులు కూర చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

## 100% ఉద్యోగాలు స్థానిక గిరిజనులకే ఇవ్వాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఆదివాసులంతా ఒక్కటై గిరిజన హక్కులు కాపాడుకుందాంమని, ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగాలు స్థానిక గిరిజనులకే ఇవ్వాలనీ ఆదివాసి నాయకపోడు సేవ సంఘం జిల్లా అధ్యక్షులు చిక్కాల బాలకృష్ణ (బాలు ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జి ఓ నంబర్ 3ని పునరుద్ధరణ చెయ్యాలని ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ అవకాశాలు స్థానిక గిరిజనులకు ఇవ్వాలని, ఈ నెల 13వ తేదీన చింతూరు ఐటిడిఏ ముట్టడి కార్యమానికి పిలుపునిచ్చిన ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులు ఈ యొక్క కార్యక్రమానికి ఆదివాసీ నాయకపోడు సేవ సంఘం మద్దతు తెలుపుతూ మండలంలోని రేఖపల్లి గ్రామంలో ఆదివాసీ నాయకపోడు సేవ సంఘం, మండల ఆదివాసీ నాయకపోడు సంఘం సభ్యులు గ్రామ పెద్దలతో ఆదివాసీ నాయకపోడు సేవ సంఘం జిల్లా అధ్యక్షులు చిక్కాల బాలకృష్ణ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిక్కాల బాలకృష్ణ మాట్లాడుతూ 13వ తారీఖున జరుగు ఐటిడిఎ ముట్టడి కార్యమాన్ని విజయవంతం చెయ్యాలని, 5 వ షెడ్యూల్ ఏరియాలో నూరు శాతం ఉద్యగా అవకాశాలు స్థానిక ఆదివాసీలకే ఇవ్వాలని,5వ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగంలో కల్పించిన హక్కులు చట్టాలు పటిష్టం గా అమలు చెయ్యాలని, ఏజెన్సీలో ఆదివాసులకు 100 శాంతం రిజర్వేషన్ కల్పిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చెయ్యాలని, మనల్ని పాలిస్తున్న ప్రభుత్వలు ఎన్నికల ముందు కళ్ళబొల్లి హామీలు ఇచ్చి గిరిజన హక్కులు కాపాడత మని చెప్పి అధికారం లోకి వచ్చాక గిరిజనులకు వారికీ ఇచ్చిన హామీలను వారు హక్కులను పట్టించుకోవటం లేదని, అటువంటి వారికి ఆదివాసులంతా ఒక్కటై సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బేతి సరయ్య, వెటకాని రాముడు, పిసా కమిటి అధ్యక్ష కార్యదర్శులు సారా పాండు రాజు, వెటకాని సూరిబాబు, బేతి తిరుపతి రావు, కొట్టి ముత్యాల రావు, వెటకాని మల్లయ్య, వీర్ల శ్రీనివాసరావు, చింతకాయల భవాని సెంకర్, బేతి సాయి, బేతి రాజు, గంగుల నాగేశ్వరావు బేతి సత్యనారాయణ, పట్టీల లక్సమాన్ రావు, పట్టీల కార్తీక్, జమిలి వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## జగ్గంపేటకు చేరుకున్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి కార్తీక మాస మహోత్సవాల ప్రచార రథం

**పోస్టర్ ఆవిష్కరించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్, అన్నవరం మాజీ బోర్డు సభ్యులు కొత్త కొండబాబు.**

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.




అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కార్తీక మహోత్సవాలు 2025 ప్రచార రథం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంతా ప్రచారం చేసుకుంటూ జగ్గంపేట చేరుకుంది. ఈ రథానికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, అన్నవరం దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఘన స్వాగతం పలికి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ అన్నవరం సత్యదేవుడి కార్తీక మాస మహోత్సవాలు ఈనెల 22వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు అంగరంగ వైభవంగా సాగుతాయని అక్టోబర్ 17వ తేదీ మహా నక్షత్రం శుక్రవారం నుండి నవంబర్ 13వ తేదీ వరకు సత్య దీక్ష మాల ధారణ ఆచరించవచ్చని అన్నారు. నవంబర్ రెండవ తేదీ కార్తీక శుద్ధ ద్వాదశి రోజున రాత్రి 7 గంటల నుండి చెప్పవచ్చు శ్రీ స్వామి అమ్మవార్లకు పంప సరోవరంలో నౌకా విహారయాత్ర నిర్వహించడం జరుగుతుందని నవంబర్ 5వ తేదీ బుధవారం గిరి ప్రదక్షణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాలలో భక్తజనం అందరూ పాల్గొని అన్నవరం సత్యదేవుడు కృపకు పాత్రులవుతారని కొండబాబు తెలియజేశారు.

## స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన కు సర్వం సిద్ధం

### ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.



కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో మూడు కోట్ల 49 లక్షల రూపాయలతో స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన మహోత్సవం అక్టోబర్ 12వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు భారీ మధ్య తరహా, చిన్న నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన మహోత్సవం జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. శనివారం సాయంత్రం మామిడాడలో శంకుస్థాపన చేసే ప్రాంతాన్ని జరుగుతున్న పనులనుఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇర్రిపాక, మామిడాడ, నరేంద్ర పట్నం, కాండ్రేగుల, గొల్లలగుంట, మర్రిపాక గ్రామాలకు సంబంధించిన 3500 ఎకరాల ఆయికట్టుకు సాగునీరు అందించేందుకు ఈ నీటి పారుదల పథకం ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారని అక్టోబర్ 12వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేసి ఈ ప్రాంత రైతులతో సభ నిర్వహిస్తామని అన్నారు.

## సాయినగర్ లో ఉన్న పరిశుద్ధ మందిరం లో ( 60 వ) డైమండ్ జూబ్లీ మహోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణం లోని దిబ్బలపాలెం సాయినగర్లో దేవుని పరిశుద్ధ మందిరంలో 60 వ డైమండ్ జూబ్లీ మహోత్సవాలను మందిర సంఘ కాపరి ఎస్. ఎలైజా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి దైవ సేవకుల సమక్షం లో ఘనంగా 60 సంవత్సరాల డైమండ్ జూబ్లీ మహోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ కాపరి ఎలైజా మాట్లాడుతూ దేవుని పరిశుద్ధ మందిరం వ్యవస్థాపకులు దివంగత జాకబ్ జాన్ స్థాపించి ఇప్పటికీ 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా డైమండ్ జూబ్లీ మహోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఆ రోజుల్లో తన తండ్రి జాకబ్ జాన్ కాలి నడకన లేకపోతే సైకిల్ తొక్కుకుంటూ ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లి (సుదూర ప్రాంతాలకు వెళ్లి) సువార్త చెప్పడం జరిగిందని అన్నారు. దేవుని రెండో రాక సువార్త విత్తనాలను ప్రతి ఒక్కరూ వ్యక్తి నూతన ఆత్మలను రక్షించి పరలోక రాజ్యాన్ని చేరేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచం ప్రస్తుతం అంత్య దినాలలో



ఉందని పాపం పెచ్చరేగిపోయి సాతాను పోకడలు ప్రతి ఒక్కరిని పట్టిపీడిస్తున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో నిజ దేవుడైన ఏసుక్రీస్తుని నమ్మి విశ్వసించి బాప్తీస్మం తీసుకొని రక్షణ భాగ్యం పొందాలన్నారు. మనకోసం మన పాపాల కోసం మన విముక్తి కోసం దేవుని కుమారుడైన ఏసుక్రీస్తు భూలోకానికి వచ్చి మనలను రక్షించేందుకే తన ప్రాణాలను విలువపై పెట్టి మృతి చెంది మూడవ రోజున సజీవంగా లేచి వేలాది మందికి దర్శనం ఇచ్చి తిరిగి పరలోకానికి వెళ్లారని ఆయన రెండో రాకడకు ప్రతి ఒక్కరూ సిద్ధపడి పరలోకంలో తమ కొరకు ప్రభువు ఏర్పాటు చేసిన స్థలములో ఉండేందుకు సిద్ధపడి ముక్తి కోసం ప్రయాస పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జాన్ పిన్ని, ఎస్.ఎలీషా,జాన్ విల్సన్,ప్రవీణ్ పాల్,పాల్ ప్రసాద్,ప్రభాకర్,అస్మాండ్, వసంత ప్రసాదరావు,అలమండ ప్రసాద్, కోరాడ ప్రసాద్,వాస పిలుఫ్ ,ప్రజా ప్రతినిధులు,దైవ సేవకులు పాల్గొన్నారు.

## దళితులమని చిన్నచూపా?



ప్రజాభూమి, వి.ఆర్.పురం,

మండల కేంద్రంలో మెయిన్ రోడ్డులో ప్రజలకు, వాహనదారులకు, రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు రోడ్డు దగ్గరగా రావడంతో ప్రజలు వాహనంపై వెళ్లే సందర్భంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరి బి.సి కాలనీలో ఉన్న సమస్యలు మెయిన్ రోడ్డులో లేవా? చిన్న వ్యాపారి, దళిత కుటుంబం అక్కడ అంత అవసరం కూడా లేదు! మరి పిచ్చుకపై బ్రహ్మాస్త్రంఅంటే ఇదేనేమో? అందులో దళితుల మీద ఏదిఏమైనా ఇంత అన్యాయం తగునా అని ఒక బాధిత దళిత కుటుంబం వాపోతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారిని వివరణ కోరగా డ్రైనేజీకి అడ్డంగా ఉందని ఉన్నత స్థాయి అధికారికి పిర్యాదు వస్తె ఇంకా మాదృష్టికి వస్తే చర్యలు తీసుకున్నామని తెలిపారు. డ్రైనేజీకి అడ్డంగా ఉంటే తీసివేశానని గురువారం కనీసం నోటీస్ కూడా ఇవ్వాకుండా కూల్చారని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తంచేశారు. మాకోడలికి ఆరోగ్యం బాగా లేకుంటే ఆసుపత్రికి వెళ్లానని మేము ఊర్లో లేనీ సమయంలో నా చిన్న దుకాణం కూల్చడం వెనుక అంతర్యం ఏంటనీ ఆ కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ఆర్%డ%బి మెయిన్ రోడ్డు కాదు! కనీసం జిల్లా పరిషత్ రోడ్డు కూడా కాదు. ట్రాఫిక్ సమస్యల లేవు వాహనాల రద్దీ అసలే లేదు. ఎందుకు కూల్చారో అర్థం కావడం లేదని వాపోయారు.

## పోరాడి కాలపరిమితి జీవో రద్దు చేసుకున్న యనిమేటర్లకు అభినందనలు

**జిల్లా గౌరవ అధ్యక్షురాలు బేబిరాణి**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ,



గత 15 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం వివోఏ యానిమేటర్ల మూడేళ్ల కాల పరిమితి జీవోను రద్దుకై పోరాడిన ప్రతి యానిమేటరుకు అభినందనలు తెలుపుతూ సిఐటియు జాతియు ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వివరాల్లోకి వెళితే యానిమేటర్లు మూడేళ్ళ సర్వీసు పూర్తి చేసుకోగానే తొలగించి, ఆ స్థానంలో మరొకరు నియమించాలని చెప్పే అన్యాయమైన ఆదేశాలను రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా కూటమి ప్రభుత్వం జీవోని రద్దుచేస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. అధికారులు, స్థానిక రాజకీయ నాయకులు పై ఆదేశాలను అడ్డుపెట్టుకుని యనిమేటర్లతో ఇప్పటి వరకు గొడ్డు చాకిరి చేయించుకుని కనీస మర్యాదకూడా ఇవ్వకుండా ఇష్టానుసారం తొలగింపులకు పాల్పడ్డారని, గత 15 ఏళ్ళు అధికారంలో ఉన్న ప్రభుత్వాలని ఇలాగే వ్యవహరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, యనిమేటర్లను ప్రభుత్వ 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, పొదుపు సంఘాల పని కాకుండా ఇతర పనులేవి యనిమేటర్ల చేత చేయించకూడనే పెండింగ్ డిమాండ్లపై పోరాటం కొనసాగిస్తామని ఆమె తెలిపారు. ఏపీ వెలుగు వివోఏ (యనిమేటర్ల) ఉద్యోగుల సంఘం (సిఐటియు అనుభందం) జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు గంగాభవాని, రత్నాభాయి, కోశాధికారి మేరీ, ఉపద్యక్షురాలు సత్య, కిర్లంపూడి మేరీ, సత్యవతి, దేవి, సుధా, సుశీల కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## లింగంపర్తి శ్రీ సీతారామస్వామి దేవస్థానం నూతన కమిటీ చైర్మన్ గా చిక్కాల శ్రీనివాస లక్ష్మణరావు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం, లింగంపర్తి గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానం నూతన పాలకవర్గ సభ్యులుగా శనివారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా శనివారం ప్రకటించారు. ఆలయ కమిటి చైర్మన్ గా చిక్కాల శ్రీనివాస లక్ష్మణరావు, వైస్ చైర్మన్ గా పెంటకోట పద్మరాణి నూతన కార్యవర్గ సభ్యులు గా కోట జానకి కీలు సత్యవేణి బుగతా సుగుణ పితాని మాధురి మెలిపాక నాగేంద్ర మద్దిల రాజేష్ ఉడతల వీరవెంకట రమణారావు వింజరపు సత్య రామ గోపాల్ అర్చకులు ( ఎక్స్ - ఆఫీసియో మెంబర్)ఎన్ డి ఏ కూటమి తరపున నియమించబడిన నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే సత్య ప్రభ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఓట్ చోర్ గద్ది చోడ్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్.షర్మిల రెడ్డి, అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు శతక.బుల్లిబాబు ఆదేశాల మేరకు ఓట్ చోర్ గడ్డి చోడ్ పోస్టర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండిమేని లీలాకృష్ణ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత దేశ ప్రతిపక్ష నేత, ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ బీజేపీ పార్టీ అక్రమంగా ఓటర్ల జాబితా నుంచి ఓటర్లను తొలగిస్తున్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఉద్యమించాలని, కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. దీనికి మద్దతుగా సెప్టెంబర్ 15 వ తేది నుండి అక్టోబర్ 15వ తేది వరకూ సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతుంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దీనిలో భాగం అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ, బీజేపీ పార్టీ యొక్క అక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కడుపు సత్యనారాయణ (క్రాంతి), స్యద్ సర్పరాజు, కుంజా రమేష్, మడకం జనయ్య, తెలం సాయి బాబు, కారం దేవరాజు, కుంజా గాంధీ, దుర్గరావు, మడకం ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

## బాలికల వసతిగృహంలో వైద్య పరీక్షలు



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బలో గల బీసీ బాలికల వసతి గృహంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) సిబ్బంది శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు... డయేరియా, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి రోగాల నివారణపై అవగాహన కల్పించారు. బాలికల్లో మాసికధర్మ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్య సమస్యలు గురించి సిబ్బంది బాలికలతో వివరణాత్మకంగా చర్చించారు. రక్తపూతల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సరస్వతమ్మ, సనావుల్లా, కావేరి, లలితమ్మ, అనురాధ, శివమ్మ, జయలక్ష్మి పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి,ధర్మవరం



ధర్మవరం పట్టణం పార్థసారథి నగరంలోని అభయాంజనేయ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు సాయి ప్రకాశ్ శర్మ అభయాంజనేయ స్వామికి ఆకు పూజ, సుగంధ ద్రవ్యాలు కలిగిన పుష్పాలతో అలంకరణ చేసి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభయాంజనేయ స్వామి దర్శించుకుని, వారి మొక్కలను తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## సబ్సిడీ శనగ విత్తన పంపిణీ

ప్రజాభూమి, ఆలూరు ప్రతినిధి(చిప్పగిరి):




మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో శనివారం రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసిన శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ మేరకు చిప్పగిరి రైతు సేవా కేంద్రానికి మంజూరైన 100 క్వింటాళ్ల శనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి సర్పం చు గోవిందరాజులు, టిడిపి ఎంపీటీసీ సభ్యురాలు రజని, కొండా రామాంజి, వెంకటేష్, ఏఈఓ రమాదేవి, ఎంపీఈఓ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురంకు చేరిన హంద్రీనీవా జలాలు

### -ప్రత్యేక పూజలు చేసిన టిడిపి నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎన్నో ఏళ్లుగా మండల ప్రజలు ఎదురుచూసిన హంద్రీనీవా జలాలు శనివారం హిందూపురం చేరాయి. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని హంద్రీనీవా జలాలను హిందూపురానికి రప్పించారు. హిందూపురం రూరల్ మండల పరిధిలోని కిరికెర పంచాయతీ అప్పలకుంట వద్ద నీరు విడుదల చేశారు. దీంతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు హెచ్.ఎన్. రాము ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నేతలు గంగా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎన్ రాము మాట్లాడుతూ, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ చూపడంతో కిరికెర పంచాయతీ అప్పలకుంట చెరువులో హంద్రీనీవా నీరు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమృద్ధిగా నీరు ప్రవహిస్తే భూగర్భ జలాలు పెరగడంతో పాటు పరిసర ప్రాంతాల్లో పంటలు సమృద్ధిగా పండుతాయని పేర్కొన్నారు. నీటి విడుదలకు కృషిచేసిన ఎమ్మెల్యే బాలకృష్ణకు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వైకాపా రాయలసీమ పర్యవేక్షకులు, మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. హిందూపురం పట్టణంలోని వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ ను వైకాపా నేత గుడ్డంపల్లి వేణురెడ్డి కట్ చేసి పెద్దిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవసేవేయే మాధవసేవగా భావించి ప్రజా సేవ కోసం పెద్దిరెడ్డి అంకితభావంతో నిరంతరం పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కంచి సముద్రంలో ఘనంగా వాల్మీకి జయంతి

### వాల్మీకుల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి

ప్రజాభూమి,లేపాక్షి



మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామంలో వాల్మీకి సోదరులు వాల్మీకి జయంతి ఉత్సవాలను శనివారం అంగరంగ వైభవంగా చేశారు. ఉదయం కంచి సముద్రంలో వాల్మీకి విగ్రహానికి అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఉపవాస దీక్షతో జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. ఇళ్ల నుండి ప్రత్యేకంగా అలంకరించిన జ్యోతులను వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చి వాల్మీకి కి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వాల్మీకి సోదరులు మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి పుట్టుకతో బోయ వాడైనా ఆ తరువాత మహర్షిగా మారి సంస్కృత రామాయణాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అన్నారు. అందరూ వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. రాజకీయ, సామాజిక, అధిక రంగాల్లో ఎదగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగరాజు, చంద్రశేఖర్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి, నాగలింగారెడ్డి, కొండూరు సర్పంచ్ సిద్ధార్థ, తిప్పారెడ్డి లతో పాటు పలువురు పాల్గొన్నారు. అదేవిధంగా వైకాపా నేతలు వేణు రెడ్డి, కన్వీనర్ నిసార్ అహ్మద్, వాల్మీకి లోకేష్, శ్రీనివాసరెడ్డి, నరేష్, ఆనంద్, వెంకటేష్, గోపాల్ తదితరులు వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కొండూరు వేణుగోపాలరెడ్డి, చోళ సముద్రం నారాయణస్వామి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం ద్వారా జిల్లాకు ఎంతో లబ్ధి: జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎంపీ అంబికా

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి



న్యూఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ (ఎన్.ఏ.ఎస్.సి) నుంచి శనివారం నిర్వహించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండిడికెవై) పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం లో భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నుంచి వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఏడిసిసి బ్యాంక్ చైర్ పర్సన్ ఎం.కేశవరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ ఎన్.వెంకటేష్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆర్డీటీ ఏకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ జి.నారాయణస్వామి, రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ నరేష్, బిజెపి పార్లమెంట్ ఇంచార్జ్ లలిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రైతులు ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామన్నారు. పాల ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, వ్యవసాయ రంగంలో నేడు ధనధాన్య కృషి యోజన, పప్పుధాన్యాల ఆత్మ నిర్భరత అనే రెండు పథకాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మొట్టమొదటిగా వెనుకబడిన అనంతపురం జిల్లాని ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన స్కీంకు ఎంపిక చేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. భారత దేశంలోనే అత్యంత అల్ప వర్షపాతం నమోదు కాబడే రెండవ జిల్లా అయిన ఈ జిల్లాకు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. వ్యవసాయానికి సంబంధించి మేలైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఎరువుల వాడకం, యాంత్రీకరణ ద్వారా ఉత్పాదక శక్తిని పెంచడం, పంట సాగుల ప్రోత్సాహం అందించడం పాడి, చేపల పెంపకంతో సమీకృత వ్యవసాయం చేసేలా చేయూత ఇవ్వడం కోల్డ్ స్టోరేజ్ లు, ప్యాకేజింగ్ గ్రేడింగ్ యూనిట్లు, వేర్ హౌజ్ ఏర్పాటు చేయడం, రైతులకు తక్కువ వడ్డీ కే స్వల్ప దీర్ఘకాలిక రుణాలు అందించే ప్రక్రియ మరింత సులభతరం కావటం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ప్రోత్సహించడం, డ్రిప్ ఇరిగేషన్ ను మరింత విస్తరించడం, చెరువులని, కుంటలని పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం అమలు వల్ల జిల్లా అభివృద్ధికి ఎంతో ఉపయోకరంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద దేశంలో 100 జిల్లాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించగా, అందులో అనంతపురం జిల్లాతోపాటు శ్రీ సత్యసాయి, అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య జిల్లాలు ఉన్నాయన్నారు. ఈ పథకం అమలుతో జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, పంట వైవిధ్యం పెరుగుదల, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, పంట అనంతర నిల్వ, విలువ జోడింపును పెంచడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేయడం లక్ష్యాలుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపి పిడి రఘునాథ రెడ్డి, డిసిఓ అరుణకుమారి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, డిఆర్డీఏ పిడి శైలజ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్, రెడ్స్ సంస్థ భానుజ, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### -ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్మన్ డివైఇఓ

ప్రజాభూమి,హిందూపురం,



ఇటీవల పదోన్నతి పొందిన మున్సిపల్ ఉపాధ్యాయులను , బదిలీపై వెళ్లిన, ఉపాధ్యాయులకు శనివారం ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది .స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, పెనుగొండ డివిజనల్ ఉప విద్యాధికారి జాన్ రెడ్డప్ప, మండల విద్యాశాఖ అధికారి గంగప్పలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . ఎంటిఎఫ్ వ్యవస్థాపకులు రాంప్రసాద్, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధగిరి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి జనార్ధన్ తదితర యూనియన్ నాయకుల కార్యవర్గం నేతృత్వంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డియి రమేష్ కుమార్ మాట్లాడుతూ , ఉపాధ్యాయ వృత్తికి మించినది ఏదీ లేదు అన్నారు. ఎంత ఉన్నత పదవి పొందిన, రాజకీయాలలో ఏ స్థాయికి ఎదిగినా, గురువే కారణం అన్నారు. అలాంటి గురువు స్థానాన్ని మీకు లభించడం గర్వ కారణం అన్నారు . తాను ఇదే ఎంజీఎం పాఠశాలలో ఒకప్పటి విద్యార్థిని అని , ఇదే పాఠశాలలో ఈరోజు తాను ముఖ్య అతిథిగా గురువల సన్మాన కార్యక్రమానికి హాజరు కావడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. డివిజనల్ ఉప విద్యాధికారి జాన్ రెడ్డప్ప మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ఇటు విద్యాభివృద్ధికి, అటు సామాజిక సంక్షేమానికి పాటుపడాలన్నారు. గురుతర బాధ్యతలను గుర్తెరిగి వ్యవహరించాలన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సతీష్ కుమార్, మున్సిపల్ ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు చంద్రనాయక్, బాలకృష్ణ, వాల్మీకి నగేష్ తదితరులు పాల్గొన్నారు

## బాలయేసు లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని బాలయేసు డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ జియావుల్లా ఖాన్ గాఅధ్యక్షత జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, బాలయేసు విద్యాసంస్థల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శౌరిరెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు అధ్యాపకులు చెప్పే విషయాలను శ్రద్ధగా విని పట్టుదల, క్రమశిక్షణతో భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, మంచి నిర్ణయాలు తీసుకొని ముందుకెళితే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. వ్యసనాలకు బానిసలు కాకుండా బాగా చదువుకుని తల్లిదండ్రులకు, గురువులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కంచి సముద్రంలో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ

### 6 లక్షలు వెచ్చించిన టిడిపి నేత నాగరాజు.

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామంలో సిండికేట్ బ్యాంక్ ముందు డ్రైనేజీ తో పాటు సిసి రహదారి నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నేత నాగరాజు, టిడిపి మండల కన్వీనర్ అఖిలాష్,స్థానిక నాయకులు శనివారమప్ప తదితరులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ రహదారి చాలా రోజులుగా గుంతల మయమై పాదచారులకు ఇబ్బందికరంగా ఉండేది. విషయాన్ని స్థానిక నాయకులు టిడిపి నేత నాగరాజు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన డ్రైనేజీ,సీసీ రోడ్డు నిర్మాణానికి ఆరు లక్షల రూపాయల సొంత నిధులను వెచ్చిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి అనుగుణంగా ఆరు లక్షల రూపాయలను వెచ్చించి శనివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంచి సముద్రం పంచాయతీ పరిధిలో ఇప్పటికే పలు ఆలయాల నిర్మాణాలకు లక్షలాది రూపాయలను వెచ్చించడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులకు కూడా నిధులు వెచ్చించానన్నారు. పంచాయతీ అభివృద్ధికి మరింత నిధులను వెచ్చిస్తానని ఆయన గ్రామస్తులకు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీ రామిరెడ్డి, తిప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సూపర్వైజర్ జయమ్మకు సిడిపిఓ గా పదోన్నతి

### సిడిపిఓ ను సత్కరించిన పులమతి అంగన్వాడీలు.

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని కంచి సముద్రం ఐ సి డి ఎస్ సెక్టార్లో సూపర్వైజర్ గా పని చేస్తున్న జయమ్మకు సిడిపిఓగా పదోన్నతి లభించింది. పలు సంవత్సరాలుగా లేపాక్షి మండలంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గా పని చేస్తున్న జయమ్మ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో పలుమార్పులు తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో పులమతి గ్రామంలో శనివారం సిడిపిఓ గా పదోన్నతి పై వెళుతున్న జయమ్మును అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు సత్కరించారు. ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీలు విద్యార్థులకు తొలి గురువులన్నారు. చిన్నారులను ఆదరించి పాఠశాలకు పంపాల్సిన బాధ్యత అంగన్వాడీల పై ఉందన్నారు. అదేవిధంగా గర్భవతులు, బాలింతల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో పులమతి పంచాయితీ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## ఉమ్మడి అనంత జిల్లాకు ధన, ధాన్య యోగం

### గోనుగుంట్ల భూషణ్ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ఉమ్మడి అనంతపురం జిల్లా

ప్రజాభూమి, ముదిగుబ్బ



వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాకు వ్యవసాయ ఉత్పత్తులు పెంచడానికి అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం భూషణ్ విలేఖరులతో మాట్లాడుతూ... ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనకు దేశవ్యాప్తంగా వంద జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో కరువు కాటకాలకు నిలయమైన అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు స్థానం కల్పించిన భారత ప్రధాని నరేంద్రమోడీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ సర్పంచుల సంఘం నుండి ధన్యవాదములు తెలియజేశారు. పంట మార్పిడి, బహు పంటల ప్రోత్సాహం, మేలైన విత్తనాలను అందుబాటులోకి తేవడం యాంత్రికరణ తో దిగుబడి పెంచుట, పాడి, చేపలు, పొట్టేలు, మేకలు, ఆధునికంగా శీతల గిడ్డంగులు, ప్యాకేజింగ్ గ్రేడింగ్ ఆధునీకరణ, గ్రౌండ్ వాటర్ పెంపొందించుట, చెరువులు, కుంటలు, చెక్ డ్యాములు ఆధునీకరణ, రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు తక్కువ వడ్డీకి ఇచ్చేకి అవకాశం ఉందని గోనుగుంట్ల భూషణ్ తెలియజేశారు.

## ఏజిటియుపిఎస్ఎస్ అనంత జిల్లా నూతన అధ్యక్షుడిగా చిగిచెర్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా పెరవలి రమేష్

### - రాష్ట్ర కార్యవర్గంలోకి తాజా మాజీ అధ్యక్షుడు జీ. నరసింహుడు

ప్రజాభూమి, అనంతపురము



అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం-ఆంధ్రప్రదేశ్ (ఏజిటియుపిఎస్ఎస్-ఏపీ) అనంతపురం జిల్లా శాఖ నూతన అధ్యక్షులుగా చిగిచెర్ల నాగరాజు(టీచర్)ను, ప్రధాన కార్యదర్శిగా పెరవలి రమేష్(టీచర్)ను రాష్ట్ర నాయకత్వం నియమించింది. శనివారం అనంతపురంలోని విజయనగర కాలేజ్ ఆఫ్ లా అండ్ పిజి కోర్సెస్ ప్రాంగణంలోని సెమినార్ హాల్లో ఏర్పాటు చేసిన "గాండ్ల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమం అనంతరం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు వాకాటి హరికృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గిరి శ్రీనివాస్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేడికుర్తి రెడ్డి రమేష్ సంయుక్తంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ప్రకటించారు. అలాగే, ఇప్పటివరకు అనంత జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరించిన జి.నరసింహుడు(టీచర్)ను రాష్ట్ర కార్యవర్గానికి తీసుకున్నారు. వీరితో పాటు ఏజిటియుపిఎస్-ఎస్ అనంత జిల్లా కార్యవర్గంలోకి ఆదిశేష(టీచర్)ను తీసుకుంటూ ఏకగ్రీవంగా జిల్లా కార్యవర్గంలో తీర్మానించారు.

అలాగే జేఏసీ కార్యవర్గంలోకి ముత్యాల ఆదినారాయణను తీసుకునేలా నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి కాలసముద్రం విజయలక్ష్మి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే పురుషోత్తమ కుమార్ (కేపీ.కుమార్), జిల్లా కోశాధికారి సూర్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శులు బసవరాజు, మల్లికార్జున, మహిళ ప్రతినిధులు కాలసముద్రం రత్నమ్మ, బచ్చల శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

ఆదివారం , 12 అక్టోబర్, 2025


## ట్రిబుల్ గోల్డ్ మెడలిస్ట్ కి సత్కారం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని స్వర్గీయ బొంపెమ్ హరినాథ్, ఉపాధ్యాయురాలు గోటూరు.ఉషారాణి ల కుమారుడు బొంపెమ్ ప్రణీత్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్ సి యూ) మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ లో మానవ శాస్త్రం విభాగం లో 3 గోల్డ్ మెడల్ లు సాధించి రికార్డు నెలకొల్పిన ప్రణీత్ ని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు బృందం పుష్ప గుచ్ఛం, దుశ్యాలు వాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రణీత్ ని ఆదర్శం గా తీసుకుని విద్యార్థి దశ నుండే తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కృషి చేసి, తల్లిదండ్రులకు, గురువులకు,పుట్టిన ఊరికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, సభ్యులు సురేష్, రాజు, రాజా పాల్గొన్నారు.

## టిడిపి పట్టణ అధ్యక్షుడిగా వేమకుమార్

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె టిటిడి పట్టణ అధ్యక్షుడిగా నామా వేమకుమార్ ను టిడిపి అధిష్టానం ఎకగ్రీవంగా నియమించింది. స్థానిక పట్టణంలోని సంఘం వీధికి చెందిన నామా వేమకుమార్ గత ఎన్నికల్లో టిడిపి పార్టీ కోసం కష్టపడి పని చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్ని కార్యకర్తలను ప్రోత్సాహించడం జరిగింది. టిడిపి అధిష్టానం ఇటివల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో నామా వేమకుమార్ ను వేంపల్లె పట్టణ అధ్యక్షుడిగా నియామకం చేస్తూ టిడిపి పార్టీ అధిష్టానం నుండి ఆదేశాలు వచ్చాయి. తనపై నమ్మకం ఉంచి టిడిపి అధిష్టానం ఇచ్చిన పదవికి వన్నే తెస్తానని పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కి, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు అన్నారు. అందరి సహకారంతో పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు. ప్రతి టిడిపి కార్యకర్త పార్టీ అదేశించిన కార్యక్రమాల్లో పాల్గొన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని వేమకుమార్ కోరారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- ఎస్సై. తిరుపాల్ నాయక్




ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై. తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. శనివారం స్థానిక పట్టణంలోని కడప రోడ్డు, తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. మద్యం సేవించి నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై భాస్కర్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీనాథ్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శతజయంతి విజయదశమి ఉత్సవాలు విజయవంతం చేయండి

### రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపం లో ఉన్న శ్రీ సరస్వతి విద్యా మందిరంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శత జయంతి విజయదశమి ఉత్సవాలను విజయవం తం చేయాలని హిందూబంధు,మిత్రులకు ఆహ్వా నం పలుకుతూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమా లకు ముఖ్య అతిథులుగా యమ్. దినేష్ కుమార్,ప్రదాన కార్యదర్శి శ్రీ సరస్వతి విద్యామందిరంవక్త మహేష్,జిల్లా ప్రచారక్, ఖండ కార్యవాహ సర్వేశ్వర్ రెడ్డి, తదితరులు హాజరవుతా రని తెలిపారు. వివరాలకు భాస్కర్ బాబు – 9676 317779, సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ సభ్యులు మాట్లాడుతూదేశవ్యాప్తంగా గత 100 సంవత్సరాలుగా 81వేల శాఖల ద్వారా లక్షలాదిమందిని దేశభక్తి, క్రమశిక్షణ గల వ్యక్తులు గా ఆర్ఎస్ఎస్ ఆర్ ఎస్ ఎస్ తీర్చిదిద్దుతున్నది. మన హిందూ సమాజం అనేక వందల సంవత్సరా లుగా ఎదురు చూస్తున్న అయోధ్య రామాలయ నిర్మాణంలో అయోధ్య రామ పూజిత అక్షితలను ఇంటింటికి చేర్చడంలో సంఘ కార్యకర్తల కృషి మరువలేనిది అన్నారు.సంఘం స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్ సంఘ చాలక్ ఆర్ ఎస్ ఎస్ చీఫ్ ఇచ్చిన పిలుపును అందుకొని చిట్టచివరి గ్రామంలో కూడా హిందూ ధర్మం కోసం – దేశం కోసం పనిచేసే హిందువులను కలపడం కోసం ప్రతి గ్రామం ప్రతి బస్తీలో ఉన్న ఇంటింటికీ సంఘ్ ను పరిచయం చేయాలనే యోజనతో శతాబ్ది కార్యక్రమాలు నిర్వహించబడు తున్నాయి. దానిలో భాగంగా ఈ విజయదశమికి మన ఉప మండలం బస్తీలో జరిపే విజయదశమి ఉత్సవంలో మనమందరం గణవేష్ ధరించి ( పొడవు చేతుల తెల్లచొక్కా, ఖాకీ రంగు ప్యాంటు బెల్టు,టోపీ, నల్ల బూట్లు) పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాము అన్నారు.

## యువతను దైవ మార్గంలో నడిపేందుకే ఇస్తిమాలు ఏర్పాటు:

## క్వారీ అబ్దుల్ సుభాన్

### పేదలకు దానధర్మాలు చేయడం ద్వారా అల్లా అనుగ్రహాన్ని పొందవచ్చు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సమాజంలోని యువతను మంచి మార్గంలో నడిపించేందుకు, ప్రజలను దైవజ్ఞానానికి, అల్లా మార్గానికి చేరుస్తూ జీవితానికి సార్ధకతను కల్పించేందుకు జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మధురా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఇస్తిమా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయుర్వేద వైద్యులు, మద్రస్ నిర్వాహకులు క్వారీ అబ్దుల్ సుభాన్ తెలిపారు శనివారం నాడు ఒంటిమిట్ట మండలం, మలకాటుపల్లి సమీపంలోని మదరసాలలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, “ఇస్తిమాలు యువతకు సన్మార్గాన్ని చాటిచెప్పే విధంగా ఉంటాయి. ప్రవక్త మహమ్మద్ (స.అ) బోధనలు, అల్లా సందేశాల ద్వారా జీవన పాఠాలు అందజేసేందుకు ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాం,” అని పేర్కొన్నారు ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ పింఛన్ పొందని వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు ఆర్థిక సహాయంతో పాటు ఉచిత మందులు అందజేశారు. శరీరారోగ్యం తోపాటు ఆత్మీయారోగ్యానికి దోహదపడేలా ఈ సేవా కార్యక్రమాలు సాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు “పేదలకు దానధర్మాలు చేయడం వల్ల అల్లా అనుగ్రహం ప్రసాదించబడుతుంది. ఇది కేవలం సేవే కాదు, దైవభక్తికి నిదర్శనంగా ఉండే ప్రయత్నం,” అని క్వారీ అబ్దుల్ సుభాన్ అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మసీదు ఇమామ్‌లు,మౌజన్‌లు పాల్గొన్నారు.సమాజం పట్ల బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలలో భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

## తొండూరు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి తొండూరు:



ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న జరుపుకునే అంతర్జాతీయ బాలికల దినోత్సవంను తొండూరు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడి ఎస్ సూపర్వైజర్ రవణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య పాల్గొని విద్యార్థులకు బాలికల హక్కులు, సాధికారత మరియు సమాజంలో బాలికల పాత్రపై వివరంగా వివరించారు. బాలికలు సురక్షితంగా, ఆరోగ్యంగా, సమాన అవకాశాలతో అభ్యసించగలిగే విధంగా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ లక్ష్యంగా అని పేర్కొన్నారురవణమ్మ సూపర్వైజర్ మాట్లాడుతూ, “ఇలాంటి కార్యక్రమాలు బాలికల సాధికారత, మహిళల సమానత్వ హక్కులు, విద్యలో మరింత ఆకర్షణ కల్పించడంలో, సమాజంలో స్త్రీలకు గౌరవం మరియు అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి” అని పేర్కొన్నారు.హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య మాట్లాడుతూ, “ప్రతి బాలికకు సమాన అవకాశాలు ఉండాలి. ప్రతి బాలిక సురక్షితంగా, ఆరోగ్యంగా, బలమైన వ్యక్తిత్వంతో ఎదగడం అత్యంత అవసరం. ఇలాంటి కార్యక్రమాలు బాలికలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి” అని చెప్పారు.కార్యక్రమంలో ఐసిడి ఎస్ సూపర్వైజర్లు మాబున్ని, వసంతకుమారి, ఎఎన్ఎమ్ నాగేశ్వరి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, ఉపాధ్యాయులు, అంగవాడి టీచర్లు సుజాత, తేజలు పాల్గొన్నారు. విద్యార్థులు, గేయాలు, కవితలు, డ్యాన్స్, డ్రామా వంటి కార్యక్రమాల ద్వారా సందేశాలను వ్యక్తం చేశారు.

## “పురం” అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి

-ప్రభుత్వాసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తాం


-రైతులకు గిట్టుబాటు ధర అందించే బాధ్యత నాదే.

-ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించినట్లు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ తో కలిసి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, వైద్యులు, ఆరోగ్య సిబ్బందితో ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్.అండ్.బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ తో కలిసి బాలకృష్ణ ఏపీఐఐసి, రెవెన్యూ అధికారులతో మలుగూరు, చలివెందల పొలాలకు సంబంధించి జరుగుతున్న భూ సేకరణ పైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి బాలకృష్ణ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రి గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆసుపత్రి సమగ్ర అభివృద్ధికి తాము కృషి చేస్తామన్నారు. రోగులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి, పూర్వ వైభవాన్ని తీసుకువస్తామన్నారు. ముఖ్యంగా వైద్యులు, ప్రత్యేక వైద్య నిపుణులతో పాటు సిబ్బంది కొరత వేధిస్తోందని, త్వరలో భర్తీ అయ్యే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఎలక్ట్రికల్, శానిటేషన్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించామన్నారు. మార్చురీ గది శిథిలావస్థలో ఉందని, రూ.79 లక్షలతో నూతన మార్చురీ గదిని నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. తాత్కాలికంగా వసతులు కల్పించడంతోపాటు ఫ్రీజర్ ఏర్పాటుకు అభివృద్ధి కమిటీలు ఆమోదం తీసుకున్నామన్నారు. పెథాలజీ విభాగంలో ప్రపంచ స్థాయి పరికరాలు ఉన్నాయని, రక్త భాగాల పరికరాలను సైతం అందుబాటులోకి తీసుకొని వచ్చి ప్లాస్మా థెరపీ అందుబాటులోకి తీసుకు వచ్చి రెఫర్ల సంఖ్యను తగ్గిస్తామన్నారు. స్కానింగ్, సిటీ స్కానింగ్ అందుబాటులో లేదని రోగులకు అసౌకర్యం కలుగకుండా పట్టణంలోని గురుస్కాన్ లో నిర్వహించే విధంగా ఎం.ఓ.యూ చేసుకోవడం జరిగిందనన్నారు. త్వరలో రేడియాలజిస్ట్ నియమించి స్కానింగ్ తో పాటు సిటీ స్కాన్ సేవలను సైతం అందుబాటులోకి తెస్తామన్నారు. మూడు నెలల్లో ఆసుపత్రి లో పూర్తిస్థాయిలో మార్పులు తీసుకు వస్తామన్నారు. పారిశ్రామిక అభివృద్ధి కోసమే భూసేకరణ హిందూపురం నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, ఇందులో భాగంగా ఈ ప్రాంతంలో ఏరో స్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్ పరిశ్రమలు ఈ ప్రాంతంలో వస్తాయన్నారు. వీటితోపాటు మరిన్ని పరిశ్రమలను తీసుకొచ్చి స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఎంతో దూర దృష్టితో ఈ ప్రాంతంలో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు మంచి ధర ఇచ్చే బాధ్యత తమదేనని తెలిపారు. భూ వివాదాలు ఉంటే బయటపడతాయని గ్రామసభ ఏర్పాటు చేసి అభ్యంతరాలను స్వీకరించామన్నారు. మంచి మార్కెట్ ధరను నిర్ణయించి, మార్కెట్ ధర కన్నా అదనంగా రైతులకు భూ పరిహారమిచ్చి భూసేకరణ చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో పెనుకొండ సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్, తహసిల్దార్ వెంకటేష్, ఏపీఐఐసీ జెడ్ ఎం, డి సి హెచ్ ఎస్, ఆసుపత్రి మెడికల్ సూపరిటెండెంట్ అన్నపూర్ణ, ఇతర అధికారులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు



ప్రజా భూమి ఒంటిమిట్ట

కడప–చెన్నై జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు కండక్టర్‌కు గాయాలయ్యాయి. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల వివరాల మేరకు ు పులివెందుల డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు కడప నుండి తిరుపతి వెళ్తుండగా, ఒంటిమిట్ట రామాలయం దాటి కొద్ది దూరంలో ఉన్న వీరాంజనేయ స్వామి గుడి సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయే ప్రయత్నంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయి, రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుకవైపు నుంచి ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో బస్సు కండక్టర్ యంగముని (62)కి చెయ్యి విరిగినట్లు సమాచారం. గాయపడిన ఆయనను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదృష్టవశాత్తు బస్సులో 90 మంది ప్రయాణికులు ఉన్నప్పటికీ ప్రయాణికులకు ఎలాంటి ప్రాణాపాయం సంభవించలేదు ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకున్నట్టు, ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఘటనకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోంది అని అన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే రైతుల పాలిట శాపం అవుతుందా ?

### అన్నం పెట్టే రైతన్న పొలానికి దారెటు !

### రైతుల గోడు పట్టించుకునే నాధుడే లేడా



ప్రజాభూమి,పులివెందుల

దేశానికి వెన్నెముక రైతన్న అని చెప్పుకునే మన దేశంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, బాధలు అన్నీ, ఇన్నీ కావు. ఒక్కొక్కసారి పండించిన పంట కు మద్దతు ధర ఉండకపోవడంతో కష్టాలు, మరొక సారి ప్రకృతి విలయతాండవంతో పండించిన పంటలు చేతికందక పోవడంతో ఎన్నో బాధలు. ఇదిలా ఉంటే గ్రీన్ ఫీల్డ్ హైవే రాకతో పొలం వద్దకు పోవాలంటే దారి లేక సతమవుత మవుతున్న రైతున్నల గోడు వర్ణనాతీతంగా మారింది. కేంద్ర ప్రభుత్వం బెంగళూరు నుంచి విజయవాడకు గ్రీన్ఫీల్డ్ హైవే నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దాదాపు 50 శాతం పనులు కూడా పూర్తి అయ్యా యి.అయితే గ్రీన్ ఫీల్డ్ హైవే కి భూములు ఇవ్వాలని అధికారులు రైతులను ఒప్పించి మీకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకుంటామని చెప్పి, రహదారి పనులు మొదల య్యాక రోడ్డుకు ఇరువైపులా రైతులు పొలాలకు వెళ్లాలంటే దారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. పండించిన పంటను తీసుకెళ్లడానికి దారి లేక అయోమయ స్థితిలో పడుతున్నారు. జాతీయ రహదారుల కోసం కన్నతల్లితో సమానంగా చూసుకున్నటువంటి భూమిని త్యాగం చేసి ఎందరికో దారి చూపించిన రైతన్నకు తన తోటలోకి వెళ్లే దారి లేక దిక్కు లేక అధికారుల వెంబడికాళ్లరిగేలా తిరిగినా ప్రయోజ నం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు, నాయకులు కలగజేసుకొని రైతులకు వారి పొలాల్లో కి వెళ్లేందుకు దారి చూపించి రైతుల కన్నీరు తుడవాలని రహదారికి ఇరువైపులా పొలాలు ఉన్న వేముల మండల రైతులు కోరుతున్నారు.

## కంటి జబ్బులపై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కంటికి సంబంధించిన జబ్బుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ట్రినిటీ సర్వీసెస్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ కుమార్ రాజా, కార్యదర్శి ఉషారాణిలు సూచించారు. శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల అవరణలో సంబంధిత సంస్థ ఆధ్వర్యంలో 126వ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన శంకర్ కంటి అనుపత్రి వైద్యులు యశస్వి, నేహాలు కంటి జబ్బులతో బాధపడుతున్న బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా 625 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 189 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వీరందరికీ బెంగుళూరులోని శంకర్ నేత్రాలయలో ఉచితంగా అపరేషన్లు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు, కంటి అద్దాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ. కంటి జబ్బులు వచ్చిన వెంటనే వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి తగిన చికిత్సలు చేయించుకోవాలన్నారు. మానవ శరీరంలో కంటి భాగం ఎంతో సున్నితమైందన్నారు. ఇందులో భాగంగా కంటి జబ్బులపై సూచనలు అందజేశారు. అనంతరం గత నెల శస్త్ర చికిత్సలను చేసిన వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. కంటి వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు జీఆర్ రమేష్, కల్లూరు ప్రభులు అహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో వాలంటీర్ నరసింహమూర్తి, రహమతుల్లా, క్యాంప్ ఇన్చార్జ్ శివ ప్రకాష్, శంకర్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ తప్పనిసరి..

ప్రజా భూమి తొండూరు:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ఉపాధి కూలీలు తమ ఈకేవైసీని తక్షణమే పూర్తి చేసుకోవాలని ఎపివో లావణ్య సూచించారు. ఈ మేరకు, ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతి కూలీ అవసరమైన పత్రాలను సమర్పించి, ఈకేవైసీని పూర్తి చేసుకోవాలని ఎపివో హెచ్చరించారు.తొండూరు మండలంలో మొత్తం 7,139 మంది ఉపాధి కూలీలు ఉన్నారు. ఇప్పటివరకు కేవలం 3,239 మంది మాత్రమే తమ ఈకేవైసీని పూర్తి చేశారని పేర్కొన్నారు. మిగిలిన కూలీలు నవంబర్ 1వ తేదీకి ముందుగా ఫీల్డ్ అసిస్టెంట్‌ల వద్దకు వెళ్లి ఈకేవైసీని పూర్తి చేయాల్సిందిగా ఎపివో సూచించారు.సంబంధిత అధికారులు కూడా, ఈకేవైసీని పూర్తిచేసిన కూలీలకే వేతనాలు జమచేయబడతాయని ప్రత్యేకంగా హెచ్చరించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

ఆదివారం 12, అక్టోబర్ 2025

# బాల సదన్ విద్యార్థులకు బ్యాగులు, పలసరుకులు పంపిణీ

## నేషనల్ చిల్డ్రన్స్ డే సందర్భంగా..ముఖ్య అతిథిగా పాల్గొన్న కోట సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్





ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలంలోని కోట పట్టణంలో బాలసదన్ లో చదువుతున్న 30 మంది విద్యార్థులకు నేషనల్ చిల్డ్రన్స్ డే సందర్భంగా పెళ్లకూరు మండలం చెంబడిపాలెం గ్రామానికి చెందిన సూళ్లూరు చిరంజీవి మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి బంధుమిత్రులు పురిని నాగభూషణం, పురిని శ్రీనివాసులు, దాతృతంతో కోట సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు పండ్లు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురిని నాగభూషం, పురిని శ్రీనివాసులుతో పాటు పురిని శ్రీకాంత్, పురిని కిరణ్, కట్టా సుబ్రహ్మణ్యం, మరియు బాలసదనం సిబ్బంది అనురాధ, జయలక్ష్మి, నాగమని, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు...

# యువజన అధ్యక్షులను సన్మానించిన మాజీ బోర్డు సభ్యులు



ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

వైఎస్ఆర్సిపి పట్టణ విభాగ యువజన అధ్యక్షులైన మల్లెంబాకం మునికృష్ణారెడ్డిని శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు ప్రకాశం పంతులు తన అనుచరులతో శనివారం శాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లెంబాకం మునికృష్ణారెడ్డి మాట్లాడుతూ..యువత అంతా కలిసికట్టుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించాలని మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి గెలుపులో మన మందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాకు ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి మా గురువర్యులైన మాజీ ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుకి నన్ను ఇంతగా ఆదరిస్తున్న పార్టీలకు అతీతంగా ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి వారి అమూల్యమైన సలహాలను అందిస్తూ ప్రేమానురాగాలు చూపిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, వెంకటరమణ, మురళి తదితరులు పాల్గొన్నారు...

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన బొజ్జల బృందమ్మ



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

తొట్టంబేడు మండలం సాంబయ్యపాలెం గ్రామనికి చెందిన ఆదిలక్ష్మి అనారోగ్య కారణంతో హాస్పిటల్ నందు చికిత్స పొందగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,03,653/– రూపాయల చెక్కును ఇంటికి వెళ్లి అందించిన బొజ్జల బృందమ్మ, ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు మునిరాజా నాయుడు, జయచంద్ర నాయుడు, కమల్ కుమార్, మల్లీశ్వరి, వెంకట్ రెడ్డి, ముని చంద్ర, బాలాజీ తదితరులు పాల్గొన్నారు...

# తిరుపతి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా వైవి.రమణయ్య





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన బాలాజీ స్కూల్ కరస్పాండెంట్ వై.వెంకట రమణయ్యను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరు జిల్లా గంగపట్నం చాముండేశ్వరి ఆలయ ఆవరణలో ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కోర్నా వెంకట నారాయణ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులుగా వైవి.రమణయ్య నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వై.వెంకట రమణయ్య ముదిరాజ్ మాట్లాడుతూ..తనను నమ్మి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులకు మరియు రాష్ట్ర అధ్యక్షులకు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అన్ని వర్గాలను సమీకరిస్తూ రాజకీయాలకు అతీతంగా నియమ నిబంధనలు పాటిస్తూ జాతి సమగ్రతకు సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు తన వంతు సహాయ సహకారాన్ని అందిస్తానని తెలిపారు. వెంకట రమణయ్య తిరుపతి జిల్లా అధ్యక్షులుగా నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు...

# డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

డప్పు కళాకారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఏపీ డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శనివారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ప్రాచీన కళ అయిన డప్పు పట్ల పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని వెంకటయ్య వాపోయారు. వయోపరిమితి తగ్గింపు, పెన్షన్లు, యూనీఫామ్, గుర్తింపు కార్డులు, డప్పు పరికరాల మంజూరులో ఏళ్ల తరబడి మీనమేషాలు లెక్కిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వంలో కదలిక రాకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, సహాయ కార్యదర్శి అరుణాచలం, రఘు, సురేష్, అక్బర్ బాషా, వెంకటముని, గురవయ్య, గోవిందస్వామి, నారాయణ తదితరులు పాల్గొన్నారు...




# జన విజ్ఞాన వేదిక కార్యవర్గ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల శ్రీకాళహస్తి నందు జెవివి జిల్లా అధ్యక్షులు వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ 18వ తేదీన మండల పట్టణ స్థాయిలో చెకుమికి టాలెంట్ టెస్ట్ నవంబర్ ఒకటో తేదీన జిల్లా స్థాయిలో నవంబర్ 23వ తేదీన మరియు రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 12,13,14 తేదీలలో నిర్వహించబడునని తెలియజేశారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రవేట్ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కమిషనర్ ఉత్తర్వులు ప్రకారం 8,9,10 తరగతి విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడానికి పాఠశాల స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది. పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించి ఎనిమిది తొమ్మిది పది తరగతులలో ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చినటువంటి విద్యార్థులను మండల స్థాయి నిర్వహించబడును చెకుముకి టాలెంట్ టెస్ట్ కు పంపవలసిందిగా తెలియజేశారు. ఈ సమావేశంలో మండల స్థాయి కమిటీలు డివిజన్ స్థాయి కమిటీలు యూత్ కమిటీలు ఏఐపిఎస్ఎన్ యూత్ సమ్మేట్ 2025 నిర్వహణ గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రెడ్డప్ప, ఉపాధ్యక్షులు చెంచయ్య, చెంగయ్య, రఫీ, కోబాకు సుబ్రహ్మణ్యం, రామ్మూర్తి,



డి.సుబ్రహ్మణ్యం, చంద్ర రావు, సుబ్బరామయ్య, మణి, ఊహ సంపత్, జయ చంద్ర, కుప్ప స్వామి, మరియు గూడూరు సూళ్లూరుపేట మండలాలకు సంబంధించిన కార్యకర్తలు పాల్గొన్నారు...

# సిఎంఆర్. ఏకో - కంపెనీని సందర్శించిన సిఐటియు నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి – ఏర్పేడు

అల్యూమినియం కంపెనీలో నిన్న జరిగిన అగ్ని ప్రమాదాన్ని సిఐటియు నాయకులు సందర్శించడం జరిగింది. కార్మికులను అడిగి ప్రమాదం జరిగిన తీరును వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పేడు సిఐటియూ అధ్యక్షులు షేక్ కరీముల్లా మాట్లాడుతూ..అగ్ని ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందని కార్మికులు వివరించినట్టు తెలిసిందని కార్మికులకు ఎలాంటి నష్టం జరగకపోవడం సంతోషకరమైన విషయమే అయినా ఈ మధ్య కాలంలో ఏర్పేడు మండలంలో వివిధ పరిశ్రమలు తరచూ అగ్ని ప్రమాదాలు జరగడం అనుమానాలకు తావిస్తుందని ఆయా కంపెనీలు కష్టాలు ఉన్నాయని ప్రభుత్వానికి జీఎస్టీలు ఎగ్గొట్టి వేరే వారికి విక్రయించి టేక్ ఓవర్ల పేరుతో పేర్లు మార్చి కంపెనీలే నడుపుతున్నారని ఈ కార్యక్రమాల వల్ల కార్మికులకు నష్టం వాటిల్లుతుందని ప్రభుత్వ అధికారులు హెచ్చరించారు. తరచూ పరిశ్రమలో అగ్ని ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ మెజర్స్ తప్పనిసరిగా పాటించాలని ఫైర్ అధికారులు కార్మికులకు ఫైట్ ట్రైనింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం జరిగితే సిఐటియు చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏర్పేడు మండల కార్యదర్శి రాంబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య. వెంకటాద్రి. రేణిగుంట సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి హరినాథ్, తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రాపురం

అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం మండలం కుప్పం బాదూరు గ్రామంలోని చంద్రగిరి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ నందు బాలిక దినోత్సవం నిర్వహించారు కుప్పం బాదురు సెక్టర్అంగన్వాడి సూపర్వైజర్ రేవతి మాట్లాడుతూ ఆడపిల్ల లందరిని ఆడపిల్ల అని తెలిసిన వెంటనే అబార్షన్ చేయించడం చట్టరీత్యా నేరమన్నారు. పుట్టిన ఆడ పిల్లలందరు చదువు కోవాలి. ఆత్మ రక్షణతో ఎదగాలని, ఆడపిల్లలు అన్ని రంగాలలో ఎదగాలని, దృఢ సంకల్పంతో మగవారికి దీటుగా ఆడవారు అన్ని రంగాలలో ఎదుగుతున్నారని, రుతుక్రమ సమయంలో మనోవేదనకు గురికాకుండా దూరంగా ఉండాలని, సమాజం పై అవగాహనతో ముందుకు సాగాలని తెలియజేశారు. ఆరోగ్యంగా శారీరక పరిశుభ్రతతో అన్ని సందర్భాలలో దృఢ సంకల్పంతో స్త్రీ శక్తిగా ఎదగాలని, బాల్యవివాహాలను నిర్మూలించాలని, వేధింపులకు గురి అయినప్పుడు చట్టాలను తెలుసుకొని మంచి పద్ధతులు ఎంచుకోవాలని అవగాహన కల్పించారు. బాలికలతో కలిసి అంగన్వాడి సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు.



# శ్రీ శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు





ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతఃకాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రోక్తంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమం చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన వితరణ చేశారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం

## -డిఎన్ వెంకటేశ్వర్లు



ప్రజా భూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రెండవ శనివారము మండలంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు అన్నిటిని పరిశీలించి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించడమైనది. ఈ ఆదేశాలు అనుసారము బుచ్చినాయుడు కండిగ మండలంలోని బిసి బాలుర వసతి గృహం, ఎస్సీ బాలుర వసతి గృహము, మరియు బాలికల వసతి గృహాన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది అందరూ సందర్శించి వంటశాల, మల విసర్జనశాల, మూత్రశాల పరిసరాలను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం అయినది. ప్రతి శుక్రవారం నిల్వ ఉన్న నీటిని పూర్తిగా ఖాళీ చేసి మరల పట్టుకొని ఫ్రైడే డ్రైడే పాటించవలసినదిగా త్రాగు నీటిని వేడి చేసి చల్లార్చి పిల్లలకు ఇవ్వవలసినదిగా తెలపడం అయినది. కూరగాయలు, ఆకుకూరలు మొదలగు వాటిని శుభ్రంగా కడిగి వంట చేయవలసినదిగా తెలపడం అయినది, కుళ్ళిన కాయగూరలు గానీ పగిలిన గుడ్లు గాని లీకేజీ ఆయన పాలు గాని పురుగులు పట్టిన బియ్యం గాని పప్పు గాని వాడకూడదని తెలిపారు. వంట వండేవారు పరిశుభ్రంగా ఉండాలని వండిన తరువాత వాటి పై మూతలు భద్రపరిచి ఉంచుకోవాలని తెలిపారు. పిల్లలకు శారీరక పరిశుభ్రత చేతులు శుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత ఆహార పరిశుభ్రత మొదలగు వాటి పై అవగాహన కల్పించడమైనది ఆడ పిల్లలకు రుతుస్రావ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేయడమైనది. పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

### - ముఖ్యఅతిథిగా సత్యవేడు వైసిపి నియోజకవర్గం ఇంచార్జ్ నూకతోటి రాజేష్





ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొణతనేని మణినాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్సీపి మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 73వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూకతోటి రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అంటే పార్టీ కార్యకర్తలుకు కొండంత అండ అని సత్యవేడు నియోజకవర్గానికి మా పెద్దాయన ఒక దిక్సూచని అలాంటి మా పెద్దాయన నిండు నూరేళు చల్లగా ఉండాలని ఆ దేవదేవుని కోరుచున్నామని తెలిపారు. అలాగే మా యువనేత మిథున్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఖండిస్తున్నామని తెలిపారు. అనంతరం అభిమానులు పెద్ద సంఖ్యలో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం, పేదలకు అన్నదానం, వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు యువనేతలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటటౌన్

నాయుడుపేటలోని మాజి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య క్యాంపు కార్యాలయంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిరసిస్తూ వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమ పోస్టర్ ను సూళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ పరిశీలకు బీరేంద్ర వర్మ పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేద రోగులు, పేద విద్యార్థుల కోసం 17 మెడికల్ కళాశాలలను వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొస్తే అందులో 10 కళాశాల అమ్ముకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విమర్శించారు. వైఎస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు దశలవారీగా వివిధ కార్యక్రమాలు చేపడతామని.... ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమాన్ని సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రారంభించామని అన్నారు. అక్టోబర్ 11వ తేదీ నుంచి నవంబర్ 22వ తేదీ వరకు రచ్చబండ కార్యక్రమం, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని... అలాగే నవంబర్ 12 వ తారీఖున జిల్లా కేంద్రాలలో ప్రజలు, ప్రజా సంఘాలు, మేధావులు, విద్యార్థులతో కలిసి భారీ స్థాయిలో ర్యాలీలు నిర్వహిస్తామని నవంబర్ 24వ తేదీన జిల్లా కేంద్రాల నుంచి పార్టీ కార్యాలయానికి కోటి సంతకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని అని తెలిపారు.ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుల తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైయస్సార్సీపీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి, వైయస్సార్సీపీ సూళ్లూరుపేట మండల అధ్యక్షులు, సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయుడుపేట మండల అధ్యక్షుడు ఒట్టూరి కిషోర్ యాదవ్, దొరవారిసత్రం మండల వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు మునుస్వామి నాయుడు, వైఎస్ఆర్సీపీ ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ రెడ్డి, వైయస్సార్సీపి తడ మండల అధ్యక్షులు





ఆర్ముగం, వైయస్సార్సీపీ సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కొరుగొండ్ల ధనలక్ష్మి, ఓజిలి ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి, పెళ్లకూరు జడ్పీటిసి సన్నం ప్రిస్కిల్లా, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు మెంబర్లు, వైయస్సార్సీపి అనుబంధ విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గం అభివృద్దే లక్ష్యం - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం





### - టిటిడి కళ్యాణ మండపం, అన్న క్యాంటీన్ పనులు పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే కోనేటి ఆది స్పష్టం చేశారు. శనివారం మధ్యాహ్నం సత్యవేడలో నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ టిటిడి కళ్యాణ మండపం పనులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని దాసుకుప్పం బైపాస్ రోడ్డు, టీపీ కోట రోడ్డు తో పాటు పెండింగ్లో ఉన్న పలు వంతెనలు, అరణియార్, కాలంగి ప్రాజెక్టుల ఆధునికీకరణ, కైలాస నాథ కోన పర్యాటక అభివృద్ధి, పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు వంటి పనులు చేపట్టడానికి సాయశక్తుల కృషి చేస్తానన్నారు. అలాగే నిర్మాణంలో ఉన్న అరణియార్ పర్యాటక అభివృద్ధి, టిటిడి కళ్యాణ మండపం, అన్నా క్యాంటీన్, ద్వారకా నగర్ వంతెన నిర్మాణం పనులు వేగవంతం చేసేందుకు కృషి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. వీటితో పాటు నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. తనకు ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజల మధ్య ఉండి వారికి సేవ చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, ఆయకట్ట సంఘం చైర్మన్ పద్దు రాజు, అధికారులు, కూటమి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటన పై ఖండించిన హెూంశాఖ మంత్రి అనిత

ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం, దేవలంపేటలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటన పై సంఘీభావం తెలిపేందుకు దేవళం పేటకు చేరుకున్న రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనితకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు డాక్టర్ థామస్, మురళీ మోహన్, మడకశిర , ఎమ్మెస్ రాజు, సూళ్లూరుపేట నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యే గాంధీ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సి ఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, గంగాధర నెల్లూరు తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో హెూం శాఖ మంత్రి అనిత, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు డాక్టర్ థామస్, మురళీ మోహన్ మాట్లాడుతూ దేన్నైనా అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడంలో వైకాపాకు సాటి ఎవరూ లేరని దుయ్యబట్టారు. అందరివాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని.., ప్రపంచ మేధావిగా ప్రఖ్యాతిగాంచిన ఆ మహనీయుని విగ్రహానికి నిప్పు పెట్టి. రాజకీయం చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులను తప్పుదారి పట్టించి, రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారన్నారు.జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తతో వ్యవహరించి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేసు ను చేధించిందని పోలీసుశాఖను అభినందించారు. ప్రభుత్వం పట్ల పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక , ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దళితుల ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు.రాజకీయ ముసుగులో కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టాలని వారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనా దక్షతలో విద్రోహ చర్యలకు పాల్పడే వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని వారు హెచ్చరించారు.





## బట్ల కనుపూరులో శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### -బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న ఓజిలి ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధిఓజిలి :-

తిరుపతి జిల్లా ఓజిలి మండలంలో బట్ల కనుపూరు పంచాయతీలో హరిజన వాడలో శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఓజిలి ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గ్రామోత్సవం విద్యుత్ దీపాల అలంకరణతో బాణాసంచా కాల్పులతో వేద పండితులు నడుమ గ్రామోత్సవం జరిగింది ఈ సందర్భంగా గడ్డం అరుణ రెడ్డి మాట్లాడుతూ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఈ బట్ల కనుపూరు గ్రామ ప్రజలకే కాకుండా మండలంలో ఉన్న ప్రజలందరికీ స్వామివారు మంచి చేయాలని అందరూ సుఖసంతోషాలతో ఉండి స్వామివారు ఆశీర్వాదాలు ఉండాలని ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారని అన్నారు ఈ కార్యక్రమంలో గున్నం రెడ్డి జయరాం రెడ్డి నాగయ్య సునీల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## మునిశేఖర్ కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల నివాళులు..!



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ల పల్లి పంచాయతీ ఎస్.వి. నగర్ కు చెందిన ఎస్వీయూ ఉద్యోగి గుండ్రాతి మునిశేఖర్ ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, తిరుపతి రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు కొత్త పాటి మునీశ్వర రెడ్డి సర్పంచ్ జోగి మోహన్ లు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ముని శేఖర్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ సంతాపం వ్యక్తం చేశారు.

## వాత్సవ పార్థివదేహానికి నివాళులర్పించిన పులివర్తి వినీల్



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి,లి

చంద్రగిరి మండలం పరిధిలోని కొటాల పంచాయతీ కొటాల గ్రామానికి చెందిన యువకుడు వాత్సవ తిరుపతిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ వారితో కలసి స్వగ్రామం కొటాల వచ్చి వాత్సవ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

వరదయ్యపాలెం మండలం పాండురు పంచాయతీలో వెలసిన కోదండ రామస్వామి ఆలయంలో పేరటసి నెల నాలుగవ శనివారం సందర్భంగా వెంకటేశ్వర స్వామి కల్యాణ మహెూత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలం ఆదిమూలం పాల్గొన్నారు. ఉదయం 10.30 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, రిటైర్ట్ ఎస్ఈ పరంధామ రెడ్డి మరియు గ్రామస్థులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు ఆలయ సాంప్రదాయ పద్ధతిలో మర్యాదలు చేశారు. స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు...

## శ్రీ కళ్యాణ వెంకన్నకు 9 లక్షలు విలువచేసే అభిషేక సింహాసనం బహుకరణ...!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీనివాస మంగాపురంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి బెంగుళూరు వాస్తవ్యులు మదన్ మోహన్ రెడ్డి, యువజ్యోతి దంపతులు9లక్షలువిలువ చేసే అభిషేక సింహాసనాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలో వెలసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకానికి ఉపయోగించే సింహాసనాన్ని అందజేయాలని సంకల్పంతో ,పెరటాసి మాసం చివరి శనివారం సందర్భంగా శ్రీ కళ్యాణ వెంకన్న కు రాగి,బంగారు లేజర్ పూతతో తయారుచేసిన సింహాసనాన్నిపూజలు చేసి ఆలయ ప్రత్యేక శ్రేణి అధికారిణి వరలక్ష్మికి అందజేశామన్నారు.దాతలు తెలిపిన వివరాల ప్రకారం, ఈ అభిషేక సింహాసనం రూ. 9 లక్షల వ్యయంతో తయారు చేయించారని తెలిపారు. అనంతరం ఆలయ అధికారులు దాతల కుటుంబానికి శ్రీ కళ్యాణ వెంకన్న ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి అప్పలాయగుంట

తిరుపతి జిల్లా వడమాలపేట మండలం అప్పలాయగుంట గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతి తిరుమల దేవస్థానం కు చెందిన ఆలయమైన శ్రీ దేవీ భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తమిళ పెరటాసి నాల్గవ శనివారం సాయంత్రం శ్రీ దేవీ భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి వైభవంగా గ్రామోత్సవం జరిగినది. శనివారం సాయంత్రం శ్రీ దేవీ భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారిని అలంకార మండపంలో బంగారు తిరుచ్చి వాహనానంపై అధిరోహించి స్వామి అమ్మవార్ల కు నైవేద్యం సమర్పించిన తరువాత వివిధ రకాలుగా హారతులు ఇచ్చారు. అనంతరం అప్పలాయగుంట గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటి వద్ద మహిళలు కర్పూర హారతులు ఇచ్చి తమ మొక్కును తీర్చుకున్నారు.

# అక్రమాలకు అడ్డాగా మారిన జూ పార్క్

## -ఎఫ్ఆర్ఓ అక్రమాలపై దర్యాప్తు కొరకు విజ్ఞప్తి

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి క్రైమ్ రిపోర్టర్

తిరుపతి శ్రీ వెంకటేశ్వర జూలాజికల్ పార్క్ (జూపార్క్)లో ఇటీవల కాలంలో అవినీతి, అక్రమాలు, నిర్వీర్యమైన పరిపాలనకు నిలయంగా మారిందని పలువురు యాత్రికులు, సిబ్బంది సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, జూలో పనిచేస్తున్న అడవి సంరక్షణ అధికారి (ఎఫ్ఆర్ఓ) జగదీష్ చంద్ర ప్రసాద్ వ్యవహార శైలి పట్ల తీవ్రమైన ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. ఇతని నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగం, అక్రమ సంపాదనల వల్ల జూ పరిపాలన పూర్తిగా క్రమరహితంగా మారిందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. మాజీ సిబ్బంది సమాచారం ప్రకారం, గత కొద్ది నెలలుగా జూలో అనేక జంతువులు చనిపోయాయి. కేవలం కొన్ని రోజుల క్రితం జరిగిన జాగ్వార్ మరణం కూడా అధికార నిర్లక్ష్యానికి నిదర్శనమని చెబుతున్నారు. రోజూ మధ్యాహ్నం వరకు మాత్రమే కార్యాలయంలో ఉంటూ, సాయంత్రం వరకు తన విధులు నిర్వర్తించకపోవడం, ఉద్యోగులను అవమానించడం వంటి అంశాలు తరచుగా జరుగుతున్నాయని సమాచారం. జగదీష్ చంద్ర ప్రసాద్ గతంలో సస్పెండ్ అయ్యారని, వాటికి సంబంధించిన కేసులు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని తన సోదరుడు లాయర్ సహాయంతో వాటిని ప్రారంభ దశలోనే ఉంచుతున్నారని అనేక రకాల వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఆ కేసుల్లో ఉన్న అధికారులను బెదిరించి, బ్లాక్‌మెయిల్ చేస్తూ తిరిగి ఉద్యోగంలో చేరి, మరిన్ని అక్రమాలు కొనసాగిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. జూలో ప్రభుత్వ సామాగ్రిని అక్రమంగా తన ఇంటికి తరలించి, జూ నిధులను దుర్వినియోగం చేసి, సుమారు రూ.25 లక్షల మేర తన ఇంటి అభివృద్ధికి ఖర్చు చేశాడని అనేక ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, గతంలో ఎర్రచందనం రవాణా కేసుల్లో కూడా ఆయన సస్పెండ్ అయ్యాడని విశ్వసనీయ వర్గాలు తెలుపుతున్నాయి. ఇదే కాకుండా, ఇతని ఇంటి వద్ద ప్రభుత్వ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు కూడా అనేక ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం అతను వాడుతున్న జూ వాహనం సంబంధించి ఎటువంటి అధికారిక రికార్డులు లేకపోవడం, పై అధికారుల అనుమతి లేకుండా దాన్ని ఉపయోగించడం కూడా దర్యాప్తుకు లోనవుతోంది. ఈ అక్రమాలన్నింటిపై ఉన్నతాధికారులు తక్షణం ప్రత్యేక దర్యాప్తు కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పరిశీలన జరిగితే మరిన్ని అవినీతి, అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని సమచారం. ఆయన చేసే అవినీతికి అంతం లేదని అతని వల్ల జంతువులే కాక, మనుషులు సైతం



ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇలాంటి అధికారి సంరక్షణలో జంతువులు ఎలా సంరక్షణలో ఉంటాయని పలువురు విమర్శకులు చర్చించుకుంటున్నారు. ఈయన అవినీతికి అంతం లేదా? లేక పై అధికారులకు కనిపించినట్టు వ్యవహరిస్తునరా? అన్న సందేహం లేకపోలేదు ఇకనైనా ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని జంతువుల సంరక్షణ కోసం ఈ అధికారిని విధుల నుంచి తొలగించి మూగజీవాలను కాపాడాలని జంతు ప్రేమికులు, యాత్రికులు, ప్రజలు కోరుకుంటున్నారు. అధికారుల చలనం ఎలా ఉంటుందో వేచి చూడాలి..?

# కేవిబి పురం ఘనంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

### మాజీ జెడ్పిటిసి డేవిడ్ నేతృత్వంలో ఘన నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం

వైసిపి అగ్రనేత మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కే వి బి పురం మండల కేంద్రంలో శనివారం సాయంత్రం వైసీపీ దళితనేత జడ్పిటిసి బందిలి డేవిడ్ నేతృత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పెద్దిరెడ్డి బ్యానర్లతో నింపి భారీ కేక్ కట్ చేశారు ముందుగా భారీ ఎత్తున పెద్దిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నేతలు దశరధరామిరెడ్డి సాంస్కృతిక విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు శాస్త్రి రాజు ఎంపీటీసీ అయ్యప్ప రెడ్డి,ఆరువేల, షణ్ముగం,రాజ, భాష, అనిల్, బోస్, సంతోష్, సామేలు, రాబిన్, వరప్రసాద్, విజయ్, గుణ, తదితరులు పాల్గొన్నారు.

# కొట్టాల కు చెందిన వచ్చవ్ (22) రోడ్డు ప్రమాదంలో మృతి..!

### మృతి చెందిన వచ్చవ్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పులివర్తి వినీల్ ..



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: చంద్రగిరి మండలం పరిధి లోని కొటాల పంచాయతీ, కొటాల గ్రామానికి చెందిన వచ్చవ్(22)రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం, స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ స్థానిక నాయకులతో కలసి వచ్చవ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి ఎఫెక్ట్..

- ట్రాన్స్‌ఫార్మర్ సమస్యపై విద్యుత్ శాఖ కదలిక
- ఏఈ స్పందన ... ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిష్కారం హామీ
- మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి చర్యలు చేపట్టనున్న అధికారులు




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి పట్టణం లో ముత్యాలమ్మ గుడి వీధిలో ట్రాన్స్‌ఫార్మర్ స్థానం మార్పుపై ఇటీవల ప్రజాభూమి ప్రచురితమైన వార్తకు అధికారులు వెంటనే స్పందించారు. విద్యుత్ శాఖ ఏఈ చరవాణి ద్వారా ప్రజాభూమి ప్రతినిధితో మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. కానీ కొందరు వ్యక్తులు అడ్డుపడుతున్నారు. సందులో పెట్టమని ఒత్తిడి చేస్తున్నారు అని తెలిపారు. ఏఈ వివరాల ప్రకారం, మున్సిపల్ కమిషనర్‌తో సమన్వయం జరిపి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పరిణామంపై స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యను వెలుగులోకి తెచ్చినందుకు, వెంటనే స్పందన రాబట్టిన ప్రజాభూమి పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

# పిచ్చాటూరులో ఘనంగా పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి 74వ జన్మదినోత్సవ వేడుకలు పిచ్చాటూరు మండలంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కె.వి. చలపతి రాజు ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన డిజిటల్ స్కాన్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి వైస్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, రామచంద్రయ్య, తొప్పయ్య, సూరిబాబు రెడ్డి, పరందామనాయుడు, ఆరుముగం రెడ్డి, చెంచు బాబు, రమేష్, నగేష్ రాజు, వెంకటేష్, అయ్యప్ప, మైకేల్, వాసు రెడ్డి, రాఘవరెడ్డి, కరుణామూర్తి, విశ్వనాథం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ ఆక్రమలలలో కేసు నమోదు

- వానెల్లూరు అడవి భూముల వెబ్లాండ్ నమోదులో 16 మంది నిందితులపై కేసు నమోదు
- సమావేశంలో సత్యవేడు సిఐ మురళి నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు: తిరుపతి జిల్లా సత్యవేడు మండలం వానెల్లూరు గ్రామంలో 300 ఎకరాల అడవి భూములకు సంబంధించి రెవెన్యూ వెబ్లాండ్లో అక్రమ నమోదులో 16 మంది నిందితులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళినాయుడు పేర్కొన్నారు. శనివారం పోలీసు సర్కిల్ కార్యాలయంలో దీనిపై సత్యవేడు తహసిల్దారు రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసు వివరాలను ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ మురళినాయుడు మాట్లాడుతూ వానెల్లూరు గ్రామంలో సర్వే నెంబరు 197లో 287.64 ఎకరాలు తంబి అలియాస్ రాజ పెళ్లై పేరుపై ఉన్నట్లు రెవెన్యూ ఎస్ఎల్ఆర్ రికార్డులో ఉందన్నారు. తదుపరి ఈ భూమి నాలుగు సబ్ డివిజన్లుగా విభజించి ఇందులో 197/1 లో 252.16 ఎకరాలు1972లో గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అడవి భూములుగా ప్రకటించారన్నారు. అయితే ఇదే సర్వే నంబర్ భూములను 197/1 ఏ నుంచి ఎఫ్ వరకు చెన్నైకి చెందిన ఆరు మంది పేర్లపై 2024 జూన్ 12వ తేదీన రెవెన్యూ వెబ్ల్యాండ్లో నమోదు చేయడం జరిగింది అన్నారు. ఈ భూముల నమోదులో రెవిన్యూ సిబ్బంది అతి తెలివి ప్రదర్శించి సాదా బైనామ ద్వారా అప్పటికే మల్లీశ్వరి పేరుతో ఉన్న సర్వే నెంబరు 186-2 ఏ2, హనుమంతు బాతమ్మ పేరుతో సర్వే నెంబరు 138/2 కు సంబంధించిన వెబ్లాండ్ తెరచి నమోదు చేశారన్నారు. అయితే ఈ ప్రక్రియలో అప్పటి తహసిల్దార్ రామాంజనేయులు వేలి ముద్రలు వేస్తేనే వెబ్ల్యాండ్లో నమోదు అవుతుందన్నారు. అప్పటి తహసిల్దారు రామాంజనేయులు 2024 ఫిబ్రవరి 7వ తేదీ నుంచి జూలై 27వ తేదీ వరకు ఇక్కడ పనిచేశారన్నారు. పైగా అప్పటి కన్నావరం సచివాలయ వీఆర్వో భార్గవ్, ఆయన సతీమణి తేజస్వి,అప్పటి సచివాలయ సిబ్బంది పూర్ణచందు నాయుడు ఆధార్ కార్డులతో పట్టాదార్ పాస్ పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకోవడంతో పాటు లేని భూములను రికార్డులతో విక్రయించడానికి చెన్నైకి చెందిన ఆరు మంది పక్క స్కెచ్ కూడా వేశారన్నారు. ఈ సమాచారం రెవెన్యూ అధికారులకు అందడంతో ప్రస్తుత తహసిల్దారు రాజశేఖర్ దీనిపై దృష్టి సారించి ఉన్నతాధికారుల కు తెలియజేశారన్నారు. పైగా అడవి భూములు వెబ్ల్యాండ్లో నమోదైన వారిలో తమిళనాడుకు చెందిన శ్రీధరన్,అమృత వర్షిని, నవీన రాజ్ కన్న,అనురాధ జైకుమార్,లతజయ్ కుమార్, ఆశాసురేష్ ఉన్నట్లు ఆయన వివరించారు. దీంతోపాటు ఆశ సురేష్ పేరుతో సర్వే నంబర్ 200/1 లో 49.88 ఎకరాలు వెబ్ల్యాండ్లో నమోదయినట్లు పేర్కొన్నారు. ఎటువంటి ఆధార్ కార్డులు,రికార్డులు ఏవి లేకుండా వెబ్ ల్యాండ్లో అడవి భూములను నమోదు చేయడం జరిగింది అన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి 6 మంది అధికారులపై మిగిలిన వారు ప్రైవేట్ వ్యక్తులపై 120/ బి, 420,466,467 ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్టు ఆయన వివరించారు. అటవీ భూముల సంబంధించి రెవెన్యూ, అటవీ క్షేత్ర అధికారుల ఉమ్మడి సర్వే కూడా చేయించడం జరుగుతుందన్నారు. సర్వే నెంబరు 197/1 లోని అడవి భూములు యధా స్థితిలో ఉండగా ఇదే సర్వే నంబర్ను ఆరు సబ్ డివిజన్లుగా ఇతరుల భూ ఖాతాలోకి వెళ్లి నమోదు చేశారన్నారు. దీనిపై లోతైన దర్యాప్తు జరిపి అసలైన సూత్రధారులు ఎవరో నిగ్గు తేల్చడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ రామస్వామి, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుచానూరులో ట్రాఫిక్ అస్తవ్యస్తం

### -వెంటనే స్పందించి ట్రాఫిక్ క్లియర్ చేసిన తిరుచానూరు పోలీసులు



ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు శనివారం కారణంగా సాయంత్రం ఆరున్నర గంటల నుంచి ఏడున్నర గంటల వరకు తిరుచానూరులో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. హోటల్ టబూన్ నుంచి తిరుచానూరు ప్రధాన రోడ్ వరకూ వాహనాలు కిక్కిరిసి రాకపోకలు దెబ్బతిన్నాయి. యాత్రికులు, భక్తులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే తిరుచానూరు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని చురుకుగా చర్యలు చేపట్టారు. వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించి, ట్రాఫిక్‌ను సర్దుబాటు చేసి, పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రజలు పోలీసులు తక్షణ స్పందనను ప్రశంసిస్తూ, ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా శాశ్వత పరిష్కారం తీసుకురావాలని కోరుతున్నారు.

# రైతులకు ప్రధాన మంత్రి ధన్ - ధాన్య కృషి యోజన పథకం పై అవగాహన సదస్సు




ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ధన్ – ధాన్య కృషి యోజన పిఏం.డీ.డీ.కె.వై పథకం పై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు కడూరు పిఎసిఎస్ చైర్మన్ ఆణిముత్యం నందకిశోర్ రెడ్డి తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచడం పంటల ఉత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచడం వ్యవసాయ రంగాన్ని సాంకేతికంగా బలోపేతం చేయడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రైతులు తమ పంటలను నిల్వ చేయడానికి గిడ్డంగుల నిర్మాణం, ధాన్యం ప్రాసెసింగ్ యూనిట్లు, మార్కెటింగ్ సదుపాయాలు వంటి సౌకర్యాలను ఈ పథకం ద్వారా పొందవచ్చని వివరించారు. పథకం కింద రైతులకు తక్కువ వడ్డీ రుణాలు, పంట బీమా విత్తనాలు మరియు ఎరువుల పై సబ్సిడీలు లభిస్తాయని చైర్మన్ తెలిపారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో సహకార సంఘాలు రైతులకు అవగాహన కల్పించి దరఖాస్తులు సక్రమంగా సమర్పించుకునేలా సహాయం చేయాలని సూచించారు. వ్యవసాయం కేవలం జీవనాధారంగా కాకుండా లాభదాయక రంగంగా మారేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి వివరించారు. రైతులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధికారులు, సభ్యులు, వ్యవసాయ అధికారులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు...

# రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



ప్రజభూమి ప్రతినిధి – చిట్టమూరు

నెల్లూరులోని దర్గామిట్ట బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన నెల్లూరు జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించారు.నెల్లూరు జిల్లా కమిటీ అధ్యక్షుడుగా ఎన్ శ్రీనివాసులు, అధ్యక్షులు షేక్ ఖాదర్ సా, ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు ఎస్ రాజేశ్వరి, మహిళా ప్రధాన కార్యదర్శి మెర్సీ, జిల్లా కోశాధికారి షేక్ ఉస్మాన్, అదనపు ప్రధాన కార్యదర్శి పీ హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షులు గా వి తిరుపతయ్య, అనిల్, మహబూబ్ ఖాన్, రాష్ట్ర బాధ్యులుగా పీవీఎన్ ప్రసాద్, జీ మాల్యాద్రిలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గౌరవ అధ్యక్షుడుగా ఎన్ శ్రీనివాసులు, అధ్యక్షులు షేక్ ఖాదర్ సా లు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకం ఉంచి జిల్లా భాధ్యతలు అప్పగించించిన రాష్ట్ర నాయకత్వానికి నూతన కార్యవర్గం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. నూతన కార్యవర్గానికి పూర్వపు కార్యవర్గం శుభాభినందనలు తెలిపారు. అనంతరం పండితుల అప్ గ్రేడేషన్ కృషి చేసిన పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ సంపత్ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీనివాసులు గారిని,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సీహెచ్ కుమార్, బ్రహ్మయ్య, హనుమంతులను శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి బీ రవి కుమార్, జిల్లా బాధ్యులు జే చలపతి, ఏ చెంచయ్య జిల్లాలోని పండిత మిత్రులు పాల్గొన్నారు.

# రుయా ఆసుపత్రిలో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి: సిఐటియు డిమాండ్

- నేటి నుండి రిలే నిరసన దీక్షలు ప్రారంభించిన కార్మికులు.
- కార్యక్రమంలో నాయకులు సిఐటియు కే వేణుగోపాల్, టి సుబ్రమణ్యం, పి బుజ్జి, ఎం మాధవ్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:




రుయా ఆసుపత్రిలో దాదాపు 20 ఏళ్ల పైబడి నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులను కొత్తగా కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి పద్మావతి కంపెనీ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు టెండర్ తీసుకుని కేవలం వారం రోజులు మాత్రమే అయినది. ఎన్నో ఏళ్ల నుండి పని చేస్తున్నటువంటి కార్మికులను హఠాత్తుగా మీకు 50 సంవత్సరాలు పైబడింది మీరు రేపటి నుంచి పనిలోకి రాకూడదని కార్మికులను అర్ధాంతరంగా పనిలో నుంచి నిలిపివేశాడు. దీనికి నిరసనగా కార్మికులు రుయా ఆసుపత్రి ప్రాంగణంలో నేడు శనివారం ఉదయం సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే వేణుగోపాల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి సుబ్రమణ్యం, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు పి బుజ్జి, ఎం మాధవ్ ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుయా ఆసుపత్రి రాయలసీమ జిల్లాలోనే తల మాణికంగా ఉన్న అతిపెద్ద ఆసుపత్రి 1260 బెడ్ల సామర్థ్యం గల ఆసుపత్రి 1260 బెడ్లకు దాదాపు 600 మంది పైచిలుకు కార్మికులు అవసరం ఉంటే కేవలం రెండు మూడు వందల మంది కూడా పనిచేసే పరిస్థితులు ఈ ఆస్పత్రిలో లేదు. సమస్యల వలయంలో రుయా ఆసుపత్రి ఉన్నది.సమస్యలు పరిష్కరించాల్సింది పోయి మరికొన్ని సమస్యలు పెంచే విధంగా అక్కడ పరిస్థితులు పరిణామాలు జరుగుతున్నాయని అన్నారు. గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులను అనుభవం కలిగి ఉన్న కార్మికులను పనులు చేయకపోతే పనులలో ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోమని చెప్పాలి పనిచేయడం లేదంటే తొలగించాలి తప్ప బాగా పనిచేస్తున్నటువంటి కార్మికులను కరోనా సమయంలో ఒక్కొక్క కార్మికుడు కార్మికురాలు 10 వార్డులు 12 వార్డులు శ్రమించి పనిచేసిన అనుభవం కలిగినటువంటి కార్మికులను అర్ధాంతరంగా తొలగించడం చట్ట విరుద్ధం అన్యాయం అని తెలిపారు. కాంట్రాక్టర్ ఏది అనుకుంటే అది చట్టం కాదని కాంట్రాక్టర్ రాసుకున్న ఎం ఓ యు కార్మిక చట్టం కాదని కార్మిక చట్టం ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుడు 60 సంవత్సరాల వరకు పనిచేయచ్చని ఈ విషయాన్ని కాంట్రాక్టర్ తెలుసుకోవాలి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు ఉంటే ఈ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వయసు 50 సంవత్సరాలు దాటితే పని చేయకూడదని ఏ చట్టంలో ఉందని, ఆ రకంగా ఏ ప్రభుత్వము తీర్మానం చేయలేదని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న భాస్కర్ నాయుడు తీరు సరైన విధానం కాదని తన వైఖరి మార్చుకొని తొలగించిన 50 మంది కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకొని యధాతధంగా పనుల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి ప్రభాకర్ తొలగించిన కార్మికులు లక్ష్మమ్మ, బి రాణి, వై లక్ష్మమ్మ, ఎస్ బిబి, పి సుబ్రహ్మణ్యం, పి రామ్మూర్తి, కే సుబ్రహ్మణ్యం, పి లక్ష్మీదేవి, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఘటనపై పోలీసుల స్పందన అభినందనీయం : హోం మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు(దేవళంపేట):



అంబేద్కర్ విగ్రహ ఘటనపై పోలీసుల స్పందన అభినందనీయం హోం మంత్రి అనిత పేర్కొన్నారు శనివారం జిల్లాలో ఒకరోజు పర్యటనలో భాగంగా వెదురుకుప్పం మండలం, దేవలంపేట నందుగల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటనపై సంఘీభావ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు నూతనగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ, డి. ప్రసాదరావు, ఎమ్మెల్యేలు, జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్, పూతలపట్టు మురళీమోహన్, మడకశిర రాజు, సూళ్లూరుపేట నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యే గాంధీ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సి ఆర్ రాజన్, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ అభివృద్ధిచేస్తుంటేఅడ్డుకుంటున్నారుకుల, మతాల మధ్యచిచ్చుపెడుతున్నారు దళితులకు రాజ్యాంగ హక్కు కల్పించిన మహా నేత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ ను కూడా రాజకీయ క్రీడ కు వాడుకోవడం దారుణమని, ప్రభుత్వం పై బురద జల్లడానికి చేసే ప్రయత్నాలన్నింటినీ, అడ్డుకుంటున్నామని తెలిపారు వ్యక్తిగత కక్షతో అంబేద్కర్ విగ్రహం కింద షాపు ను తగుల బెట్టారని, రాష్ట్ర వ్యాప్తంగా దళితులను తప్పుపట్టించి, రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేసు ను చేధించారని,అభినందించారు. ప్రభుత్వం పట్లపెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక , ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దళితుల ఐక్యమత్యంగా ఉండాలని ఆమె తెలిపారుతప్పులు జరగకుండా కూడా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారుచిత్తూరు గ్యాంగ్ రేప్ చేసిన బాధితులను నడిరోడ్డుపై లాక్కెళ్ళి కోర్టు ముందు నిలబెట్టిన ఘనత మాదే అని తెలిపారుతప్పు ఎవరు తప్పు చేసినా కూడా చాలా సీరియస్ గా చర్యలు ఉంటాయి ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పార్టీ ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చిత్తూరు పి వి కే ఎన్ కళాశాల ప్రాంగణం లో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చిత్తూరు ఎం పి

- కార్పొరేట్ వైద్య నిపుణులచే ఉచిత చికిత్స మందుల పంపిణీ - చిత్తూరు ఎం పి
- బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాల నుండి వచ్చిన వైద్య నిపుణుల ద్వారా ఉచితంగా వైద్యం
- ప్రతి 3 లేదా 6 నెలలకు ఒక సారి వైద్య శిబిరం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం కృషి- :జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:



పేదలకు కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించడం జరిగిందని చిత్తూరు ఎం పి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. శనివారం చిత్తూరు పట్టణం పి వి కే ఎన్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని చిత్తూరు ఎంపి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, చూడా చైర్మన్ కటారి హేమలత, నగర డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఆర్డీవో శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, జడ్పీసీఈవోరవికుమార్,అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం పి మాట్లాడుతూ చిత్తూరు పట్టణంలో జిల్లా యంత్రాంగం కృషితో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకునే స్థితిలో లేని పేద వారికి మెరుగైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. శిబిరంలో రెయిన్ బో, ఐ ఫౌండేషన్, అరవింద్ ఐ ఆసుపత్రుల లాంటి కార్పొరేట్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు ద్వారా వైద్యం అందించడంతో పాటు మందులు, కళ్ళ అద్దాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాల్లో ఆర్థోపెడిషియన్, న్యూరాలజిస్ట్ లు, ల్యాబ్ డయోగ్నసిస్ట్ లు, గైనకాలజిస్ట్ లు, కంటికి సంబంధించిన వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యులు, కార్డియాలజిస్ట్ లు, ఈసీజీ, అల్ట్రా సౌండ్ టెక్నీషియన్ లు పాల్గొన్నారన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా బెంగళూరు, హైదరాబాద్ నగరాల నుండి వచ్చిన కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరం ఏర్పాటులో జిల్లా యంత్రాంగం నుండి డి ఎం అండ్ హెచ్ ఓ, డి ఆర్ డి ఏ, డ్వామా పి డి లు, చిత్తూరు ఆర్డిఓ లు కృషి చేశారన్నారు. చిత్తూరు పట్టణం పరిసరాల ప్రాంతాల నుండి సుమారు 4 వేల మంది ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారని ఆశిస్తున్నామన్నారు. కార్పోరేట్ వైద్య నిపుణుల ద్వారా గుండె, నరాలు, కంటి సమస్యలతో పాటు బి పి, షుగర్ లాంటి సమస్యలకు ఉచిత వైద్యం అందించడం తో పాటు ఉచితంగా మందుల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు 3 లేదా 6 నెలలకు ఒక సారి ఏర్పాటు చేయుడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోడీఎంహెచ్వో,సుధారాణి, డి సి హెచ్ ఎస్ పద్మాంజలి, మున్సిపల్ కమిషనర్, నరసింహ ప్రసాద్, ఇతర వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- కలెక్టర్,.. జిల్లా యంత్రాంగాన్ని, ఎలిం మెడికాన్ ఎం.డి. కిషోర్ ను అభినందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- భవిష్యత్తులో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు



ప్రజారోగ్య పరిరక్షణ కోసం అందరికీ వైద్యం.. అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు అనే నినాదంతో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి అనుహ్యస్పందన లభించింది. ఎన్డీఏ సర్కార్ పిలుపుమేరకు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు నేతృత్వంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ...,ఎలిం మెడికాన్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహణలో జరిగిన ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో 9 మంది ఎముకలకు సంబంధించిన వైద్య నిపుణులు, 11 మంది నరాలకు సంబంధించిన వైద్యులు, 33 మంది ల్యాబ్ డయోగ్నసిస్ట్ లు, 39 మంది గైనకాలజిస్ట్ లు, 38 మంది కంటికి సంబంధించిన వైద్యులు, 55 మంది జనరల్ మెడిసిన్ వైద్యులు, 64 మంది గుండె సంబంధిత వైద్యులు, 65 ఈసీజీ సంబంధిత పరీక్షలు నిర్వహించే వైద్యులు, అల్ట్రా సౌండ్ పరీక్షలు నిర్వహించే వైద్యులు పాల్గొని, చిత్తూరు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సుమారు 3వేల మంది పైగా వచ్చిన ప్రజలకు వైద్య సేవలు అందించి, వారి మన్ననలను అందుకున్నారు. 37 వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సమిష్టి కృషితో ఈ మెగా ఉచిత వైద్య శిబిరం సక్సెస్ సాధించడంతో ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జ్ఞాపికలను అందించి, అభినందనలు తెలియజేసారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా జిల్లా కేంద్రమైన చిత్తూరు వేదికగా క్యాన్సర్ వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించి.., క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, ఆ వ్యాధి నిర్మూలనకు చర్యలు చేపట్టనున్నట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎ.యస్.మనోహర్, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, జడ్పీ సీఈవో రవికుమార్ , డీఎంహెచ్వో సుధారాణి , డి సి హెచ్ పద్మాంజలి , మున్సిపల్ కమిషనర్, నరసింహ ప్రసాద్ , చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

# దేవాంగుల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు అవసరం- గుత్తి త్యాగరాజు

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం :



దేవాంగుల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి అని ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వీనర్ గుత్తి త్యాగరాజు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కోరారు మంగళగిరిలోని టీడీపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవాంగుల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఎన్‌డీఏ ప్రభుత్వం దేవాంగ కార్పొరేషన్‌ను ప్రకటించి, దేవాంగులకు తగిన గుర్తింపు ఇవ్వాలి అని విజ్ఞప్తి చేశారు. అలాగే దేవాంగ సమాజం విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో వెనుకబాటు తగ్గించేందుకు ప్రభుత్వ స్థాయిలో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరారు. దేవాంగ సమాజ అభివృద్ధి కోసం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కార్యక్రమాలను, వాటి ఫలితాలను కూడా పల్లా శ్రీనివాసరావుకు వివరించినట్లు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు

ప్రజభూమి ప్రతినిధి – చిట్టమూరు



ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చిట్టమూరు మండలం కోగిలి పంచాయతీకి 4 చెక్కులు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పంపిణీ చేయుడం జరిగింది. శనివారం గూడూరు టిడిపి పార్టీ ఆఫీసులో చిట్టమూరు మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె రషీద్ మరియు చిట్టమూరు మండల ప్రధాన కార్యదర్శి,చిన్నా రావు మురళి కుమార్ ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. సోమసముద్ర గ్రామానికి చెందిన పాముల వెంకటయ్యకి -21,972 రూపాయలు మీజూరు సురేంద్ర కి -25,166 రూపాయలు పేరంటాలమిట్ట గ్రామానికి చెందిన వెలుగు కృష్ణయ్య-47,100 రూపాయలు గోవిందు పెద్ద వెంకటయ్య కి 1,47, 427 రూపాయలు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. చెక్కులు రావటానికి సహకరించిన చిట్టమూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు మరియు చిట్టమూరు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే రషీద్ కోగిలి పంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ పశువుల దాణ తయారీ కేంద్రం ప్రధానమంత్రి చేత వర్చువల్ గా శంకుస్థాపన

ప్రజాభూమిప్రతినిధి – యర్రావారిపాలెం



ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం ప్రాంతం వద్ద శ్రీజ మహిళా పాల ఉత్పత్తి సంస్థ ఇంటిగ్రేటెడ్ డెయిరీ, పశువుల దాణా ప్లాంట్‌కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మహిళా పాల ఉత్పత్తిదారులు వీక్షించారు. ఈ కార్యక్రమం వీక్షణ కోసం ఏరియా మేనేజర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయామణిక్యం కేంద్రం వద్ద స్క్రీన్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. భాకరాపేట పరిసర ప్రాంతాల మహిళా రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు.మహిళా రైతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీజ సంస్థ ద్వారా వారికి లభిస్తున్న ప్రయోజనాలను, భవిష్యత్‌లో ఈ కొత్త డెయిరీ మరియు ఫీడ్ ప్లాంట్ మరింత ప్రయోజనం కలిగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఏరియా మేనేజర్ నాగరాజ, ఏరియా ఆఫీసర్ భాస్కర్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి, పిఐబి అధికారి కేశవ, సూపర్వైజర్స్ చిరంజీవి, దిలీప్, నాగేశ్వర్, నాగరాజ, మహేష్ హరీష్, వెటర్నరీ అసిస్టెంట్ యాదగిరి,, పాలమిత్రలు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# ఇద్దరు అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్

- 356 ఎర్రచందనం దుంగలు- మొత్తం బరువు 9,576 కిలోలు
- అంచనా విలువ: రూ. 8 కోట్లు

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతినేరవిభాగం



అంతర్ రాష్ట్ర ఎర్రచందన అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ పోలీసులు ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో అంతర్రాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్ల ముఠాలోని ఇద్దరు ప్రధాన నిందితులను అరెస్టు చేసి, సుమారు 356 ఎర్రచందనం దుంగలు (మొత్తం 9,576 కిలోలు), దాదాపు రూ. 8 కోట్ల విలువైన ఎర్రచందనం స్వాధీనం చేసుకున్నారు.ప్రధాన నిందితుడు మొహమ్మద్ ఇర్ఫాన్ ను 6వ తరికన అరెస్ట్ చేసి, అతని ఇచ్చిన సమాచారంతో తుఘ్లకాబాద్, కుయన్ మొహల్లా ప్రాంతంలోని గోదాం నంబరు 366 పై దాడి చేసి, అతనికి సహకరించిన అమిత్ సంపత్ పవార్ ను కూడా అరెస్ట్ చేశారు. గోదాంలో అక్రమంగా దాచిన 356 ఎర్ర చందనం దుంగలు (9.576 టన్నులు) స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులను స్థానిక ఢిల్లీ కోర్టులో హాజరుపరచి, ట్రాన్సిట్ వారెంట్ పై తిరుపతికి తీసుకువచ్చారు. ఈ కేసులో సంబంధం ఉన్న ప్రధాన స్మగ్లర్లను గుర్తించి అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. అవసరమైతే నిందితులపై పిడి యాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుంది. ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్, ఐ.పి.ఎస్., డీఎస్పీలు వి. శ్రీనివాసరెడ్డి, ఎం.డి. షరీఫ్, ఇన్స్పెక్టర్ షేక్ ఖాదర్ బాష, ఎస్ఐ రఫీ, ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి,పీసీలు వంశీ కృష్ణ, షేక్ బిలాల్, చిన్న కృష్ణయ్య లను టాస్క్ ఫోర్స్ హెడ్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐ.పి.ఎస్., సెల్వం సి. చంద్రన్ ఐ.ఎఫ్.ఎస్., వారు అభినందించారు.

ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

ఆదివారం , 12 అక్టోబర్, 2025

## ప్రసిద్ధ వి ఎమ్ ఎస్ కంపెనీలో ఉద్యోగావకాశం - అక్టోబర్ 14 తేది న జాబ్ మేళా

### జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

వికాస ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ, మంగళవారం ఉదయం 9.30 గంటలకు ప్రసిద్ధ వి ఎమ్ ఎస్ (వాయుపుత్ర మానేజ్మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్) కంపెనీలో ప్రాసెస్ ఎక్సిక్యూటివ్ పోసిషన్‌కి కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ జాబ్ మేళా రాజమహేంద్రవరం కలెక్టరేట్ 'వికాస కార్యాలయం' (బొమ్మూరు, హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లో జరుగు తుందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. గత వారం వాయుపుత్ర మానేజ్మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ లతో కలెక్టర్ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని తూర్పు గోదావరి జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హతలు: 2020%-%2025 మధ్య డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు.( వేతనం )ఎంపికైన వారికి నెలకు రూ.23 వేల రూపాయలు వరకు తప్పనిసరిగా విద్యా అర్హతులు, ఇతర ధ్రువపత్రాలతో అసలు సర్టిఫికెట్లు మరియు జెరాక్స్ కాపీలు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు: 7660823903 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే. లచ్చా రావు కోరారు. మరిన్ని వివరాలు వెబ్‌సైట్ %షషష.జఅఎుయఖయశీఎం.షశీఎ% ద్వారా తెలుసుకోవచ్చు అని తెలియ చేశారు. గత వారం ఆర్ ఎమ్ సి కార్యాలయంలో కలెక్టర్ ఆధ్వర్యంలో వి ఎమ్ ఎస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## కొత్తపేటలో కోనసీమ ఫ్రెష్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిది



కొత్తపేట శివారు రాముడునూతి మెరకలో నూతనంగా ఏర్పాటు చేసిన కోనసీమ ఫ్రెష్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యంతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానిక యువత వ్యాపార రంగంలోకి రావడం హర్షణీయమని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభమైన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతో ప్రారంభమైన ఈ ప్లాంట్ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో షాపు యజమాని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రెడ్డి సుబ్రహ్మణ్యం ను సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, గనిశెట్టి వీరేష్, యాళ్లమెల్లి జగన్మోహన్, కడలి భీమేశ్వరరావు, గుబ్బల మూర్తి, దునబోయిన ప్రదీప్, లంక సుబ్రహ్మణ్యం, కొప్పిశెట్టి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



## హాసన్ బాదలోలో ప్రత్యక్ష ప్రసారం వీక్షణ

ప్రజాభూమి, రామచంద్రపురం.



కంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం ధన ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా టీవీలో వచ్చిన ప్రత్యక్ష ప్రచారాన్ని గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో రైతులతో కలిసి తిలకించారు. దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని జిల్లాలలో మొదటి విడతగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టనున్నారని,మొత్తం వ్యవసాయ రంగాన్ని మార్చడానికి అలాగే రైతుల ఉత్పాతకతను పెంచడానికి, వారి జీవన ఉపాధిని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం అతి పెద్ద ప్రణాళికను రూపొందించిందని,ఈ పథకం ప్రాథమిక లక్ష్యం వ్యవసాయ ఉత్పాతకతను పెంచడంతో పాటు పంటల దిగుబడి వ్యవసాయంలో వచ్చే మార్పులు పట్ల రైతులకు అవగాహన కలుగజేయడం లాభదాయకమైన పంటలను ప్రోత్సహించడం,రైతులకు అవగాహన కలుగజేయడంతో పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం,సాంప్రదాయ వ్యవసాయంతో పాటు ఆధునిక పద్ధతులను అవలంబించడంలో ఈ పథకం దోహదం చేస్తుందని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పేర్కొన్నారు.వ్యవసాయా రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం 35000 కోట్ల రూపాయలతో రెండు ప్రధాన పథకాలు ప్రవేశ పెట్టారని, వ్యవసాయ,పశుసంవర్ధక, మత్స్య ఆహార ప్రాసెసింగ్ రంగాలలో 5450 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టును ప్రారంభించి,జాతికి అంకితం చేశారని,అదేవిధంగా 815 కోట్ల విలువైన అదనపు ప్రాజెక్టును ప్రారంభించారని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ చోడిశెట్టి వీరభద్రరావు,రైతులు వి.ఆర్ఓ నరహరశెట్టి సత్తిబాబు,రెవిన్యూ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్బంగా బాలిక బలమే సమాజ బలం..

### ప్రతీ బాలికకు హక్కులు, ఆరోగ్యం, భవిష్యత్తు ఉండాలి.

### డి ఎమ్ హెచ్ వో డా కే.వెంకటేశ్వర రావు





ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం పట్టణంలోని ఎస్.టి. పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హై స్కూల్, ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి, బాలికల సాధికారత, హక్కులు మరియు ఆరోగ్యంపై విలువైన సూచనలు చేశారు. బాలిక ఒక కుటుంబానికి వెలుగు, ఒక తరం అభివృద్ధికి పునాది అన్నారు. బాలికలకి సమాజంలో సమాన అవకాశాలు కల్పించకపోవడం వలన సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదు అని పేర్కొన్నారు. ప్రతి బాలికకు సమయానికి టీకాలు, పోషకాహారం, రక్తహీనత నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. మానసిక ఆరోగ్యపైన కూడా సమాన దృష్టి అవసరం" అని తెలిపారు. బాలికల హక్కుల పరిరక్షణకు వైద్య ఆరోగ్య, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖలు కలసి విస్తృత స్థాయిలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. బాలిక బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది %-% సమాజం అభివృద్ధి చెందుతుంది అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో సత్యకుమార్ నల్లూరి, కంబాలపేట వైద్యాధికారి డా. ఎం. అనూహ్య, హాస్టల్ వార్డెన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. షమ్మీ కుమార్, సుధీర్, సి.సి. రాజు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే: జనసేన యువనేత డా: నాగేంద్ర

### సత్తెమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి రూ 2 లక్షలు విరాళం.

ప్రజాభూమి,కాజులూరు.



కుయ్యేరు గ్రామంలో వేంచేసియున్న సత్తెమ్మ తల్లి అనుగ్రహం ఉంటే అంతా ఉన్నట్లే నని కుయ్యేరుకు చెందిన పెన్నాడా చంద్రరావు మాస్టర్ మనవడు బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు , జనసేన యువనేత డా: దేగల నాగేంద్ర (ఎన్నారై) అన్నారు. ఈమేరకు కుయ్యేరు గ్రామంలో పున: నిర్మాణం చేపట్టి పూర్తి చేసిన శ్రీశ్రీశ్రీ చోడిశెట్టి వారి సత్తమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ 2, లక్షల4 రూపాయలు విరాళంగా అమ్మవారికి శనివారం నాగేంద్ర తోపాటు ఆయన తల్లిదండ్రులు తిరుమలవేణి సత్యనారాయణలు సమర్పించారు. ఈసందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి నిత్య జీవితంలో దైవభక్తి అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అలాంటి దైవ





స్వరూపమైన సత్తెమ్మ తల్లికి తాను అందజేసిన విరాళం అమ్మ అనుగ్రహంగా భావిస్తున్నానని పేర్కొన్నారు .ఇంతటి మహోన్నతమైన కార్యక్రమానికి పిలిచి గౌరవించిన మిత్రులు, గ్రామప్రజలు,గ్రామపెద్దలు, కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలుతో పాటు పాదాభివందనం చేస్తున్నానని పేర్కొన్నారు. అలాగే ఇక్కడ సత్తెమ్మ అనుగ్రహం ప్రతీ ఇంటికి నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని నాగేంద్ర ఈసందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నాగేంద్ర, ఆయన తల్లిదండ్రులను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధికి విజ్ఞాన ప్రదర్శనలు దోహదం

### - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం - విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, కమ్యూనికేషన్ నైపుణ్యాల పెంపుదలకు విజ్ఞాన ప్రదర్శనలు కీలక పాత్ర పోషిస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఆయన రావులపాలెం సెయింట్ ప్యాట్రిక్ పాఠశాలలో విద్యార్థులచే ఏర్పాటు చేయబడిన ఆర్ట్స్, సైన్స్, సోషల్, క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇలాంటి ఎగ్జిబిషన్లు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తాయని, పుస్తకాలలో చదివిన విషయాలను ప్రాక్టికల్‌గా చూపించడానికి, తమ ఆలోచనలను రూపకల్పన చేయడానికి విద్యార్థులు ఇవి వేదికగా ఉపయోగించుకోవాలని, ఒకే ప్రదర్శనలో ఇన్ని విభిన్న అంశాలను చూడడం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ మోడల్స్, సొసైటీకి సంబంధించిన థీమ్ ప్రాజెక్టులు, పర్యావరణ పరిరక్షణపై రూపొందించిన క్రాఫ్ట్ వర్క్‌లను ఎమ్మెల్యే ఆసక్తిగా పరిశీలించారు. ప్రతి ప్రాజెక్టు వెనుక విద్యార్థుల సృజనాత్మకతను, కృషిని ప్రశంసిస్తూ, "చిన్నారుల ఆలోచనలు ఎంతో వినూత్నంగా ఉన్నాయని, విజ్ఞానం, ఆవిష్కరణల పట్ల మీ ఆసక్తి భవిష్యత్తులో మీమ్ములను విజయవంతులుగా తీర్చిదిద్దుతుందని విద్యార్థులకు సందేశమిచ్చారు. విద్య అనేది కేవలం పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా, ప్రాక్టికల్ అవగాహనను కల్పించాలన్న లక్ష్యంతో ఇటువంటి ప్రదర్శనలు తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ మోడళ్లను, ప్రాజెక్టులను వివరించే విధానం కూడా ఆయనను ఆకట్టుకుంది. "మీ మాటల్లో నమ్మకం, మీ పనిలో చురుకుదనం కనబడుతోందని. ఇది మీ భవిష్యత్తుకు పునాది" అని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణలో చురుకైన పాత్ర పోషించిన నిర్వాహకులను ఎమ్మెల్యే ప్రశంసించారు.

## అంగరంగ వైభవంగా కుయ్యేరు సత్తెమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం.

### పోటెత్తిన భక్తజనం -పలువురు ప్రముఖులు హాజరు. ఆలయ కమిటీ ప్రముఖులకు ఘనంగా సత్కారాలు.

ప్రజాభూమి,కాజులూరు.

కుయ్యేరు గ్రామంలో వేంచేసియున్న సత్తెమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం వేలాది మంది భక్తులు నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈమేరకు శనివారం కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలో గ్రామస్తులు,దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన సత్తెమ్మ తల్లి ఆలయం పునర్నిర్మాణానికి జిల్లా నలుమూలల నుండి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈనెల ఎడవతేదినుండి పలురకాల శాంతి కార్యక్రమాలు నిర్వహించి శనివారం ఆలయ పునఃప్రారంభం గావించారు ఈసందర్భంగా ఉదయం గవ్యాంతమార్జనలు, పీఠపూజ నవరత్న, న్యాసము, గర్తన్యాసము ఆనంతరం 9-07 ని? లకు యంత్రం మరియు ఘటం ప్రతిష్ఠ జీవన్యాసములు- కుంభం పోయుట- గోదృష్టి- కూష్మాండచ్ఛేదన- మహాపూర్ణా హుతి- ఆచార్యపూజ- అగ్ని ప్రదక్షిణం -దీక్షావిరమణ మహాదాశీర్వచనం- పండిత సత్కారములు- అమ్మవారి ప్రథమ దర్శనం భక్తులకు కలిగించారు. దైవ సంబంధ మైనటువంటి



కార్యక్రమములను ఏ భక్తులైతే చూస్తుంటారో వింటూంటారో వారందరికి ఈ ప్రతిష్ఠా ఫలితం లభించునని వేదపండితులు ఈసంధర్భంగా పేర్కొన్నారు. ఈసందర్భంగా భక్తులు పువ్వులు ,పండ్లు, కొబ్బరికాయలు, బియ్యం,నల్ల నువ్వులు ,నల్ల ఆవాలు,ధాన్యము , పాలు, పెసలు,మినుములు తదితర పలురకాలు అమ్మవారికి సమర్పించారు. ఇక్కడకు విచ్చేసిన ప్రముఖులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సత్తెమ్మ తల్లి మెమెంటోలు అందజేశారు. ఈసంర్భంగా గ్రామంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి



సుభాష్ , మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు,మాజి ఎమ్మెల్యే జగంపూడి రాజా , జనసేన నాయకులు దేగల దేగల నాగేంద్ర ,దేగల తిరుమల వేణి సత్యనారాయణ,చిక్కాల దొరబాబు,తోట పుధ్విరాజ్, తదితరులు హాజరయ్యారు.



## దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్

### ఎస్ఐ మోహన్ కుమార్.



ప్రజాభూమి,కాజులూరు.

ఇటీవల కోలంక గ్రామంలో చోరికి గురైన సోత్తు రికవరితో పాటు ముద్దాయి అరెస్టు చేసినట్లు గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు. ఈమేరకు శనివారం ఆయన మీడియాకు తెలియజేసారు. ఎస్ఐ కథనం ప్రకారం కాజులూరు మండలం కోలంక గ్రామంలో గుబ్బలవారిపేట నందు ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తి తాళం పగలకొట్టి ఇంట్లో కి చొరబడి బంగారం వెండి దొంగిలించిన విషయంపై పాలిక శ్రీ నివాస్ పిర్యాదు మేరకు గొల్లపాలెం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసారు. ఆ కేసులో ముద్దాయి అయిన ఇదే గ్రామానికి చెందిన ప్రమిదల శ్రీనుని శనివారం కోలంక గ్రామ శివారు హై స్కూల్ సమీపంలో అరెస్ట్ చేసి చోరీ చేయబడిన వెండి బంగారం రికవరీ చేసినట్లు ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు. చోరకి గురైన బంగారం 1.28 గ్రాములు, వెండి 334 గ్రాములు రికవరీ చేసిన నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## సవరించిన జిఎస్టి ధరలును ప్రజలకు అందుబాటులో అమలు చేయాలి

### కొత్తపేట గ్రామం తెలుగుదేశం నాయకుల డిమాండ్



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట గ్రామ తెలుగుదేశం పార్టీ సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు తదితర అంశాలపై సభ్యులు చర్చించారు. తల్లికి వందనం, విద్యుత్ బిల్లులో లోపాలు కారణంగా నిలిచిపోవడం జరుగుతుందని, బిల్లులు సవరించాలని కోరారు అన్నదాత సుఖీభవ అర్హులందరికీ అందాలని, అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు అందించాలని, ఐదు లక్షల ఆదాయం పేరుతో ట్రస్టు బోర్డులను నిలిపివేసిన దేవాలయాలకు, సింగిల్ ట్రస్టీని నియమించాలని, కొత్తపేటలో మండల రెవెన్యూ కార్యాలయాన్ని పునర్నిర్మించాలని, కొత్తపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో హెల్త్ సెంటర్ నిర్మాణం చేయాలని, అన్న క్యాంటీన్ త్వరితగతిన ప్రారంభించాలని, కొత్తపేటలో పుష్కరాల సందర్భంగా దేవాలయాల అభివృద్ధికి సంబంధించి నిధులు కేటాయించాలని కోరారు . ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ , సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కర్ రావు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, సీనియర్ నాయకులు కంఠంశెట్టి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి యల్లమిల్లి జగన్మోహన్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వర రావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలిశెట్టి ప్రభాకర్, చిలకమర్తి శ్రీనివాస్, తమ్మన సాయి ప్రసాద్, దూనబోయిన ప్రదీప్, శ్రీకాకోళపు గోపాలకృష్ణ, కముజు తాతాజీ, బయ్యే రాంబాబు, బండి రాజు, కముజు శ్రీనివాసరావు, బూసి విష్ణుమూర్తి, సీతారామరాజు, శీలం సూర్యచంద్ర రావు, డి నాగేంద్ర, చింతపల్లి కృష్ణ, సూరవరపు భూషణం, ములగలేటి బంగారం, నక్కా విజయ్, చోడపనీడి రాంబాబు, దూనబోయిన నారాయణ, బూత్ కన్వీనర్లు, పంచాయతీ సభ్యులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram, Vijayawada- 520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# గాండ్ల కార్పొరేషన్ నూతన కమిటీని తక్షణం నియమించండి

**"అఖిల గాండ్ల తెలికుల ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ**



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరు ప్రశంసనీయమని, అదే సమయంలో రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తూ వివిధ సామాజిక వర్గాలకు కార్పొరేషన్లను



ఏర్పాటు చేస్తుండడం హర్షనీయమని, అయితే గాండ్ల కార్పొరేషన్ కమిటీ ఏర్పాటులో జాప్యం జరుగుతున్నదని, వెంటనే రాష్ట్ర గాండ్ల కార్పొరేషన్ కు నూతన కమిటీని నియమించి తమ సామాజిక వర్గ గౌరవాన్ని పెంచాలని "అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏజిటియుపిఎస్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వాకాటి హరికృష్ణ విజ్ఞప్తి చేశారు. శనివారం అనంతపురంలోని శ్రీ విజయనగర కాలేజ్ ఆఫ్ లా అండ్ పిజి కోర్సెస్ ప్రాంగణంలోని సెమినార్ భవన్ లో ఏజిటియుపిఎస్ఎస్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జి.నరసింహుడు అధ్యక్షతన నిర్వహించిన అఖిల గాండ్ల తెలికుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వాకాటి హరికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు ఆత్మీయ అతిథులుగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గిరి శ్రీనివాస్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు చీమకుర్తి రెడ్డి రమేష్, అనంతపురం జిల్లా గాండ్ల సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, కోశాధికారి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ, గాండ్ల తెలికుల కులస్తులు ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టులకు ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, వెనుకబాటితనాన్ని అధిగమిస్తూ ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సమయంలో ఏ జి టి యు పి ఎస్ ఎస్ బలోపేతానికి గాండ్ల సామాజిక వర్గీయులు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు సహాయ సహకారాలు అందించాలన్నారు. అలాగే కులస్తులందరినీ సమన్వయ పరుచుకుంటూ అభివృద్ధి బాటలో పయనించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమంలో భాగంగా గాండ్ల కులస్తులకు కులవృత్తి పరమైన ఉపాధి అవకాశాలను కూడా కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 35 మంది ఉపాధ్యాయ, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన నూతన ఉద్యోగులను, వివిధ ఉద్యోగాల్లో పదోన్నతులు పొందిన ఉద్యోగులను, పదవీ విరమణ చేసిన, అలాగే ఈ ఏడాది ఈ ఏడాది ఆగస్టు 15న అవార్డులు పొందిన ఉద్యోగులను శాలువలు కప్పి, మోమెంటోలు అందించి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏజిటియుపిఎస్ఎస్ అనంతపురం రాష్ట్ర శాఖ మహిళా కార్యదర్శి కె విజయలక్ష్మి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేపీ.కుమార్, రాష్ట్ర నాయకులు మల్లికార్జున, చిగిచెర్ల నాగరాజు, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు పెరవల్లి రమేష్, సహాయ కార్యదర్శి బసవరాజు, రామాంజనేయులు, రణకుమార్, ముత్యాల ప్రసాద్, మహిళా ప్రతినిధులు టీచర్ సుభద్ర, కాలసముద్రం రత్నమ్మ, బచ్చల శైలజ, అనంతపురం జిల్లా సంక్షేమ సంఘం నాయకులు సుభాష్ చంద్రబోస్, లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, గంగాధర్, రణ కుమార్, ముత్యాల ఆదినారాయణ, పాల్గొన్నారు.

# బొత్సకు జగన్ నుంచి ప్రాణహాని ఉంది:

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు:**



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

రాష్ట్రంలో ఉన్న మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..." రాష్ట్రంలో టీసీఎస్, మహేంద్ర, లూలూ, రిలయన్స్, ఎన్టీపీసీ గ్రీన్ టెక్ హైడ్రోజన్, వంటి అనేక కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయంటే సీఎం చంద్రబాబు గారి వల్లే అన్నారు. విశాఖకు ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ రాబోతోంది. విశాఖలో సిఫి ఏఐకి సంబంధించి ఒక డేటా సెంటర్ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ప్రారంభించబోతున్నారు. ఢిల్లీలో గూగూల్ కు చెందిన రైడెన్ తో రూ.87,500 కోట్లతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒప్పందం చేసుకోబోతున్నాం. ప్రసిద్ధి చెందిన డేటా సెంటర్ గా వర్జీనియా ఉంది. రేపు వరల్డ్ డేటా సెంటర్ గా విశాఖ మారబోతోంది. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా చేయాలన్న లక్ష్యంతో అనేక కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేశారు. చంద్రబాబుపై నమ్మకంతో అనేక పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయి. విశాఖను డేటా హబ్ గా, డేటా వ్యాలీగా ప్రపంచంలోనే ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్లబోతున్నాం. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నారా లోకేష్ సాకారంతో నేడు విశాఖ ఐటీ సీటీగా రూపాంతరం చెందబోతోంది. విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంటే... జగన్ రెడ్డి అడుగడుగునా భవిష్యత్ భయంతో అడ్డుపడుతున్నాడు. రాష్ట్ర ప్రయోజనాలను అడ్డుకుంటున్నారు.

**పీపీపీకి అర్థం తెలియని వ్యక్తి జగన్:**

జగన్ రెడ్డి మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై తప్పుడు ప్రచారం చేశారు. గత ఐదేళ్లల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ కు జగన్ రెడ్డి ఒక్కపైసా ఖర్చు చేయలేదు. మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రూ.8,700 కోట్లు కావాల్సి ఉంటే వైసీపీ కేవలం రూ.1400 కోట్లు ఖర్చు చేసింది. అది కూడా కేంద్రం నిధులే ఖర్చు చేసింది. ఐదు మెడికల్ కాలేజీలను అరకొర వసతులతో ప్రారంభించారు. ఒక్క కాలేజీని కూడా పూర్తి స్థాయిలో పూర్తి చేయలేదు. ఆస్పత్రి నిర్మాణం లేకుండానే మెడికల్ కాలేజీల బిల్డింగులు నిర్మించారు. సరైన వసతులు, సౌకర్యాలు లేకుండా శంకుస్థాపన చేసి కట్టేశామని ప్రచారం చేసుకుంటున్నారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా కాపాడాం:**

విశాఖ స్టీల్ ప్లాంట్ పై జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. స్టీల్ ప్లాంట్ కు కేంద్రం నుంచి ప్రత్యేక సాయం ద్వారా రూ.11,440 కోట్లు సాధించాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రైవేట్ పరం కాకుండా విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడాం. స్టీల్ ప్లాంట్ ను మేనేజ్ మెంట్, కార్మిక సంఘాలు లాభాల బాటలో తేవాల్సిన అవసరం ఉంది. కేంద్రం, రాష్ట్రం సహకారం అందిస్తాం. 32 సెక్షన్లను ప్రైవేట్ పరం చేయడం లేదు. ఇప్పటికీ కాంట్రాక్టర్లే అక్కడ పని చేస్తున్నారు. 1000 మంది 32 భాగాలుగా పనిచేస్తున్నార్నది జగన్ రెడ్డి గమనించాలి. ప్రజలను తప్పుదోవ పట్టించేలా జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

**రాష్ట్రంలో కల్తీ మద్యానికి ఆద్యుడు జగనే:**

జగన్ రెడ్డి పాపాలు నేడు ప్రజలకు శాపాలుగా మారాయి. కల్తీ మద్యం మొత్తం కుంభకోణం జగన్ రెడ్డి ప్రోత్సహించిందే. కొందరు వైసీపీ ముసుగు వేసుకొని టీడీపీలోకి వచ్చారు. వాళ్లను ప్రక్షాళన చేస్తున్నాం. తప్పు చేస్తే కచ్చితంగా శిక్ష వేస్తాం. తప్పు చేశారనే పార్టీ నుంచి కల్తీమద్యం కేసులో సస్పెండ్ చేశాం. జగన్ రెడ్డి తన హయాంలో కల్తీ మద్యం కుంభకోణం బయటపడినా ఒక్క వైసీపీ నేతపై కూడా చర్యలు తీసుకోలేదు.

**బొత్సకు భద్రత కల్పిస్తాం:**

బొత్స సత్యనారాయణ అంటే మాకు చాలా గౌరవం. నాకు ప్రాణహాని ఉందని బొత్స ప్రకటించారు. ప్రభుత్వ పరంగా పార్టీ పరంగా బొత్సకు ఎటువంటి భయం అవసరం లేదు. బొత్స మాటలను బట్టి చూస్తే. జగన్ రెడ్డి వల్లే బొత్సకు ప్రాణహాని ఉందని అనిపిస్తుంది. జగన్ రెడ్డిని దాటి వెళ్లినా, పార్టీలో ఆయనకన్నా ఎక్కువ పేరు సంపాదించుకొన్నా వాళ్లని అంతం చేస్తాడు. వైఎస్ వివేకాను ఆ కారణంగానే హత్య చేశాడు. ప్రతిపక్ష నేతగా బొత్స బాగా ఫోకస్ అవుతున్నారు. మండలిలో కూడా ప్రశ్నోత్తరాల సమయంలో బొత్స పనితీరు బాగుంది. బొత్సకు వైసీపీ నుంచే ప్రాణ హానీ ఉందని మాకు అనిపిస్తుంది. బొత్సకు కావాలంటే ప్రభుత్వ పరంగా భద్రత కల్పిస్తామని హామీ ఇస్తున్నా"మని పల్లా అన్నారు.

# కల్తీ మద్యం కుట్ర దారులను పోత్సహించింది జగనే

**సౌత్ ఆఫ్రికాలో కల్తీ మద్యం వ్యాపారం చేసింది జగన్ బినామీలే**

**జయచంద్రా రెడ్డి వైసీపీ కోవర్టు**

**కల్తీ మద్యం మరణాలు, వ్యాపారంపై జగన్ బహిరంగ చర్చకు సిద్ధమా?**

**-వర్ల రామయ్య, పొలిట్ బ్యూరో సభ్యులు**

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:



గత 6 సంవత్సరాలుగా రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారడానికి కారణం జగనే అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపించారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కల్తీ మద్యానికి మూలకారణం జగనే అని, దాన్ని ప్రోత్సహించినది కూడా జగనే అని అన్నారు. దీన్ని ఖండించే ధైర్యం జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. మీ నాయకుడు మల్లాది విష్ణు బార్‌లో కల్తీ మద్యం తాగి ఆరుగురు చనిపోతే, అతనిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. గతంలో సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల్లో మీ నాయకులు కాకాణి గోవర్ధన్, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కల్తీ మద్యంలో భాగస్వాములైనది నిజం కాదా? వారిపై కేసులు ఉన్నది నిజం కాదా? వారిపై మీ పార్టీ క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జంగారెడ్డి గూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది చనిపోతే, ఆ కేసును తప్పుదారి పట్టించినది మీరు కాదా? అప్పుడు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? కానీ, చంద్రబాబు గారు కల్తీ మద్యం గురించి వార్త తెలియగానే సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేయించారు. మీ పార్టీ కోవర్ట్ అయిన జయచంద్రారెడ్డిపై ప్రభుత్వం లుక్‌అవుట్ నోటీసులు జారీ చేసి, పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. మీరు ఎప్పుడైనా అలా చేశారా? జయచంద్రారెడ్డి ఎక్కడ తలదాచుకున్నాడో జగన్‌కు తెలియదా? వైసీపీ కోవర్ట్ జయచంద్రారెడ్డి, మీ సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి క్యాంప్‌లో తలదాచుకున్నది నిజం కాదా? వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి జగన్ బినామీలు కాదా? కల్తీ మద్యంపై కేసులు వేయగానే వీరంతా సౌత్ ఆఫ్రికాకు పరారయ్యారని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం ఎక్కడ జరుగుతుందో తెలుసుకోవడానికి చంద్రబాబు చర్యలు చేపట్టారు, కానీ మీరు అలా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. మీ చెత్త పత్రికల్లో కూటమి ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు రాస్తున్నారని, సీఎం చంద్రబాబును ముద్దాయిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మీరు ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మరని హెచ్చరించారు. పెద్దిరెడ్డి తన తమ్ముడిని గెలిపించుకోవడానికి జయచంద్రారెడ్డిని ఎన్నికల ముందు టీడీపీలో వైసీపీ కోవర్ట్‌గా పనిచేయించారని ఆరోపించారు. జగన్ పాలనలో కల్తీ మద్యంపై ఏనాడు స్పందించలేదని విమర్శించారు. దాని వల్ల 30 వేల మంది పేదలు మరణించారని ఆరోపించారు. మీరు సరఫరా చేసిన మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు ల్యాబ్‌లు నిర్ధారించింది అది నిజం కాదా? బాధ్యులపై వెంటనే చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఏలూరులో మద్యం తాగి ఒక వ్యక్తి చనిపోతే, అది కల్తీ మద్యంగా ప్రచారం చేశారు, కానీ ఆర్ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ అది కల్తీ మద్యం కాదని నిర్ధారించింది. దీనిపై మీ సమాధానం ఏమిటని జగన్‌ను ప్రశ్నించారు. కల్తీ మద్యం సరఫరాకు మూలవిరాట్ మీరేనని మేము చెబుతున్నామని, దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని జగన్‌కు సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వంలో ఎవరు తప్పు చేసినా, కల్తీ మద్యం వ్యవహారంలో ఎంతటి వారైనా సరే, వారిని వదిలేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వర్ల రామయ్య స్పష్టం చేశారు.

# ఆరోగ్యం కుదుటపడ్డాకే 'అన్నపర్రు' విద్యార్థుల డిశ్చార్జి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశం**

**విద్యార్థుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు అప్ డేట్ ఇవ్వండి**

**మిగిలిన విద్యార్థులకు వైద్యుల పర్యవేక్షణ తప్పనిసరి**

**'అన్నపర్రు' ఘటనలు పునరావృతం కానివ్వొద్దు**

**టెలీ కాన్ఫరెన్స్ లో మంత్రి సవిత స్పష్టం**



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

జీజీహెచ్ లో చికిత్స పొందుతున్న అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి ఆరోగ్యం పూర్తిగా మెరుగయ్యేకే డిశ్చార్జి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్.వి.వి.రమణతో మంత్రి సవిత శనివారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న విద్యార్థ ఆరోగ్య పరిస్థితి గురించి జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్.వి.వి.రమణను అడిగి తెలుసుకున్నారు. 60 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలతో ఆసుపత్రికి చేరగా, ప్రస్తుతం 24 మంది మాత్రమే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఒక విద్యార్థి ఐసీయూలో చికిత్స అందజేస్తున్నామని జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్.వి.వి.రమణ తెలిపారు. ఆ విద్యార్థి ఇంతకుముందు నుంచే కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధడుతుండడంతో ఐసీయూలో వైద్యమందిస్తున్నామన్నారు. మరో ఇద్దరు విద్యార్థులు పెదనందిపాడు కల్యాణమండపంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్నారన్నారు. మిగిలిన విద్యార్థులను ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆ విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా కుదుటపడిన తరవాతే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై గంటకు గంటకూ అప్ డేట్ ఇవ్వాలని స్పష్టంచేశారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న విద్యార్థిని తక్షణమే ఎయిమ్స్ కు తరలించాలని మంత్రి సవిత ఆదేశించారు.

**వారికి వైద్యుల పర్యవేక్షణ తప్పనిసరి**

డిశ్చార్జి అయిన విద్యార్థులతో పాటు హాస్టల్ లో ఉన్న మిగిలిన విద్యార్థులను వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలని బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణను, డైరెక్టర్ మల్లికార్జునను మంత్రి సవిత ఆదేశించారు. హాస్టల్ లో పరిశుభ్రతతపై తీసుకున్న చర్యలు గురించి డీబీసీడబ్ల్యూవో మయూరిని అడిగి తెలుసుకున్నారు. వేడి చల్లార్చిన నీటితో పాటు తాజా ఆహారమే వారికి అందివ్వాలన్నారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు వృద్ధి చెందకుండా బ్లీచింగ్ చల్లాని స్పష్టం చేశారు. హాస్టల్ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్లకు వెళ్లదలుచుకున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులను పిలిచి వారితో పంపించాలన్నారు.

**'అన్నపర్రు' లాంటి ఘటనలు పునరావృతం కానివ్వొద్దు**

అన్నపర్రు బీసీ హాస్టల్ లాంటి ఘటన రాష్ట్రంలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండేలా వార్డెన్లను ఆదేశించాలన్నారు. డీబీసీడబ్ల్యూవోలు తమ పరిధిలో హాస్టళ్లను నిరంతం పర్యవేక్షించాలన్నారు. హాస్టళ్లలో వార్డెన్లు ఉండేలా చూడాలని, బయట ఆహారం హాస్టళ్లోకి రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని టెలీ కాన్ఫరెన్స్ లో మంత్రి సవిత స్పష్టం చేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం పట్టణ వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీస్ నందు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ మాజీ ఎంపీ వంగా గీతా ఆధ్వర్యంలో అక్టోబరు 10 నుంచి నవంబరు 22 వరకు రచ్చబండ సంతకాల సేకరణ నవంబరు 23న నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు సంకాల పత్రాలుఅక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలునవంబరు 24న జిల్లా కేంద్రాల నుంచి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలింపు.నవంబరు 12వ జిల్లా కేంద్రాల్లోగవర్నర్ కు నివేదన కోటి సంతకాల పత్రాల అందజేత వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ముందుగా పార్టీ ఆఫీసు నందు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం 1వ వార్డు నందు కోటి సంతకాల ఉద్యమాన్ని వంగా గీత సంతకం చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా స్వదేశీ,ఇంటింటా స్వదేశీ

**ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్**



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు పట్టణ బీజేపీ కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమంలో స్వదేశీ గురించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా గండి కొండలరావు మాట్లాడుతూ,ఆత్మ నిర్భర్ భారత్ అంటే "స్వావలంబన భారతదేశం",, అని అర్థం. ఈ పథకం ప్రకారం, భారతదేశం దేశీయ ఉత్పత్తులు మరియు సేవలపై ఆధారపడి, ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా. ఈ ప్రచారాన్ని మే 2020లో ప్రారంభించారు, దీనిలో ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, వ్యవస్థ, శక్తివంతమైన జనాభా, మరియు డిమాండ్ అనే ఐదు స్తంభాలపై దృష్టి సారిస్తారు.

**ప్రధాన లక్ష్యాలు స్వదేశీ పరిశ్రమల ప్రోత్సాహం:** స్థానిక పరిశ్రమలు మరియు వ్యాపారాలను బలోపేతం చేయడం. దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం: దేశీయంగా వస్తువులను ఉత్పత్తి చేయడం ద్వారా దిగుమతులపై భారతదేశం యొక్క ఆధారపడటాన్ని తగ్గించడం.

ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం: భారత ఆర్థిక వ్యవస్థను బలమైన మరియు స్థితిస్థాపకతతో కూడినదిగా మార్చడం. సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం: సైన్స్, టెక్నాలజీ మరియు డిజిటల్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ స్తంభాలు ఆర్థిక వ్యవస్థ: ఆర్థిక స్థిరత్వాన్ని ప్రోత్సహించే విధానాలు.మౌలిక సదుపాయాలు: రవాణా, విద్యుత్ మరియు డిజిటల్ కనెక్టివిటీ వంటి అవస్థాపనను మెరుగుపరచడం.

**వ్యవస్థ:** ప్రభుత్వ వ్యవస్థలను సరళీకృతం చేయడం మరియు విధానాల అమలును వేగవంతం చేయడం.శక్తివంతమైన జనాభా: భారతదేశం యొక్క భారీ జనాభాను ఉత్పత్తి మరియు సృజనాత్మకతకు వనరుగా మార్చడం

**డిమాండ్:** ఆర్థిక వృద్ధికి మద్దతుగా డిమాండ్‌ను పెంచడం."ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, డి వి ఎస్స్ రాజు ,జిల్లా నాయకులు, కార్యదర్శి సైతన సత్యకుమారి, పడాల శ్రీను,కర్రి సత్యనారాయణ,అడపా మోహన్ రావు,ఇన్ చార్జ్లు, చీపూరి భాస్కరరావు, ముదదా మార్తమ్మ, కొశెట్టి అడవిరాజు,మేడసాని కామరాజు, వియ్యపు రాములు,తంగెళ్ళ బాబూరావు,పోతుల వీరాస్వామి,తొగరు వెంకటరావు,గారాపాటి సత్తిబాబు,బోడకుర్తి రమణ, ఈపు వెంకటరమణ,తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# 455 KL సామర్థ్యం గల మంచినీటి రిజర్వాయర్ ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ వన్ పరిధిలోగల 46వ డివిజన్ నందు భీముని వారి పేట కొండ ప్రాంతంలో గల యానాదుల బజార్ నందు 455 కిలో లీటర్ల సామర్థ్యం గల మంచినీటి రిజర్వాయర్ను శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సర్కిల్ వన్ పరిధిలోని కొండ ప్రాంతాలలో ప్రజలకు త్రాగునీటి సౌకర్యం మరింత మరుగుపరిచేందుకు నూతనంగా త్రాగునీటి రిజర్వాయర్ మున్సిపల్ సాధారణ నిధులు రూ. 1.7 కోట్ల రూపాయలతో నిర్మించటమే కాకుండా ప్రారంభించుకొని త్రాగునీరను ప్రతి ఒక్కరికి అందేటట్టు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.



# కల్తీ మద్యం నివారణకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం

**కాసుల కక్కుర్తితో కల్తీకి తెరలేపిందే జగన్ రెడ్డి**
**అంతర్జాతీయ బ్రాండ్లు రద్దు చేసి కల్తీ బ్రాండ్లు తీసుకొచ్చింది జగనే**
**ఎన్ ఫోర్స్ మెంట్ సరైన పనితీరుతోనే కల్తీ మద్యం పట్టుకున్నాం**
**శవ రాజకీయం కోసమే కల్తీ మద్యం ఆరోపణలు**
**ప్రజలే బాటిల్ స్టేటస్ తెలుసుకునేలా APTATS యాప్ తీసుకొస్తున్నాం**
**కల్తీ మద్యం కేసులో ఎవరున్నా, ఎంతటి వారున్నా వదిలిపెట్టం**
**రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:**

రాష్ట్రంలో కల్తీ మద్యం గురించి వైసీపీ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. విజయవాడలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో పత్రికా సమావేశం నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా మొకలకలచెరువులో కల్తీ మద్యం దొరకడం వాస్తవం. ఆ కేసును క్షుణ్ణంగా విచారిస్తున్నాం. 23 మంది నిందితులుగా గుర్తించాం. 14 మందిని ఇప్పటికే అరెస్టు చేశాం. ప్రధాన సూత్రధారి జనార్ధన్ రావును కూడా గన్నవరం విమానాశ్రయంలో అరెస్టు చేశాం. భవానీపురంలో మరో కేసును గుర్తించాం. అక్కడ 12 మందిని నిందితులుగా గుర్తించి 5 గురిని అరెస్ట్ చేశాం. నలుగురికి పీటీ వారెంట్ ఇచ్చాం. జయచంద్రారెడ్డి పాత్ర కూడా ఉందని తేలింది. అందుకే అతని కోసం గాలిస్తున్నాం. ఈ స్కాం మొత్తాన్ని నాలుగు టీములుగా విడిపోయి కేసు విచారణ చేస్తున్నాం. హైదరాబాద్, బెంగళూరు సహా పలు ప్రాంతాల్లో ఆయా బృందాలు తిరిగి నిందితులను గుర్తించే పనిలో ఉన్నాయి.

జయచంద్రారెడ్డి కల్తీ మద్యం కేసులో ఉన్నాడని తెలియగానే తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేశాం. తెనాలికి చెందిన వైసీపీ బూత్ కన్వీనర్ ఇదే స్కాంలో ఉంటే ఎందుకు సస్పెండ్ చేయలేదో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. కాకాణి గోవర్ధన్ రెడ్డి, మల్లాది విష్ణు లాంటి వారు తమ కల్తీ మద్యంతో ఎంతో మంది ప్రాణాలు తీశారు. వారిని సస్పెండ్ చేయకపోగా పదవులివ్వడమే జగన్ రెడ్డి నైతికతా అని ప్రశ్నించారు.

కల్తీ మద్యాన్ని ప్రజలెవరైనా గుర్తించే విధంగా %ఊ్రాూూూ% యాప్ రూపొందించాం. బాటిల్ పై ఉండే క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ బాటిల్‌కు చెందిన ప్రతి సమాచారం తెలుసుకోవచ్చు. తయారైన చోటు, బ్యాచ్, డిపో, ఏ షాపుకు చేరింది అనే ప్రతి వివరాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించాం.

కల్తీ వ్యాపారం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోం. ఒక బాటిల్ వస్తే అది ఎక్కడ తయారైంది, ఏ షాపుకు చేరిందనే ప్రతి వివరాలు ట్రాక్ చేస్తున్నాం. గత ఐదేళ్లు ట్రాక్ అండ్ ట్రేస్ విధానాన్ని జగన్ రెడ్డి నాశనం చేశారు. కూటమి వచ్చాక ఎక్సైజ్ వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేశాం. ఎక్సైజ్ శాఖ మెరుగైన పనితీరు కారణంగానే ఈ రెండు చోట్ల కల్తీ మద్యాన్ని గుర్తించాం సేల్స్ ఎప్పటికప్పుడు మానిటర్ చేయడం కారణంగానే ఈ రోజు ఈ స్కాం బయటపడింది. గత ఐదేళ్లు.. సరిహద్దుల్లో అక్రమ మద్యం రవాణా చాలా ఎక్కువగా ఉండేది. పొరుగు రాష్ట్రాల కంటే ఇక్కడ ఎక్కువ ధరలు ఉండడంతో.. అక్రమంగా రవాణా చేశారు. నేడు ధరలు సమానం చేయడంతో పాటుగా, క్వాలిటీ మద్యాన్ని అందించడంతో అక్రమ రవాణా దాదాపు నిర్మూలించాం.

ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లో ఈఎన్ఏ, రెక్టిఫైడ్ స్పిరిట్ అమల్లో ఉంది. కానీ, మన రాష్ట్రంలో ఇలాంటి కల్తీ లేకుండా చూస్తున్నాం. నవోదయం 2.0 ద్వారా నాటు సారాను పూర్తిగా నిర్మూలించాం. 21 జిల్లాలను ఇప్పటికే సారా రహిత జిల్లాలుగా మార్చాం. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ప్రతి బాటిల్‌ను 13 సార్లు పరీక్షిస్తున్నాం. డిపోల నుండి షాపులకు చేరిన తర్వాత కూడా పరీక్షిస్తున్నాం.

అత్యంత పారదర్శకంగా మద్యం విధానాన్ని అమలు చేస్తూ, ప్రజల కోసం పని చేస్తుంటే.. జగన్ రెడ్డి ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నాడు. గత ఐదేళ్లు ప్రభుత్వ మద్యం షాపుల ద్వారా పారదర్శకంగా మద్యం అమ్మామని చెబుతున్నారు. అప్పటి వరకు ఉన్న మల్టీ నేషనల్ బ్రాండ్లు 2019 తర్వాత రాష్ట్రంలో ఎందుకు లేకుండా పోయాయి.? ప్రపంచంలో ఎక్కడా కనీ వినీ ఎరుగని బ్రాండ్లు ఎలా వచ్చాయి? ప్రభుత్వ షాపుల పేరుతో తన వారికి ప్రభుత్వ ఖజానాను దోచిపెట్టారు. రవాణా మొత్తాన్ని తమ వారి చేతుల్లో పెట్టారు. రాష్ట్రంలోని మద్యం వ్యాపారం మొత్తాన్ని సిండికేట్ చేసిన జగన్ రెడ్డి మద్యం గురించి మాట్లాడడం హాస్యాస్పదం.

కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు హరించి, జైలుకు వెళ్లి వచ్చినోళ్లు ఇప్పుడు ఏదో జరిగిపోయిందని రాద్ధాంతం చేస్తున్నారు. చేయాల్సిన అరాచకాలు, అకృత్యాలు చేసి సుద్దపూసల్లా మాట్లాడుతున్నారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం కారణంగా 27 మందిని చంపేశారు. పోయినోళ్లు పోయారు అని అవహేళన చేశారు. అలాంటి వాళ్లు కూడా ఇప్పుడు నీతులు చెబుతుంటే నవ్వొస్తోంది.

ప్రతి నాలుగు బాటిళ్లలో ఒకటి కల్తీ అని చెప్పే జగన్ రెడ్డి ఆరోపణలు చేయడం కాదు.. నిరూపించాలి. సాధారణ మరణాలను సైతం మద్యానికి లింక్ చేస్తున్నారు. చనిపోయిన ప్రతి కేసులోనూ ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోస్టు మార్టం చేస్తున్నాం. ఎవరు ఎక్కడ ఎలా చనిపోయినా మద్యానికి లింక్ చేయమని జగన్ రెడ్డి వైసీపీ నేతలకు చెప్పడం సిగ్గుచేటు.

శవ రాజకీయాలు జగన్ రెడ్డికి అలవాటుగా మారిపోయింది. తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని సంతకాలు సేకరించాడు. బాబాయిని చంపి ముఖ్యమంత్రి అయ్యాడు. మీ అరాచకాలను చూసి ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారు. అయినా తప్పుడు ప్రచారాలు మానుకోవడం లేదు. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ ఉపేక్షించబోం. కేసులో ఎవరు భాగస్వాములున్నా వదిలిపెట్టబోం. ప్రజల్ని భయాందోళనలకు గురి చేయాలనుకుంటే మాత్రం వదిలిపెట్టబోం. ఏదైనా సమాచారం ఉంటే ముందుకొచ్చి అందించండి. చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అంతేకానీ గుడ్డకాల్చి మొహాన వేసి పారిపోతామంటే వదిలిపెట్టం.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి షాపులోనూ త్వరలోనే మూకుమ్మడి సోదాలు నిర్వహిస్తాం. అక్రమాలు బయటపడితే షాపు లైసెన్సుని పూర్తిగా రద్దు చేస్తాం. ఉద్దేశ్యపూర్వకంగా వైసీపీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని ఇప్పటికే పలు ఘటనల్లో అర్ధమైంది. తప్పుడు ఆరోపణలు చేస్తే వదిలి పెట్టేది లేదు.

కల్తీ మద్యాన్ని ప్రజలెవరైనా గుర్తించే విధంగా %ఊ్రాూూూ% యాప్ రూపొందించాం. బాటిల్ పై ఉండే క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ బాటిల్‌కు చెందిన ప్రతి సమాచారం తెలుసుకోవచ్చు. తయారైన చోటు, బ్యాచ్, డిపో, ఏ షాపుకు చేరింది అనే ప్రతి వివరాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించాం.

ప్రజలు ఛీ కొట్టినా పేర్ని నానికి బుద్ధి రాలేదు. పోలీసులపైనే తిరుగుబాటు చేయడం దుర్మార్గం. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టాలనే లక్ష్యంతోనే పేర్నినాని వ్యవహరిస్తున్నాడు. చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులు.. పోలీసులపై దాడి చేయాలనుకోవడం సిగ్గుచేటు. ఇష్టానుసారం మాట్లాడుతామంటే వదిలిపెట్టం. కనుసైగ చేస్తే లేపేయాలి అంటున్న పేర్ని నాని.. మేము కన్ను కొడితే మావాళ్లను నువ్వు తట్టుకోగలవా? మాది ధర్మబద్ధంగా నడచుకునే పార్టీ కాబట్టే మేము సంయమనం పాటిస్తున్నాం. 2014లో కల్తీ మద్యం కేసులో బాటిల్ స్వాధీనం చేసుకుంటే.. ఆ బాటిళ్లను పేర్ని నాని పగలగొట్టినందుకే గతంలో జైలుకు వెళ్లొచ్చాడు. ఆ విషయం చెప్పకుండా.. తానేదో స్వతంత్ర సమరయోధుడు అన్నట్లు మాట్లాడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు.

## ఏపీ నిట్ లో ముగిసిన టెక్రియా కార్యక్రమం అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు





**తాడేపల్లిగూడెం.. ప్రజా భూమి.**

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్ర ప్రదేశ్ (ఏపీ నిట్)లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న టెక్రియా 2క25 కార్యక్రమం శనివారం రాత్రి ముగిసింది. ఉదయం విద్యార్థులు నిర్వహించిన పలు ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వాటిలో కొన్ని ప్రదర్శనల వివరాలిలా ఉన్నాయి.

గైర్ మేజ్ ఛాలెంజ్

ఈసిఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గైర్ మేజ్ ఛాలెంజ్ కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ఆటలో పాల్గొనే వ్యక్తి తన చేతికి గైర్ స్కోప్ ని అమర్చుకుని ఆడాల్సి ఉంటుంది. నిర్వాహకులు కారుకి, గైర్ స్కోప్ కి రెండింటికి ఎం.పి.యూ 6050, ఈఎస్పి 32ను ఏర్పాటుచేశారు. చేతికి అమర్చిన గైర్ స్కోప్ ను అటూ, ఇటూ తిప్పటం ద్వారా కారు ముందుకు, వెనుకకు వెళ్తోంది. ఇలా ఎదురుగా ఉన్న పలు అడ్డంకులను దాటుకుని నిర్ణీత సమయంలో గమ్య స్థానానికి చేరుకోవాల్సి ఉంటుంది. ఎవరైతే ముందుగా వెళ్తారో వారిని విజేతలుగా ప్రకటిస్తారు.

అందంగా తీర్చిదిద్దాలి

నేచర్ క్లబ్ ఆధ్వర్యంలో ఏకో పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొనే వారు రంగులతోగాని, ఆకులతోగాని నిర్వహకులు చెప్పిన మాదిరిగా బొమ్మలకు పెయింటింగ్ వేసి అందంగా తీర్చిదిద్దాల్సి ఉంటుంది. ఎవరైతే అందంగా వేస్తారో వారే విజేత. అయితే నిర్వహకులు ముందుగానే కొన్ని రకాల పూలను వేడి చేసి రసాన్ని తీశారు. ఆ రంగులను మాత్రమే వినియోగించి బొమ్మలకు రంగులు వేయాల్సి ఉంటుంది.

మర్డర్ మిస్టరీ

గ్రాఫిక్ కేఫ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మర్డర్ మిస్టరీ గేమ్ లో పాల్గొనే వారు తమ బుర్రకు పదును పెట్టాల్సి ఉంటుంది. ఓ వ్యక్తి హత్యకు గురవుతాడు. కానీ హత్యను ఎవరు, ఎందుకు చేశారో అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిపోతుంది. అయితే ఘటనా స్థలంలో లభించిన కొన్ని ఆధారాల సహాయంతో మృతుడి బంధువుల ఇళ్లకు వెళ్లి విచారణ చేపట్టి హత్యకు పాల్పడిన నిందితులను పట్టుకోవాల్సి ఉంటుంది. ఈ ఆటలో ఐదు క్లూస్ ఉంటాయి. ఒక్కొక్క ఆధారాన్ని కనుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. ఐదో ఆధారందొరికితేనే నిందితులు ఎవరనేది తెలుస్తుంది.

**అలరించిన నృత్యాలు**

టెక్రియా ముగింపు కార్యక్రమాల్లోబాగంగా రాత్రి నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు తమ ఆటపాటలతో చూపరులను మురిపించి మైమరిపించారు. హుసారైన సినీ గీతాలకు విద్యార్థులు నృత్యాలు చేస్తుండగా వేదిక ముందున్న విద్యార్థులు సైతం వారికి తోడుగా నృత్యాలు చేస్తూ, ఈలలు వేస్తూ, కేరింతలు కొడుతూ, కేకలు వేస్తూ సందడి చేశారు. డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు

## ధర్మవరం చెరువుకు గంగపూజ చేసిన మాజీ ఎమ్మెల్యే వర్గీయులు

ప్రజాభమి, ధర్మవరం



ధర్మవరంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలుతో చెరువు మరువ పారుతున్న సందర్భంగా శనివారం సాయంత్రం ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలు,పండ్లు, జాకెట్, టెంకాయ కొట్టి అమ్మ వారికి సమర్పించడం జరిగింది. ధర్మవరం చెరువుకు నీరు తెచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోనుగుంట్ల సూర్యనారాయణ ఈ చెరువు కు నీరు తేవాలని కాలువ పై నిరంతరము పర్యటించి, నిద్రంచి, కార్యకర్తలు ను మమేకం చేసి, పోలీసులను బందోబస్తు ఏర్పాటు చేశి అందరికీ భోజన సదుపాయం చేసి ఎన్నో అడ్డంకులు వచ్చిన, పెట్టిన వాటిని సవాలుగా తీసుకుని సొంత ఖర్చులు పెట్టి ధర్మవరం చెరువుకు నీరు తెచ్చిన అన్నదాత, ప్రజలు, రైతులు, అభిమానం నాయకుడు సూరి ఈ రోజు ప్రతి ఒక్కరూ అనుకొంటూ వున్నారు. ఈ కార్యక్రమంలో ఓబులనాయున పల్లి పెదాయప్ప, నాగలూరు రామూర్తీ నాయుడు , బిల్వంపల్లి నారాయణ స్వామి, దర్శినమల నాగరాజు, బొడిగల గిరి, రాప్పాటి రాము, నారాయణ స్వామి యాదవ్, రంగా, చిలకం సూర్యనారాయణ రెడ్డి, సూరి,హిమాంసాబ్,పోతుకుంట మధు,ఖాసీం, మల్లేపల్లి రాజు, జగదీష్, క్రిష్ట, నారాయణ, పోతలయ్య, మారుతీ, షెక్షావలి, గంధమనేని నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మానసికంగా బాగున్నప్పుడే మన ఏదైనా సాధించగలం

**తాడేపల్లిగూడెం.. ప్రజా భూమి.**



తాడేపల్లిగూడెం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, లయన్స్ ఇంటర్నేషనల్ డైమండ్ క్లబ్ తాడేపల్లిగూడెం విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా "మానసిక అవగాహన కార్యక్రమం" ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి కె. పృథ్వీరాజ్, న్యూరో సైకియాట్రిస్ట్, స్నేహ హాస్పిటల్, ప్రధాన అతిథిగా హాజరై, విద్యార్థులకు మొబైల్, ఇంటర్నెట్ వినియోగం వల్ల యువతలో ఏర్పడుతున్న మానసిక, మానసిక ప్రవర్తనలోని మార్పుల గురించి వివరించారు. మానసికంగా బాగున్నప్పుడే మనం ఏదైనా సాధించగలమని అన్నారు ఆయన పరీక్ష భయం, ఆందోళన తగ్గించుకునే పద్ధతులపై విలువైన సూచనలు కూడా అందించారు.డా. రాజ్ స్నేహిత గెస్ట్ ఆఫ్ ఆనర్గా పాల్గొని విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ప్రాముఖ్యతగా వివరించారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ చైర్మన్ వెరిచర్ల మురళీకృష్ణ పాల్గొన్నారు.క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. అశోక్ నాయకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, కార్యక్రమాన్ని పుత్రయ్య గారు సమన్వయం చేశారులి. విభాగాధిపతులు మరియు అధ్యాపకులు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నడిపించారు.విద్యార్థులు ఈ మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వైద్యుల సూచనల ద్వారా మానసిక ఆరోగ్యం కాపాడుకోవడం మరియు జీవితంలో ఒత్తిడి నిర్వహణ పద్ధతుల గురించి ఎంతో నేర్చుకున్నారు.

## అక్టోబర్ 15వ తేదీ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమం

**ప్రత్తిపాడులో సంతకాల సేకరణలో మాజీ కేంద్ర మంత్రి ఎం ఎం పల్లంరాజు కాంగ్రెస్ నేతలు.**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ఓటర్ల జాబితా అవకతవకల పై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త ఉద్యమం గత సెప్టెంబరు 15 నుండి అక్టోబర్ 15 వరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి మద్దతు తెలిపి జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ప్రత్తిపాడు లో సంతకాల సేకరణ జరిగినది. ప్రత్తిపాడు లోని అంబేద్కర్ కళామందిర్ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా ప్రజల వద్దకు వెళ్లి సంతకాల సేకరణ కాంగ్రెస్ పార్టీ నేతలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి ఎమ్ ఎమ్ పల్లపు రాజు అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదేపల్లి సత్యానంద రావు అలాగే కాకినాడ పార్లమెంట్ ఇంచార్జ్ మల్లిపూడి శ్రీ రామచంద్ర మూర్తి హాజరైనారు ఈ కార్యక్రమం పిసిసి సభ్యులు మరియు జిల్లా ఉపాధ్యక్షులు. ధరణాలకోట శ్రీను. అధ్యక్షతన జరిగినది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి పల్లం రాజు మాట్లాడుతూ ఫోటోలతో స్పష్టమైన ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎన్నికల ముందు ఓటర్ల జాబితాలో మార్పు చేర్పులు సంబంధిత సంబంధించిన వివరాలు బహిరంగపరచాలని తొలగించిన ఓట్లలో తప్పులు దొర్లితే సమస్య పరిష్కారానికి ఫిర్యాదుల వ్యవస్థ అందుబాటులో ఉండాలని ఎన్నికలకు చివరి నిమిషంలో ఓట్ల తలగింపు లేదా చేర్పులను నివారించాలని . మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీరుకొండ సత్యనారాయణ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొప్పున కోటేశ్వరావు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు . మొయ్యటి సూర్య. ప్రకాష్ ఉమ్మడి సురేష్ . కొల్లు వీర గణేష్ దాసర సత్తిబాబు కందిమల్ల శామ్యూల్ ఇరుగుల చక్రం తదితరులు పాల్గొన్నారు

## అక్టోబర్ 13వ తేదీ సోమవారం యథాతథంగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

**1100 కాల్ సెంటర్ ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమాచారం**
**9552300009 వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రభుత్వ పౌర సేవలు**
**జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అక్టోబర్ 13 వ తేదీ సోమవారం యథాతథంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ప్రజలు వ్యయ ప్రయాసలకు కూడి జిల్లా కలెక్టరేట్ కు కాకుండా మీ డివిజన్ మండల కేంద్రంలో, గ్రామ వార్డు సచివాలయాల్లో అర్జీలు అందచేసి సమస్య పరిష్కారం పొందాలని తెలియ చేశారు.అదే విధంగా ప్రజలు తమ అర్జీలను 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా meekosam.ap.gov.in తెలియ జేసే అవకాశం ఉందని తెలిపారు. గతంలో అందచేసిన అర్జిల పరిష్కార స్థాయి తెలుసు కునేందుకు 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) నెంబర్ కు ఫోన్ చేసి పరిష్కార స్థితి తెలుసుకునే అవకాశం ఉందన్నారు.అక్టోబర్ 13 వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆయా ప్రధాన కార్యాలయాల్లో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహించే పిజిఆర్ఎస్ లో జిల్లా, రెవెన్యూ, డివిజన్ అధికారులు , ఇతర జిల్లా అధికారులు , క్షేత్ర స్థాయిలో అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి కాకుండ డివిజన్, మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ, సచివాలయ కార్యాలయాల్లోనే అర్జీలు అందచేసి తగిన పరిష్కారం పొందాలనీ కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

## ఘనంగా పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

పిచ్చాటూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ సింగిల్ విండో చైర్మన్, మాజీ పార్టీ కన్వీనర్ కె.టి. హరిశ్చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, అన్నదానం కార్యక్రమం చేసారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రోస్ రెడ్డి మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుల పాల్గొన్నారు.

## పంతం వారి పెళ్లి సందడికి విచ్చేసిన సీఎం, డిప్యూటీ సీఎం...

**కమనీయంగా.. రమనీయంగా కళ్యాణం...**
**దుర్గమ్మ సన్నిధిలో ఒక్కటైన పంతం సందీప్ శ్రీలేఖ జంట..**
**మంగళగిరి సి. కె. కన్వెన్షన్ హాల్ కి వేలాదిగా తరలివచ్చిన పంతం సైన్యం...**

ప్రజా భూమి ప్రతినిధి
కాకినాడ



ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు కాకినాడ రూరల్ జనసేన యువనేత పంతం సందీప్ శ్రీలేఖ వివాహ వేడుక విజయవాడ మంగళగిరి సీకే కన్వెన్షన్ నందు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు ముఖ్య అతిధులు గా విచ్చేసి ఎమ్మెల్యే నానాజీ అరుణ లను ఆప్యాయంగా పలకరించి కుమారడు పంతం సందీప్ శ్రీలేఖ లకు పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ పెళ్లి మండపం పైకి రాగానే ఓజి. ఓజి. పవర్ స్టార్ అంటూ జన సైనికులు కేరింతలు కొట్టారు. జన సైన్యాన్ని కంట్రోల్ చేయడానికి సెక్యూరిటీ కి తలమునకలైయ్యింది. కాకినాడ రూరల్ నుండే కాకుండా రాష్ట్రనలుమూలల నుండి ప్రజా ప్రతినిధులు, జనసైనికులు వేలాదిక తరలివచ్చారు. వచ్చిన వారికి పసందైన వంటకాలతో నోరూరించే రుచులతో వివాహ భోజనంబు వింతైన వంటకంబు అనే విధంగా చక్కటి ఏర్పాట్లను చేసి వచ్చిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే నానాజీ వారి కుటుంబ సభ్యులు పేరుపేరునా పలకరిస్తూ ఆప్యాయంగా మర్యాదలు చేశారు. బెజవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ కొలువై ఉన్న ఈ నగరంలో ఆమె కరుణాకటాక్షాలతో ఒక్కటైన జంటను వచ్చిన ప్రతి ఒక్కరు నిండైన మనసుతో ఆశీర్వదించారు. మన గోదావరి జిల్లాలో నుండి రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, పేరా బత్తుల రాజశేఖర్, కాకినాడ ఎంపీ తంగేళ్ళ ఉదయ శ్రీనివాస్, మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, నారా లోకేష్, ఎమ్మెల్యే బాలకృష్ణ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు, వరుపుల సత్యప్రభ, సీనియర్ రాజకీయ నాయకులు కెవిపి రామచంద్రరావు, కాకినాడ రూరల్ జనసైనికులు, జర్నలిస్ట్ లు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677